27-4Pg1exHMNWJQERP.qxd:27-4Pg1exHMNWJQERP.qxd 01/01/01 10:07 AM Page 1

మొజాయిక్
గత వారం సాహిత్య సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 85 పేజీలు: 12 వెల: 8.00

ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే: పాక్ ప్రధాని షరీఫ్
మానస సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ!
9లో



నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా
2లో
ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల
పంచాయితీలకు 70%,మండల పరిషత్తులకు 20% జడ్పీలకు 10% శాతం కేటాయింపు

# పి4తోనే పేదరిక నిర్మూలన



శనివారం బుడగట్లపాలెంలో జరిగిన మత్స్యకారుల సేవ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## త్వరలో ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం
## ముఖ్యమంత్రి చంద్రబాబు

**శ్రీకాకుళం ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తామని ఆయన పేర్కొన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది తన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. ఇబ్బందులు తెలుసుకుందామనే నేరుగా మీ దగ్గరకి వచ్చా, కార్యక్రమంలో భాగంగా సీ ఎం చంద్రబాబు బుడగట్లపాలెం మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మీ దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్‌ఏర్పాటు చేస్తే వేటకు సులభం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా >>2

# రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 6 పోర్టులను సమీపంలోని జాతీయ రహదారుల(ఎన్‌హెచ్'తో అనుసంధానించే రోడ్లను విస్తరించి, అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎన్‌హెచ్‌ల నుండి ఆయా పోర్టులకు చేరేందుకు ప్రస్తుతమున్న ఆర్ అండ్ బీ రాష్ట్ర రహదారులు(ఎన్ హెచ్‌లు)విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. కళింగపట్నం, భావనపాడు, గంగవరం, రవ్వ, నిజాం పట్నం, రామాయపట్నం పోర్టులకు అనుసంధానం చేసే 15 రోడ్లను ఎంపిక చేసింది. వీటిలో కొన్ని 3.75 మీటర్లు,మరికొన్ని 5.5 మీటర్ల వెడల్పుతో ఒకే వరుసలో ఉండగా, ఇంకొన్ని 7 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలతో ఉన్నాయి. ఇలాంటి 344.34 కి.మీల మార్గాలను 10 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు. ఇందుకు రూ.1096.18 కోట్లు వ్యయం అవుతుందని ఆర్ అండ్ బీ ఇంజనీర్లు అంచనా వేశారు.శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా పరిధిలోని భావనపాడు, కళింగపట్నం, పోర్టులను కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారి-16కు అనుసంధానించే 6రోడ్ల విస్తరణకు ప్రతిపాదించారు. ఇందులో కళింగ పట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డు, గార-చింతాడ రోడ్డు,కళింగపట్నం-పర్లాకిమిడి రోడ్డు, డోల-పోలాకి-నౌపాడరోడ్డు,కోటబొమ్మాళి-సంత బొమ్మాళి రోడ్డు, నౌపడ-వెంకటాపురం రోడ్లు కలిపి మొత్తం118.60 కి.మీలు ఉన్నాయి. >>2

# రోడ్లపైకి 2వేల విద్యుత్ బస్సులు

## పదినెలల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టిన ప్రభుత్వం
## రాష్ట్ర రవాణా, క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి



క్రీడా వికాస కేంద్రంను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే స్వామి తదితరులు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్డు మరియు రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలో పర్యటన భాగంగా మడకశిర నియోజకవర్గం నందు పలుఅభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ:గత ప్రభుత్వంలో సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీని గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాం గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ విధమైన అభివృద్ధి జరగలేదు సంక్షేమమని చెప్పి సంక్షేమం కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలలలోనే అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది. నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 16500 వేల డీఎస్సీ పోస్టుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది , ఇటీవల పోలీస్ శాఖలో వివిధ పోస్టులు భర్తీ చేయడం జరిగింది, మే నెలరెండవ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నాం కర్నూలులో 2000కోట్లతో కడప ఎస్సి జెడ్ 2000కోట్లతో పనులు చేపడుతున్నాం గోదావరి జలాలతో రాయలసీమ జిల్లాల ను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇందులో భాగంగానే మడకశిర లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది రాబోయే నాలుగు సంవత్సరాలలో లోపల నా శాఖపరంగా మడకశిరలో అన్ని అభివృద్ధి పనులు చేపడతాం. అంతకు మునుపు స్థానిక ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతమైన మడకశిరనియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15వేల కోట్లతో అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు కూటమి ప్రభుత్వం మడకశిరలో నవ యుగ కంపెనీకి అతి పెద్ద సోలార్ పార్కుకు తొలి విడతగా రూ.7500 కోట్లతో జీవో విడుదల చేసిందన్నారు. అనంతరం మంత్రివర్యులు క్రీడా సముదాయాన్ని పరిశీలించారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బాల్ బ్యాడ్మింటన్ హాలును, టేబుల్ టెన్నిస్ ను. క్యారం బోర్డును మంత్రివర్యులు పరిశీలించారు. అనంతరం కదిరి అనంతపురం వయా ముదిగుబ్బ, బత్తలపల్లి బస్సు సర్వీసులను, కదిరి రాయచోటి వయ గాండ్లపెంట, ఎన్ పి కుంట బస్సు సర్వీసులను మంత్రివర్యులు ప్రారంభించారు, అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాల స్థాపనకు భూమి పూజ కార్యక్రమాల్లో మంత్రివర్యులు పాల్గొన్నారు అనంతరం మడకశిర ఆర్టీసీ డిపో నందు మంత్రివర్యులు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు.మొత్తం 1,56,964మంది విద్యార్థులు ఫీజు చెల్లించి నమోదు అయ్యారు.వీరిలో బాలురు 94,282,బాలికలు 62,682మంది ఉన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా 69సమన్వయ కేంద్రాల ఆధ్వర్యంలో 430పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉర్దూ మాధ్యమంలో హాజరయ్యే 55మంది విద్యార్థుల కోసం నంద్యాల గుంటూరు ప్రాంతాల్లో ప్రత్యేక పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 3,000 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నప్పటికీ, ఫీజుచెల్లించలేదు, వీరికోసం >>2



శ్రీనివాస రెడ్డి బావమరిది పరమేశ్వర రెడ్డి ఇంటికి విచారణకు వెళ్తున్న సిట్ బృందం

# సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

## పరమేశ్వర్ రెడ్డిని విచారించిన బృందం, రంగన్న భార్యకు నోటీసులు

**పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై విచారణ చేపట్టడానికి సిట్ రంగంలోకి దిగింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృతితో ఈ కేసును కూటమి >>2

# గిన్నిస్‌బుక్‌లోకి కీబోర్డు కళాకారులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కీబోర్డుపై స్వరాలు పలికించి అరుదైన గిన్నీస్‌బుక్ రికార్డు సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కాకాని నగర్‌కు చెందిన మాలపాటి విజయ్‌వర్ధన్ సతీమణి కూరపాటి స్రవంతి, వారి పిల్లలు మెస్సీ ఆగస్త్య, మేధా అజాలియా ఈరికార్డు నెలకొల్పారు. సంగీతంపైగల ఆసక్తి వీరిలో ఉన్నట్లు గ్రహించిన విజయ్‌వర్ధన్ హాలెల్ మ్యూజిక్ స్కూలు నిర్వహించే సంగీత శిక్షణలో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈశిక్షణ ద్వారా స్వరాలు, కీబోర్డు వాయిద్యంపై వీరు నైపుణ్యం సాధించారు. డిసెంబర్ 1న (2024)నిర్వహించిన ప్రపంచస్థాయి సంగీత కార్యక్రమంలో 18 దేశాల నుండి మొత్తం 1,090 మంది ఆన్‌లైన్ ద్వారా ఒకే టైమ్‌లో కీబోర్డుపై సరళిస్వరాలు వాయించగా 1,046 మంది అర్హత సాధించారు. గిన్నీస్‌బుక్ అధికారులు దీన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డుగా గుర్తించారు. ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు సత్కారం, సర్టిఫికెట్ల బహూకరణ నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం స్థానిక ఎంఎల్‌ఏ, శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు విజేతలను అభినందించి సన్మానించారు.



# మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

**విజయవాడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్‌ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పు తీసుకున్న వైకాపా మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తుల వేలం దిశగా అడుగులు పడుతున్నాయి. కొంతకాలం పాటు కిస్తీలు సక్రమంగా చెల్లించినప్పటికీ ఐదేళ్ల నుంచి ముఖం చాటేశారు. సంస్థ బెంగళూరు బ్రాంచి ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపడంతో పాటు సంప్రదింపులు జరిపినప్పటికీ నిష్ఫలమే అయింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ >>2



# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకువచ్చారు. నేడు ఆయన్ను ఏసిబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితునిగా ఉన్నాడు. కేసులో ఎ-6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్ట్ చేశారు. శనివారం విజయవాడకు తీసుకువచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం హయాం నాటి రూ.వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో ఏ6గా ఉన్న ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారం చేపట్టాక నూతన మద్యం >>2

చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
Uttarakhand Simply Heaven!
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగం, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.
ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్
(హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి మీ హోటల్ లేదా ఆశ్రమంలో మీ ఆన్-ది-స్పాట్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మా బృందం వస్తుంది.
యాత్రికుల భద్రత/భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.
uttarakhandtourism.gov.in
/UttarakhandTourismOfficialPage /uttarakhand_tourismofficial /UTDBofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్
పం. దీనదయాళ్ ఉపాధ్యాయ్ యాత్రాన్ భవన్, ఓఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గర్హి కాంట్., డెహ్రాడూన్



శనివారం మత్స్యకారుల మహిళలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పి4తో పేదరిక నిర్మూలన

>> తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవ పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థికసాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతుందని ఆయన వారిని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని సీఎం అన్నారు. అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

## రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

>> విశాఖపట్నంలోని గంగవరం పోర్టును ఎన్‌హెచ్-16తో కనెక్ట్ చేసే 3 రోడ్లను గుర్తించారు. ఎలమంచిలి-గాజువాక రోడ్డు, అనకాపల్లి-పూడిమడక రోడ్డు, పరవాడ-అసకపల్లి రోడ్లను మొత్తం 56.55 కి.మీలు విస్తరిస్తారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రవ్వ పోర్టు నుండి కత్తిపూడి-ఒంగోలు ఎన్‌హెచ్-216కు అనుసంధానం చేసే 3 రోడ్లను ఎంపిక చేశారు. అమలాపురం-చల్లపల్లి రోడ్డు, కాత్రేనికోన-చల్లపల్లి రోడ్డు, అనంతవరం-ఒల్లంకూరు రోడ్లను 42.24 కి.మీల మేర అభివృద్ధి చేయనున్నారు. బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పోర్టుకు వెళ్ళే గుంటూరు-చీరాల రోడ్డు, రేపల్లె-నిజాంపట్నం రోడ్డు, మాచవరం-అలూ ్లరి-నిజాంపట్నం రోడ్లలో 98.90 కి.మీలు విస్తరించనున్నారు. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు కనెక్ట్ చేసే కందుకూరు-గుడ్లూరు-తెట్టు రోడ్డును 27.95 కి.మీల మేర 10 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నారు.

## సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

>> ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడం అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇటీవల చనిపోయిన రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు వరుసగా సాక్షులైన కె. శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ మూడవ తేదీన, వైయస్ జగన్ వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ ఆరవ తేదీన, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఓ ఎస్ భారతి తండ్రి 2020 అక్టోబర్ మూడో తేదీన, గంగాధర్ రెడ్డి 2022 జూన్ నెల, డాక్టర్ అభిషేక రెడ్డి 2025 జనవరి 10వ తేదీన ఐదుగురు సాక్షులు మరణించారు. దీంతో గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో సిట్ బృందం విచారణను వేగవంతం చేసింది. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి బావ మరిది కసునూరు పరమేశ్వర్ రెడ్డి ఇంటికి శనివారం సిట్ బృందము వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనక మిస్టరీ ఏంటి అన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది. రంగన్న పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోనునట్లు తెలియ వస్తోంది.

## పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

>> కన్వీనర్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి హాల్ టిక్కెట్ పొందే సదుపాయం కల్పించారు. ఈ అవకాశం కేవలం ఫీజు చెల్లించలేకపోయిన విద్యార్థులకే. కొత్తగా అప్లికేషన్ చేసుకునే అవకాశం లేదు. ఆయా విద్యార్థులు 30వ తేదిన సమీప పరీక్షాల కేంద్రంలో ఫోటో ఆధార్‌కార్డు, ఫీజు సాధారణ విద్యార్థులకు రూ.400లు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.100చెల్లించి హాల్ టిక్కెట్ పొందవచ్చు. స్టడీ మెటీరియల్ అండ్ హెల్ప్‌లైన్ వివరాలు పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు), మాదిర ప్రశ్నాపత్రాలు, హెల్ప్‌లైన్ కేంద్రాల వివరాలు ఇవీ అన్నీ www.polycetap.nic.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సకాలంలో పొందుతూ పరీక్షా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# రూ.1000కోట్ల భూకుంభకోణంపై ఇడి సోదాలు

**న్యూఢిల్లీ:** గోవాలో భారీ భూ కుంభకోణం బయటపడింది. సుమారు వెయ్యి కోట్ల విలువైన ల్యాండ్ స్కామ్‌ను గుర్తించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండురోజులపాటుపలు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. గురు, శుక్రవారాల్లో తనిఖీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా సోదాలు చేపట్టారు. రోహన్ హర్‌మాల్కర్ ఈ భూ కుంభకోణంలో కీలక సూత్రధారి అని తేలింది. వెయ్యి కోట్ల మేర విలువైన ప్రాపర్టీ డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోహన్ హర్‌మాల్కర్ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేవారు. బీజేపీ టికెట్ నిరాకరించడంతో అతను ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచాడు. భూ కుంభకోణం వెనుక అతనే మాస్టర్‌మైండ్ అన్న ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన హక్కుదారులకు చెందిన భూమిని అక్రమ రీతిలో, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెవన్యూ రికార్డులను కూడా తారుమారు చేసినట్లు రోహన్‌పై కేసు బుక్కైంది. వ్యక్తిగత, ఫ్యామిలీ ఎస్టేట్‌లకు చెందిన భూముల్ని.. అక్రమ రీతిలో అమ్మేసి.. తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు. అక్రమ భూ మార్పిడి కేసులను పరిష్కరించేందుకు గోవా సర్కారు 2022 జూన్ 15వ తేదీన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి ఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 100కుపైగా ఉన్న ప్రాపర్టీలకు చెందిన 44 ఎఫ్ఐఆర్‌లను సిట్ విచారించింది. పురావాస్తు శాఖకు చెందిన అధికారుల్ని ఈ కేసులో అరెస్టు చేసింది. ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్ని విచారించేందుకు బాంబే హైకోర్టు మాజీ జస్టిస్ వీకే జాదవ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# జమ్మూకాశ్మీర్‌లో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత

### ముష్కరుల ఏరివేతలో భాగంగా భద్రతా దళాలు గాలింపు ముమ్మరం

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి తర్వాత ముష్కరుల ఏరివేతకు భద్రతా దళాలు గాలింపుచేపట్టాయి. లష్కరే తోయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు అనుమానితులకోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈక్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసంచేస్తున్నాయి. జమ్మూకాశ్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేసాయి. షోపియాన్‌లోని చోటిపోరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మదక్ష నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేసాయి. మూడునాలుగేళ్లుగా ఉగ్రసంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నాడని అధికారుల వాదన. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో చురుకుగా ఉన్న టెర్రిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసంచేసారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్‌షేక్ నివాసం కూడా పేల్చేసారు. 2023 జూన్‌నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఉన్నాడు. కుల్గాంలోని ముర్రాన్‌ప్రాంతంలో ఉగ్రవాది అహసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహసన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్రశిక్షనను తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కాశ్మీర్‌లోయలోకి తిరిగొచ్చి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు తెలిపాయి. పుల్వామాలోని కాచిపొరా ప్రాంతంలో హారిస్ అహ్మద్ అనే ఉగ్రవాదిఇంటిని బాంబులతో కూల్చేసారు. 2023నుంచి లష్కరే తరపున చురుకుగా పనిచేస్తున్నట్లు అధికారులు అంచనా. ఈ ఐదుగురిపైనా ఇప్పటికే పలు కేసులునమోదయ్యాయి. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఆదిల్‌హుస్సేన్ థోకర్ మరో ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వేరువేరు పలేదు ఘటనల్లో ఇవి ధ్వంసం అయ్యాయి. వారి ఇళ్లల్లో అప్పటికే బాంబులు అమర్చి ఉన్నాయని భద్రతా బలగాలను ట్రాప్‌చేయడంకోసమే వాటిని యాక్టివేట్‌చేసారని పోలీసుల అనుమానం. అలాగే కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను భద్రతా దళాలు శనివారం అరెస్టుచేసాయి. ఖైమోహ్‌ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

## భారత్‌కు వార్నింగ్ ఇస్తున్న బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మన్ బిలావల్ భుట్టోజర్దారీ ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత సర్కారు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని బిలావల్ ప్రస్తావించారు. సింధూ నదీ వ్యవహారంలో భారత ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి గట్టిగా బదులిస్తామని బిలావల్ తెలిపారు. భారత్ తన నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్నట్లు ఆయన ఖండించారు. సింధూ జలాలు మావే అని, అవి ఎప్పటికీ మా నీళ్లే అని, ఆ నదిలో మా నీళ్లు అయినా పారాలి లేక మీ రక్తమైనా పారాలని అని బిలావల్ తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. సింధూ నదిపై కొత్తగా కెనాల్స్ నిర్మించే అంశం గురించి ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. పరస్పర అంగీకారం లేకుండా కెనాల్స్ నిర్మించరాదు అన్న



అభిప్రాయాన్ని అక్కడ స్థానికి ప్రభుత్వాలు నిర్ణయిం చాయి. ఈ నేపథ్యంలో సుకుర్‌లో జరిగిన బహిరంగ సభలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. ఈ అంశంలో పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ఆమోదం లేకుండా సింధూ నదిపై కొత్తగా కాలువలు నిర్మించరాదు అని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సింధూ నదిపై మరోసారి దాడి జరుగుతోందని బిలావల్ ఆరోపించారు. ఈసారి భారత్ ఆ ప్రయత్నానికి ఒడి గట్టిందన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌ను తప్పుగా ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ దేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు పాకిస్థాన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు బిలావల్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నదిని రక్షించుకునేందుకు, ఇండియాపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఇండియా తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు.



వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్‌ఫ్రాన్సిస్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

# పోప్‌ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి

### వాటికన్ వెలుపల బాసిలికాలో అంత్యక్రియలు

**వాటికన్ సిటీ, ఏప్రిల్ 16:** రోమన్ క్యాథలిక్ మతగురువు, వాటికన్‌సిటీ ప్రధాన క్రైస్తవ ప్రచారకుడు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది. సెయింట్ పీటర్స్ బాసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు. అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరేకు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులు డి సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.



పోప్ ఫ్రాన్సిస్ పార్దీవ్ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి:డిజిపి

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఈ నెల 27 లోపు, వైద్యసేవల నిమిత్తం మెడికల్ వీసా మీద వచ్చిన వారు 29వ తేదీలోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలో అక్రమంగా ఉండే పాకిస్థాన్ జాతీయులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలో వారెక్కడెక్కడఉన్నారో గుర్తించి పాకిస్థాన్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గ్రామీణ సంస్థల కోసం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్ విడుదల చేసింది. ఈ గ్రాంట్స్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,121.20 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో పంచాయితీలకు 70%, మండల పరిషత్తులకు 20%, జిల్లా పరిషత్తులకు 10%కేటాయించింది. 2024-25సంవత్సరానికి రెండోవిడతగా కేంద్రంనుండి నిధులు విడుదల య్యాయి. జనాభాఆధారంగా గ్రామీణ స్థానికసంస్థల బ్యాంకుఖాతాల్లో పంచాయితీరాజ్ శాఖ జమచేయనుంది.

## మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

>> కార్యకలాపాలకు రుణాన్ని వినియోగించారు. రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు, వడ్డీ కలిపి ఇంకా రూ.340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదన ఉందని హెచ్‌ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించలేదు. రుణం తీసుకున్న మొత్తానికి నెలసరి వాయిదా రూ.3.40 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం భారంగా మారినందున తొలుత తక్కువ మొత్తం తీసుకుని చెల్లింపు మొత్తాన్ని క్రమేణా పెంచాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదననూ హెచ్‌ఎఫ్ఎల్ తిరస్కరించింది. రుణాలు చెల్లించడం ఆపేసినందున హెచ్‌ఎఫ్ఎల్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ప్రస్తుతం కేసు పెండింగ్‌లో ఉంది. రుణ నిబంధనలకు అనుగుణంగా బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ స్పందన రాలేదు. మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు.

## వైభవంగా శివపంచాయతన కృష్ణశిల దేవాలయ గర్భాలయ త్రిపీఠ స్థాపన

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీశివపంచాయతన కృష్ణశిల దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది.

వేదమంత్రాలు, మంగళ వాయి ద్యాల నడమ జగద్గురు శ్రీకంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శ్రీశంకరవిజయేంద్ర సరస్వతి మహాస్వామి దివ్యానుగ్రహంతో కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి శ్రీలక్కావజ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి పర్యవేక్షణలో నిర్మాణ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కాగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవంలో ధర్మప్రచారకులు, తాత్వికులు చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద సంఖయలో భక్తులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 27-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య రా.1.00
అశ్విని రా.12.38
వర్జ్యం ఉ.9.02-10.26
దు.సా.4.41-5.32
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలు అంతంత మాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలత. వస్తులాభం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** కుటుంబంలో ఒత్తిడులు ఎదురైన అనగమించి ముందుకు సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు నిదానంగా కుదురుతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో కొంత చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తు సేకరణ.

**మీనం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందదారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

>> విధానం ముసుగులో నెలనెలా రూ.50 నుంచి రూ.60 కోట్ల రూపాయల మేర ముడుపులు కొల్లగొట్టేందుకు జగన్ ముఠా నిర్వహించిన ప్రతిసమావేశంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్ర:** నంద్యాలలో ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన డిస్టిలరీలో ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్లు ఉత్పత్తి చేయించారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. మద్యం సరఫరా ఆర్డర్లను అడు పెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చనే ఆలోచన అందించటంలోనూ శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్రగా సిట్ ఇప్పటికే గుర్తించింది. ముడుపుల 20 శాతానికి పెంచారు. మద్యం కుంభకోణం కుట్రదారులంతా కలిసి ముడుపుల వసూళ్ల ప్రణాళిక సిద్ధం చేశాక సజ్జల శ్రీధర్‌రెడ్డే హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముడుపులు చెల్లించే కంపెనీలకే మద్యం సరఫరా ఆర్డర్లు ఇస్తామని కాదంటే తీవ్రంగా నష్టపోతారని బెదిరించారు. కొన్ని డిస్టిలరీల ప్రతినిధులు మూలధరపై 12 శాతం ముడుపులు చెల్లించేందుకు అంగీకరించారు. తర్వాత కొద్ది రోజులకే ముడుపుల మొత్తాన్ని 20 శాతానికి పెంచేశారు. 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలా నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టవచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాంగ్రెసస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బడీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హోక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్ల రూపాయలు జమవగా ఈ అనుమానాస్పద లావాదేవీల్లో శ్రీధర్‌రెడ్డి ప్రమేయముందని సిట్ గుర్తించింది. ఆయన్ని విజయవాడకు తీసుకుని వచ్చిన ఏసీబీ ఆయనను విచారించి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది. ఈ కేసులో ప్రధాన కుట్రదారుల్లో శ్రీధర్‌రెడ్డిని ఆరో నిందితుడిగా చేర్చిన సిట్ చేర్చింది.. వచ్చే నెల 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. సజ్జల శ్రీధర్ రెడ్డితో కలిపి లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది.

27-04Pg3exHMNWJQE.qxd:27-04Pg3exHMNWJQE.qxd 01/01/01 10:10 AM Page 1





పంట కాలువల్లోకి దూసుకెళ్లిన ప్రైవేటు బస్సు

# పంట కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

## 30 మందికి గాయాలు

**నాగలాపురం,నారాయణవనం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం వేంబాగం పంచాయతీ హెచ్‌డిఎసీ కాలనీ సమీపంలో శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా పంట పొలాల్లోని కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో బస్సు లోకి 30మంది కార్మికులకు గాయాలు ఏర్పడినది. గాయపడ్డ వారిలో 10మంది మాత్రమం తీవ్రగాయాలు ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక పోలీసులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ సునీల్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ అరవింద్ నిర్లక్ష్యంగా బస్సును అతివేగంతో నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను నగరి, నాగలాపురం ఆస్పత్రికి 108 వాహనాల్లో తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. స్పందించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం : ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని ఫోన్ పరామర్శించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని నగరి ఏరియా ఆస్పత్రి డాక్టర్ ప్రభావతితో పాటు నాగలాపురం డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి అవసరమైతే తిరుపతి రుయాకు తరలించాలని సూచించారు.



# అక్రమ కేసులతో కార్యకర్తలను వేధిస్తున్నారు : సజ్జల

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి పాలన అన్యాయంగా సాగుతోందని వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు.ఆధారాలు లేని కేసులు పెట్టి వైకాంగ్రెస్ పార్టీ నాయకులను వేధిస్తున్నారని అభియోగించారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.వైకాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన కేసుల్లో ఎక్కడా ఆధారాలు లేవని, కేసులు పెట్టడం కోసం ఫిర్యాదులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేసులు పెట్టిన పోలీసులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు తీసుకోవడం లేదని, వాటిపైనా కోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ సోషల్ మీడియాలో అన్యాయంగా విమర్శలు చేస్తుంటే కనీసం పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం వాళ్ల పోస్టు పెడితే వెంటాడి మరీ కేసులు పెడుతున్నారని అన్నారు. డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుతో ఉద్యోగుల్లో తీవ్ర భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారితే ఇప్పుడు కేసులు పెట్టిన పోలీసులు, వారిని ప్రోత్సహించిన వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాజధాని విషయంలో ఎంతవరకు అవసరమో అంత వరకే కట్టుకుంటే సరిపోతుందని, అనవసరంగా అప్పులు చేసి వాటిని మరలా ప్రజల నుండి వసూలు చేసే పనిపెట్టుకుంటే ఇప్పటికే అల్లాడుతున్న ప్రజలు మరీ ఇబ్బందుల్లో పడతారని తెలిపారు.

# ఎన్ఐ యాక్టు కేసులో హోటల్ ఎండి అరెస్టు

**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో పేరెన్నికగన్న ఓ హోటల్ ఎండిని ఎన్ఐ యాక్టులో తిరుపతి పోలీసులు అరెస్టుచేశారు. తదుపరి అతనిని కోల్‌కతా కోర్టు ఆదేశాలతో ఆ రాష్ట్రపోలీసులకు అప్పగించారు. తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త మయూర హోటల్‌ను నిర్వహించారు. ఆయన సారధ్యంలో ఆయనకు చెందిన చక్కెరఫ్యాక్టరీకూడా నడిచేది.అయితే కరోనా సమయంలో తీవ్రంగా ఆర్థికంగా నస్టాలు రావడంతో హోటల్, చక్కెరఫ్యాక్టరీ మూసివేశాడు. గత కొన్నేళ్ళుగా ఆయన బాధితులకు దూరంగా ఉంటున్నాడు. కోల్‌కతకు చెందిన టెరాయ్ ఓవర్సీస్‌సంస్థకు 2014లో చక్కెర సరఫరాకోసం భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. అందులో భారీగానే తిరిగి చెల్లించాడు. ఇంకా బకాయిలు ఉండటంతో రుణదాత కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం ఆదేశాలతో తిరుపతి పోలీసులు ఆయనను ఆ పోలీసులకు అప్పగించింది.

# మత్స్యకారుల సేవలో పథకం కింద తడ జాలర్లకు రూ. 3.32 కోట్లు లబ్ధి

**తడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ చేసింది. ఇందులో తిరుపతి జిల్లాకు సంబంధించి తడ మండలంలోని పులికాట్ జాలర్లకు రూ. 3.32 కోట్ల సాయం అందజేసారు. జిల్లాలో తడ మండలంలోనే అధికంగా లబ్ధిదారులు ఉండడంతో శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి తడ జాలర్లు ఉత్సాహంగా తరలివెళ్లారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మెగా చెక్కు అందుకున్న వారిలో తడ జాలర్లే ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 1661 మందికి ఈ సాయం అందింది. 316 బోట్లు ద్వారా తడ మండలంలోని 16 కుప్పాల జాలర్లు వేటకు వెళ్ళుతూ విరామ సమయంలో ఈ లబ్ధి పొందారు. 57 మంది లబ్ధిదారుల పేర్లు వివిధ కారణాలతో తొలగించబడ్డాయి. 3 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయిలు తడ మండలానికి సంబంధించి సాయం అందింది. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో సూళ్ళూరుపేట మండలానికి సంబంధించి 24 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు 20 వేల రూపాయిలు చొప్పున సాయం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో వేట నిషేధ సమయంలో ఇంత పెద్ద మొత్తం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాల్యెం గ్రామంలో మత్స్యకార భృతిని అందజేయగా తిరుపతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 3947 మంది లబ్ధిదారులు ఉండగా వారికి 7 కోట్ల 89 లక్షల 40 వేల రూపాయిలు సాయం అందించారు. ఇందులో అత్యధిక లబ్ధిదారులు తడ మండలంలోనే ఉండడం చేత పులికాట్ జాలర్లను కూడా ఇందులో చేర్చడం పట్ల పులికాట్ జాలర్ల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొమ్మన్ శ్రీధర్, వివిధ గ్రామాలకు చెందిన బొమ్మన్ పళణి, జయపాల్, సుధాకర్, తడ దేశప్పన్, పరమన్, రామాపురం దేశప్పన్, తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేల చేతులమీదుగా మెగా చెక్కు అందుకుంటున్న తడ పులికాట్ జాలర్లు

# షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు భూకేటాయింపులపై సమగ్ర విచారణ చేయండి: డిసిఎంపవన్ కళ్యాణ్

### - తిరుపతిలోని దివ్యరామం క్షేత్రంలో చెట్లు నరికేయడంపై విచారణకు ఆదేశం
### - శేషాచలంలో ఫెన్సింగ్ ధ్వంసంపైనా నివేదిక కోరిన డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు, విచారణంశాలపై తక్షణం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. షిరిడీ సాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్దీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేశారని, అటవీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి కేటాయింపులు జరిపారనే అభియోగాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టిపెట్టారు.ఈ అంశంపై అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్ వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో వన్యప్రాణులు దప్పిక కోసం, తిండి కోసం బయటకు వస్తూ ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నాయని కథనాలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్ కు తగిన మరమ్మతులు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. శేషాచలం పరిధిలో మానవ ఆవాసాలకు అనుసంధానం అయిన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీటి తొట్టెల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వన్యప్రాణుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



శేషాచలం పరిధిలో ఉన్న కంచె పాడవడానికిగల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. దివ్యారామం చెట్లు నరికేయడంపై పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. తిరుపతిలో శేషాచలం అడవుల పరిధిలో అటవీ శాఖ అత్యంత సుందరంగా నిర్మించిన దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్లు నరికేయడంపై ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తిరుపతి దివ్యారామంలో చెట్లు నరికివేతలో నిబంధనల ఉల్లంఘనపై విచారణ అధికారిగా పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావును నియమిస్తూ అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు, వీటి వల్ల ప్రజాదరణ తగ్గదు

### - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో తమ పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.వైఎస్సార్‌సీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఒక వ్యాఖ్య చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఏమవుతుందని ప్రశ్నించారు. జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనను 16 నెలలు జైలులో పెట్టారని పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో పార్టీ ఉందని, ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారని పేర్కొన్నారు. జగన్ వ్యాఖ్యలు హేతుబద్ధమైనవి, మద్యం కేసుతో పాటు సీనియర్ పోలీసు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఇందుకోసం కొందరు రిటైర్డ్ పోలీసు అధికారులను కూడా ఉపయోగించుకుంటున్నారని చెబుతారు. ఆ తర్వాత తమ రెడ్‌బుక్‌ను పై స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నాలు ఆరంబించారు. దీనికి తగ్గట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కూడా ఈ కేసుపై చర్చించారని అనుకోవాలని పైకి పోలవరం బనకచర్ల తదితర అంశాలపై షాను కలిసినట్లు ఎల్లో మీడియాలో వార్తలు రాయించుకున్నారు. ఆ పత్రికలలోనే జగన్‌పై మద్యం కేసు విషయంపై కూడా మాట్లాడారని తెలిపారు అంటే గతంలో కాంగ్రెస్‌తో కుమ్మక్కై పెట్టినట్లుగానే ఈసారి బీజేపీతో ఒప్పందమై ఇలాంటిదేదో చేయాలని చూస్తున్నట్లు ఉన్నారు. 2014 టర్మ్‌లో బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు ప్రధాని మోడీని చంద్రబాబు కలిసినప్పుడల్లా కేవలం జగన్ కేసులపై ఏదో ఒకటి చేయాలని కోరుతుండేవారిన అప్పటి బీజేపీ అధ్యక్షుడు ఇప్పటి టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆ రోజుల్లో పలుమార్లు చెప్పేఆరు అదే తరహాలో ఇప్పుడు కూడా బీజేపీ పెద్దలతో సంప్రదించి తన కుట్ర ప్లాన్ అమలు చేయాలని తలపెట్టినట్లు అనుమానాలు వస్తున్నాయి. జగన్‌పై 2011 లో పెట్టిన కేసులు ఏమిటి? ఆయన కంపెనీలలో కొందరు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని అందులో క్విడ్ ప్రోక్ జరిగిందని సీబీఐ ఆరోపించింది. అయితే ఇందుకు సంబంధించిన ఏ కంపెనీ కూడా జగన్‌పై ఫిర్యాదు చేయలేదు. అలాగే ప్రభుత్వం, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో జగన్‌కు సంబంధం లేదు. అయినా తన కంపెనీలు ఏర్పాటైన మూడేళ్ల తర్వాత కక్షపూరితంగా కేసులు పెట్టారు. జగన్‌ను ప్రజా క్షేత్రంలో ఓడించాలేమన్న భయంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిలిచారు.

# మామూళ్ల కోసం వచ్చిన అధికారులపై ఎదురు తిరిగిన మెడికల్‌షాపు నిర్వాహకులు

## ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఘటన

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మాముళ్ళ కోసం ఔషధ నియంత్రణ అధికారులు తరచుదాడులు చేస్తున్నారంటూ ఎన్టీఆర్ జిల్లా నందిగామల్లో ఔషధ నియంత్రణ అధికారులకు మెడికల్ షాపుల యాజమానులు ఎదురుతిరిగారు.మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారుల దాడులు చేస్తున్నారు.అయితే చీటికి మాటికి వారు తనిఖీలు పేరిట విసిగిస్తున్నారంటూ మెడికల్ మెడికల్ షాపుల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో డ్రగ్స్ అధికారుల తనిఖీలను వారు అడ్డుకుంటున్నారు. అయినప్పటికి అధికారులు తనిఖీలకు రావడంతో మందుల షాపుల యాజమానులు అడ్డుకున్నారు. దాంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఔషధ నియంత్రణ అధికారుల దాడులను దుకాణాల యజమానులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వ్యతిరేకించారు. దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న సమయంలో గొడవ ప్రారంభం కాగా మెడికల్ షాపుల యజమానులు అందరు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులపై ఎదురుదాడికి దిగడంతో అక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు దుకాణాల యజమానులు అధికారులకు అడ్డం తిరగటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. తమ విధులను నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నందిగామలోని రెండు మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు దాడులు చేశారు. ఈ సమయంలో అధికారులకు, దుకాణాల యజమానులకు మధ్య వాగ్వాదం నెలకొంది. మామూలు కోసమే అధికారులు దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మెడికల్ షాప్‌ల యజమానుల సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ఆరోపించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ నెలవారీగా తీసుకునే మామూళ్లు చాలక అదనంగా డిమాండ్ చేస్తున్నారని మెడికల్ షాపుల యజమానులు సురేష్‌పై విరుచుకుపడ్డారు. మామూళ్ల అడిగినంత ఇవ్వకపోతే ఈగల్ టీం సిబ్బందిని పంపి తనిఖీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు.విజయవాడ నగరంలోని,జిల్లాలోని వివిధ మెడికల్ దుకాణాలపై దాడులు సందర్భంలో వాటి నిర్వాహకులు ఎదురు తిరుగుతున్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాయిడు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులకు అండగా నిలిచి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు. అధికారుల తనిఖీలతో నందిగామలో మెడికల్ షాపులన్నింటినీ మూసివేశారు. దీనివల్ల మందుల కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. తమ విధులను అడ్డుకున్న షాపుల యజమానులు, ఛాంబర్ ప్రతినిధులపై ఔషధ నియంత్రణ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఔషధ ఇప్పటికే ఫిర్యాదు చేసారు.పట్టణంలో మెడికల్ షాపుల యజమానుల మధ్య వ్యాపారపరంగా పోటీ ఉండటం, సమన్వయలోపంతో ఈ గందరగోళానికి కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో . ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు చేసుకోవడంతో అధికారులు తనిఖీలకు వచ్చారు. ఈ సమయంలోనే

# తిరుమల సమాచారం

## మే 11నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:చి** చిటిటిడి ఆధ్వర్యంలోని తిరూచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 13వరకు మూడురోజులు వసంతోత్సవాలు నిర్వహించచనున్నారు.మేనెల 10వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. భక్తులు 150 రూపాయలు చెల్లించి ఒక్కొక్కరు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. వసంతోత్సవాల్లో భాగంగా మేనెల 12వతేదీ ఉదయం 9.45గంటలకు అమ్మవారి స్వర్ణరథోత్సవం నిర్వహిస్తారు. వసంతోత్సవాలు జరిగే మూడురోజులు మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతారు. కాగా మేనెల 6వతేదీ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది.

## వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు

**తిరుమల,ఏప్రిల్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో బాటు వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఐదుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. వేసవిసెలవులు కూడా కావడంతో రద్దీ విపరీతంగా ఉంది. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఒక్కోవాహనం క్షుణ్ణంగా తనిఖీకి 15నిమిషాలు సమయం పడుతోంది. టోల్‌గేట్ తనిఖీలకు ఉదయం నుండి వాహనాలు బారులుతీరాయి.

## నాయీబ్రాహ్మణుల వేతనం పెంపుతో పూజలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితోబాటు ఇతర దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణుల జీతాలను భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తిరుమల,తిరుపతిలోని నాయీబ్రాహ్మణుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాయీబ్రాహ్మణుల పెంచిన వేతనాలు 25వేల రూపాయలు విడుదల చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,దేవాదాయమంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద కల్యాణకట్ట నాయీబ్రాహ్మణుల సంఘం కార్యదర్శి జి.ప్రసాద్, అధ్యక్షుడు శ్రీహరి ,శేఖర్, గిరిధర్, కల్యాణకట్ట నాయీబ్రాహ్మణులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు.

## ఆక్టోపస్ నిఘాలో తిరుమల - కొనసాగుతున్న తనిఖీలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రనిఘావర్గాల ముందస్తు సమాచారంతో హిందువుల పుణ్యక్షేత్రం తిరుమలకు నాలుగంచెల భద్రత కొనసాగుతోంది. కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ నుండి ఔటర్,ఇన్నర్ రింగురోడ్డులు పూర్తిగా ఆక్టోపస్ బలగాలు నిఘాలో ఉన్నాయి. తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ ,ఆక్టోపస్ బలగాలు నిరంతరం తుపాకులతో పహరాకాస్తున్నారు. కొండంతా నాలుగువేలకుపైగా సిసికెమెరాలు నిఘా ఉంచడంతోబాటు పరిసరాలన్నీ పూర్తిగా భద్రతలవలయంలో ఉన్నాయి. మూడురోజుల క్రిందట జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో హిందూపుణ్యక్షేత్రం తిరుమలలో హైఅలర్ట్ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం నుండి రెండో,మొదటి ఘాట్‌రోడ్లు పూర్తిగా బాంబుడిస్పోజల్ పోలీసులు, ఆర్మ్‌డ్‌రిజర్వు పోలీసులు, ఎస్‌టిఎఫ్ దళాలు తుపాకులతో, పోలీసు జాగిలాలతో కొండక వస్తున్న ప్రతి భక్తుడిని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగాతనిఖీ చేసి పంపుతున్నారు. అనుమానం కలిగితే ఘాట్‌రోడ్లపై మధ్యలోనే ఆపివేసి తనిఖీలుచేస్తుండటం భద్రతను అప్రమత్తం చేసింది. తిరుమలకు ప్రదాన ప్రవేశమార్గం అలిపిరి టోల్‌గేట్‌లో భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మరింత నిశితంగా యాత్రికుల లగేజీలు, వాహనాలను, యాత్రికులను తనిఖీ చేస్తున్నారు.

లింకురోడ్డు వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్దన్‌రాజు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరచారి. వెంకట్రావు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్‌ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రల పర్యవేక్షణలో పోలీసులు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం తిరుమలలోని మేదరమిట్ట, అర్చకుల నిలయం సమీపం ప్రాంతం, ఎస్వీమ్యూజియం, ఔటర్‌రింగురోడ్డు, పాపవినాశనమ్ మార్గంలో ఆక్టోపస్ బలగాలు, పోలీసులు ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. తిరుమల,తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతోబాటు భక్తులు బసచేసే యాత్రికుల వసతి సముదాయలు, పలుచోట్ల పార్కింగ్‌లలో ఆపిన వాహనాలను మెటల్‌డిటెక్టర్‌లతో పరిశీలిస్తుండటం విశేషం.

## తప్పిపోయిన బాలుడు

### తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాత వార్త ప్రతి నిధి:** కర్నాటక శివమొగ్గకు చెందిన ఓ భక్తుల కుటుంబం తిరుమలకు రావడం, శుక్రవారం రాత్రి మాధవనిలయం వద్ద మాన్విత్(06)తప్పిపోయాడు. తల్లిదండ్రులు తిరుమల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శనివారం ఉదయం 8గంటలలోపు బాలుడ్ని గుర్తించారు. రాత్రి తల్లిదండ్రుల చెంత నుండి కనిపించకుండా పోయిన బాలుడు ఆర్టీసి బస్టాండుకు సమీపంలో ఉండగా శనివారం ఉదయం కమాండ్ కంట్రోల్ సిబ్బంది గుర్తించారు.తిరుమల 2టౌన్‌పోలీసులు బాలుడ్ని అప్పగించారు.



## అలిగి వచ్చిన విశాఖ మహిళ అప్పగింత

**తిరుమల, ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబసమస్యలతో ఇంటినుండి అలిగి తిరుమలకు వచ్చిన ఓమహిళను తిరుమల పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు.విశాఖపట్నం అక్కయ్యపాలెంకు చెందిన రమ్యరాజు(40) ఇంట్లో సమస్యలతో గురువారం రైలులో తిరుమలకు చేరుకుంది. విశాఖలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తిరుమలకు చేరుకున్న మహిళ శుక్రవారం మధ్యాహ్నం ఓ ఫోన్ నుండి ఇంటికి ఫోన్‌చేసి వివరాలు తెలిపింది. విశాఖ 4వ టౌన్ పోలీసులు తిరుమల పోలీసులకు సమాచారం అందించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరుగాలం కష్టమంతా వృధాఅయింది.రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపారనష్టాన్ని మిగిల్చింది. వరుణాగ్రహానికి చేతికందొచ్చిన పంటనేలపాలైంది. కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నట్టేట ముంచాయి. నోటికాడి బుక్క నీటిపాలడంతోదిక్కుతోచక తలలుపట్టుకున్నారు. అకాల వర్షాలు అన్నదాతల ఆరుగాల కష్టాన్ని ఆగంఆగం చేస్తున్నాయి. పొట్టదశలో ఉన్నపైరు,కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్నధాన్యం నీటి పాలవుతుండటాన్ని చూసి రైతన్న గుండె చెరువవుతోంది. రాలిపోతున్న మామిడి కాయలు, నాశనమవుతున్న కూరగాయలతో ఆశలు అడియాశలవుతున్నాయి. రబీ సీజన్‌లో పంటలు వేసిన మొదట్లో సాగునీటి కొరతతో రైతులు కష్టాలుపడ్డారు. కానీ ప్రస్తుతం కోతల సమయంలో అకాల వర్షాలు వారికి శరాఘాతంగా మారాయి. మధ్యలో మార్చిలోనూ వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిన్నాయి. మండు వేసవిలో భారీవర్షాలు, ఈదురుగాలులు అన్నదాతల వెన్నువిరుస్తున్నాయి. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణంగా నవంబర్ నుంచి మే వరకు యాసంగి కొనసాగుతుంది. అయితే వాతావరణ మార్పులు రైతుల ఆశలకు గండి కొడుతున్నాయి. అకాలవర్షాలు, వడగళ్లతో ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, మామిడిపంటలకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కొన్నేళ్లుగా ఈనష్టాలు ఆనవాయితీగా మారాయి. పంట నష్టాలకు ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నిధులనుంచి సాయం అందించాలి. అకాల వర్షాల విషయంలో మాత్రం సరిగా అందడంలేదు. వ్యవసాయశాఖ నిబంధనలు కూడా అసంబద్ధంగా ఉంటున్నాయి. ఒక రైతుకు సంబంధించి మూడోవంతు కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే సాయం పొందేందుకు అర్హులుగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆలోపు నష్టపోయిన వారికి ఎలాంటి సాయం అందడం లేదు.

# పంట పరిహారం అందేనా!

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతను ప్రకృతి పరీక్షిస్తోంది. విత్తు నాటిన నుండి పంట చేతికొచ్చేంత వరకూ ఏదోఒక రూపంలో రైతులను దెబ్బతీస్తోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కురిసిన అకాల, వడగండ్ల వానలు రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఈ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లింపు ప్రశ్నార్థకంగా మారింది. నష్టపరిహారం కోసం రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. అయితే ప్రభుత్వాల ఆంక్షలు, మార్గదర్శకాలతో పంట దెబ్బతిన్న పలువురు రైతులకు పరిహారం ఎంతవరకూ అందుతుందనేది సందేహాస్పదమే అవుతోంది. రెండు రాష్ట్రాల్లో వడగండ్ల వానకు ఆహార ధాన్యాలతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మొక్కజొన్నతో పాటు, మామిడి, అరటి, కూరగాయల తోటలు నేలవాలాయి. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయలు చెల్లిస్తామని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఇంత వరకూ దానిపై ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోపక్క పంటకీలక దశలో వర్షాలు కురుస్తుండటంతో దిగుబడులు భారీగా తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు తీసుకొచ్చి పంటలుసాగుచేస్తే నష్టాలే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే పరిహారం కాసింత ఊరటనిచ్చే అవకాశంఉన్నా రైతులకు మాత్రం నిరాశే మిగులుతోంది. ఇటీవల కురిసిన పంట నష్టంపై సమగ్రంగా పరిశీలించి అంచనా వేయడంలో సైతం రైతులకు అన్యాయమే జరుగుతోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టంపై వ్యవసాయ శాఖలు సర్వేలుచేస్తున్నాయి. గత నెల నుండి ఇటీవల వరకూ రాష్ట్రంలో ఈదురుగాలలతో కూడిన అకాల, వడగండ్ల వానాలు పడ్డాయి. ఈ నేపథ్యంలో పంట నష్టాలపై సర్వే చేసి దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. గ్రామాల వారీగా, సాగుదారులైన రైతులు, కౌలురైతులతో సహా సర్వేచేపట్టి నష్టం వివరాలు పూర్తిగా పంపాలని స్పష్టంచేసింది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

ఇటీవల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు సర్వే చేసి వివరాలను సేకరించారు. కాగా పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. అంటే వేసిన పంటలో 33శాతానికి మించి నష్టం జరుగుతుందో ఆ పంటను, సంబంధిత రైతులపేర్లను పరిహారం జాబితాలో చేర్చుతారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పంట





నష్టం వివరాలను అధికారులు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. క్లస్టర్ల వారీగా పంట గ్రామాల్లో ఏ పంటలు, ఎంత మేరకు సాగయ్యాయి,అందులో దెబ్బతిన్న పంట ఏవి తదితర సమాచారాన్ని సేకరించారు. ఈ విధంగా సేకరించిన వివరాలతో పాటు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు, బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. వీటిని మండల, జిల్లాస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మదింపు చేసి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తదుపరి వీరు ఇచ్చే నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వనుంది. కాగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు రైతు సంఘాల అంచనా. అయితే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే గత నెలలో కురిసిన వర్షాలకు తెలంగణలో ఇన్‌పుట్ సబ్సిడీకింద ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున మార్గర్శకాలకు అనుగుణంగా పంపిణీచేస్తామన్నా అది పూర్తిస్థాయిలో ఇంకా అమలు కాలేదు. తదుపరి రెండు దఫాలుగా కురిసిన వడగండ్ల వానాలు కారణంగా దెబ్బతిన్న పంటకు ఇంతవరకూ పరిహారం అంద లేదు, అదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే అసలు పంట నష్ట పరిహారం పంపిణీ కాలేదు. మార్చి 21 నుండి ఈ నెల 15 వరకు కురిసిన వడగళ్ల వానలతో జరిగిన పంటనష్టంపై వ్యవసాయ శాఖ నివేదికలు తెప్పించింది. దాదాపు 16 జిల్లాల్లోని 78 మండలాల్లో సుమారు 15,600 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దెబ్బతిన్న పంటల్లో 9500 ఎకరాల్లో వరి, 4900 ఎకరాల్లో మొక్కజొన్న, 380 ఎకరాల్లో మామిడి ఇతర పంటలు ఉన్నాయి. వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న,శనగ ఉండగా, ఉద్యాన పంట అయిన మామిడి, సపోటా, కూరగాయలు తదితర తోటలకు నష్టం వాటిల్లింది. పంట నష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించినాఅది కార్యరూపం దాల్చలేదు. గత ఏడాదిలో అకాల వర్షాలకుదెబ్బతిన్న పంటకు ప్రభుత్వం రూ.10వేలు పరిహారం పంపిణీ చేసింది. ఈసారి అకాల వర్షాలకు కూడా రూ.10వేలు ఇచ్చేందుకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు పంపించింది. చాలా మంది రైతులకు రైతుభరోసా జమకాలేదని, కనీసం పరిహారం పెంపుతోనైనా ఉపశమనం కలుగుతుందని రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలోనే పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో అధికారులు వేసిన అంచనాల్లో కూడా గందరగోళం నెలకొంది. ఆయా జిల్లాల్లో వ్యవసాయశాఖ అధికారులు ఏటల నుండి రమారమి అంచనాలతో నివేదికలు రూపొందించారు. కొన్ని చోట్ల అయితే అది కూడా జరగలేదు. ఈ విధంగా వివిధ జిల్లాల్లో అధికారుల ప్రాథమిక అంచనాలకు వాస్తవంగా దెబ్బతిన్న విస్తీర్ణానికి ఎక్కడా పొంతన లేకుండా పోయిందని రైతుల వాదన. కాగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతన్నలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి, ధాన్యం,మొక్కజొన్న, కాకరవంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, కోట్లాది రూపాయల నష్టంవాటిల్లింది. గాలివాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఈదురుగాలులకుమామిడి, బొప్పాయి నేలవాలింది. అనంతపురం జిల్లాలో భారీ ఈదురుగాలులకు మామిడి పంట నేలరాలింది. మామిడి పంట మరో నాలుగైదు రోజుల్లో కోయాల్సి ఉండగా ఇంతలోనే ఈదురు గాలులకు కాయలన్నీ రాలిపోవడం దురదృష్టకరం. విజయవాడ శివారుప్రాంతాల్లో ఈదురుగాలులకుమామిడి పంట దెబ్బతింది. ఎక్కువస్థాయిలో చెట్టు నుంచి కాయలు రాలి కిందపడ్డాయి. రేపో,మాపో పంటను కోసి మార్కెట్‌కు తీసుకువెళ్దామని రైతులు భావించేలోపే అకాలవర్షం వారి ఆశలను నేలకూల్చింది. అసలే ఈ ఏడాది అంతంతమాత్రంగా మామిడి దిగుబడులు రాగా, ఉన్న పంట కాస్తా వర్షార్పణమైంది. లక్షల రూపాయలు వెచ్చించి మరీ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మామిడి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భారీవర్షాలతో దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఇక వరి,మొక్కజొన్న పంట వేస్తే ఎకరానికి రూ.23వేల వరకు పెట్టుబడి వస్తోంది. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం ఎకరాకు పరిహారం రూ.20 వేలు చెల్లించాలని రైతుసంఘాలు కోరుతున్నారు.పంట నష్టం లెక్కింపును దెబ్బతిన్న పంటలో 33 శాతం కాకుండా ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనావేసి దానిప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. రెండు సీజన్లకు సంబంధించిన పెట్టుబడి సాయం దక్కలేదని, కనీసం పంట పరిహారమైన పెంచి అప్పుల నుంచి ఆదుకోవాలనే డిమాండ్ ఉంది. ●

జమ్ముకాశ్మీర్

పహల్గావ్‌లో జరిగిన దాడి తర్వాత దాయాది దేశంలో వణుకుపుడుతున్న సంగతి మనం దరం చూస్తూనే ఉన్నాం. ముందు నుంచి వాచాలత్వం ఎక్కువ ఉన్న పాకిస్థాన్ పాలకులు ఈసారికూడా అదే వంత పాడారు. పాక్ మాజీ ప్రధాని భుట్టో తరహాలోనే ఆయన తనయుడు కూడా ఈసారి తన నియంతృత్వాన్ని చాటుకున్నారు. మా నీళ్లైనా పారాలి లేకుంటే భారతీయుల రక్తమైనా పారాలి అంటూ అసందర్భపు ప్రేలాపనలు చేసారు. ఒక్కసారిగా భారత్ చేపట్టిన కార్యాచరణతో మింగుడుపడని పాకిస్థాన్‌కు ఏంచేయాలో అర్థం కానిస్థితిలోనే ఇలా వాచాలత్వం ప్రదర్శిస్తున్నారు. ఒపక్క పాక్‌తో తెగతెంపులు చేసుకుంటూనే భారత్ తనదైన శైలిలో యాంటి టెర్రర్ ఆపరేషన్ చేపడుతోంది. ఉగ్రవాద సానుభూతిపరులు, ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నవారిని క్రోడీకరించింది. పహల్గావ్ తర్వాత ఇక మొత్తం ఆపరేషన్ షురూ చేసింది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను గుర్తించి వాటిని పేల్చివేసింది. ఒక్కొక్కరి ఇంటిని గుర్తించి వెనువెంటనే వాటిని ధ్వంసం చేసింది. అంతేకాకుండా బండిపోరాలో ఎన్‌కౌంటర్‌లో లష్కరే టాప్ కమాండర్‌ను అంతం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌వైపు ఫోకస్ పెంచింది. అటుగా వస్తున్న సరిహద్దు కవ్వింపు చర్యలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తూనే మరోవైపు దేశంలో ఉగ్రవాదుల ఏరివేత, నిర్మూలన పెద్దఎత్తునే చేపట్టింది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్న సామెతగా జమ్ము కాశ్మీర్‌లో నెలకొన్న పేదరికం కారణంగా మిలిటెంట్ గ్రూపులు స్థానికులను ప్రలోభాలకు గురిచేసి సైనికదళాల ఆనుపానులు తెలుసుకుంటున్న సంగతి తెలిసిందే. ఏళ్లతరబడి ఇదే కుట్రలను అమలు చేస్తూ ఉగ్రముష్కరులు తమకుట్రలు అమలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు భారత్ దళాలు చేపట్టిన ఏరివేతలో ఉగ్రవాదులతోపాటు వారి సానుభూతిపరులపైనా ఫోకస్ పెంచడంతో ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో ఈ కుటుంబాలు బిక్కుబిక్కుమని కాలంగడిపే రోజులు వచ్చాయి. ఇదొక నిరంతర కార్యాచరణగా కొనసాగితే తప్ప జమ్ము కాశ్మీర్‌లో అధికరణం రద్దుకు సాధికారత ఉండదు.

# మూలాలను పెకలించాల్సిందే!

**ఎ.వి.వి ప్రసాద్**

అలాగే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఆరాష్ట్ర అసెంబ్లీకి కూడా పరమార్థం ఉండదనే చెప్పాలి. ఇందుకోసం కేంద్రం చేపట్టిన కార్యాచరణకు విధిగా ఇప్పుడు అక్కడ ఎన్నికైన పాలకులు కూడా శ్రద్ధచూపించాలి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్, షోపియాన్, బండిపోరా, రాజౌరి వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఈ ఉగ్రకదలికలు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర సర్కారు ఎప్పుడో గుర్తించింది.



ఉగ్రవాదులు

ఉగ్రవాదులతో పాటు ఉగ్ర సానుభూతి పరులపైనా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాల్సిన అవసరాన్ని ఇప్పటి పరిస్థితులు చాటి చెపుతున్నాయి. సరిహద్దుల మీదుగా పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడ ఉగ్రశిబిరాల్లో శిక్షణ పొంది సొంత గడ్డపైనే మిలిటెన్సీని అమలు చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోను క్షమించేది లేదని అటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇటు ప్రధాని నరేంద్రమోడీ సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నారు. అంతేకాదు ప్రతి రక్తం బొట్టుకు ఉగ్రవాదులు మూల్యం చెల్లించుకుంటారని, అంతేకాకుండా వారికి ఆశ్రయం ఇస్తున్న, సహకరిస్తున్న దాయాదికి సైతం ఇక నూకలు చెల్లాయన్న సంకేతాలు బలంగానే పంపించారు. పహల్గావ్ దాడి జరిగి ఇప్పటికి నాలుగురోజులు గడుస్తున్నాయి. ముందు సరిహద్దు గడ్డపై ఉన్న ఉగ్రవాదుల ఏరివేతను ఎలాగూ విజయవంతం చేసుకోగలిగే భారత్ ఇప్పుడు దాయాది పై చేపట్టే కార్యాచరణ ఎలా ఉంటుందన్నదే ఆసక్తికరంగా మారుతోంది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్ల భద్రతా బలగాలు పేల్చివేస్తే మరో రెండు ఇళ్ల ఉగ్రవాదులే స్వయంగా పేల్చుకున్నట్లయింది. భద్రతా దళాల కోసమని అమర్చిన శక్తివంతమైన పేలుడు సామగ్రి యాక్టివేట్ అయినట్లు గుర్తించిన వెంటనే అక్కడి నుంచి వచ్చేసిన మన బలగాలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాయి. ఇక అప్పటి నుంచే ఏరివేత భారీఎత్తున కొనసాగిస్తోంది. ఈసంగతి అటుంచితే పుల్వామా దాడి తర్వాత మెరుపు దాడులతో పాక్‌ను గడగడలాడించిన భారత్ ఇప్పుడు అంతకంటే ఎక్కువ మందిని అంటే 26 మందిని పొట్టనపెట్టుకున్న పహల్గావ్ ముష్కరులను ఎట్టిపరిస్థితుల్లోను వదిలిపెట్టకూడదన్న లక్ష్యతోనే ఉంది. మంచిదే. ఉగ్రమూకలకు భారత్‌లో స్థానం అనేదే ఉండకూడదు. మూలాలను సైతం పెకిలించాల్సిందే. అయితే ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అమాయక ప్రజలు బలయిపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత కూడా కేంద్రం పైనే ఉంది. ఉగ్రవాదానికి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయన్నది జగమెరిగిన సత్యమే. అక్కడ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చెందుతున్న భారత్ పైకి ఉసిగొల్పడం అనేది నిత్యకృత్యంగా మారింది. దాయాది దేశంలో ప్రభుత్వం నడుస్తున్నా సైనిక పాలనకే ఎక్కువ మొగ్గు. అందువల్లనే అక్కడ ఐఎస్ఐకి ఎక్కడ లేని ప్రాధాన్యం లభిస్తుంది. ఆ నిఘా సంస్థకు పట్టుకున్న జాడ్యం వల్లనే ఇప్పుడు మనదేశంలో ఇలా అమాయక పౌరులు బలైపోతున్నారు.పైగా హిందువులను వేరుచేసి మరీ వారిని కాల్చివేస్తున్నారంటే వారిలో కరుడుగట్టిన ఇస్లామిక్ వాదం ఏమేర ఉందో తెలుస్తుంది. అటు దాయాదిపై కార్యాచరణ చేపట్టడంతోపాటు ఇటు సొంతగడ్డపై ఉన్న ముష్కరులను సమూలంగా ఏరివేయక పోతే భారత్‌కు ఎప్పటికీ దాయాది నుంచి ఈ ముప్పు కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదుల ఏరివేతకంటే వారికి సహకరిస్తున్న సానుభూతి పరులే ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద ముప్పు అని పాలకులు గ్రహించాలి. ముష్కరుల ఇళ్లను ఎలా కూల్చివేస్తున్నారో అదేరీతిలో సానుభూతిపరులకు సైతం గుణపాఠం చెప్పకపోతే దాయాది నుంచి ఇలాంటి అసాంఘిక మూలాలు ఎప్పటికీ భారత్‌కు ముప్పుగానే పరిణమిస్తాయి. ●

పాకిస్థాన్

మాదేశంలో ఉగ్రవాదానికి తావు లేదని, అసలు ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలు మా దేశంలో లేనేలేవని బుకాయిస్తూ వచ్చిన పాకిస్థాన్ ఎట్ట కేలకు నోరుజారో, లేక నాలుక్కరు చుకునోకాని తప్పును అంగీకరించింది. గడచిన మూడుదశాబ్దాలుగా తమ దేశంలో ఉగ్రవాదులున్నారని, వారిని పెంచి పోషించిందికూడా తామేనంటూ సాక్షాత్తూ ఆదేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టం చేసారు. ఈ చెత్త పనులన్నీ కూడా తాము అమెరికా కోసం మాత్రమే చేసామని నేరం అమెరికాపై నెట్టేసారు. సీమాంతర ఉగ్రవాదాన్ని విభజన నాటి నుంచే కొనసాగిస్తున్న దాయాది దేశం అంతర్జాతీయ వేదికలపై కూడా భారత్‌ను తిట్టిపోస్తూండటం, వాటిని భారత్ కడిగిపారేయడం వంటివి జరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితిలో తరచూ భంగపాటుకు గురవుతున్నా ఉగ్రవాదాన్ని తాము ప్రోత్సహించడం లేదని, తమ దేశంలో లేనేలేదని చెప్పుకుంటూ వచ్చింది. అప్పటి పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ హయాం నుంచి ఇప్పటి షెహబాజ్‌షరీఫ్ సంకీర్ణ సర్కారు వరకూ కూడా ఇదేపాట పాడింది. అయితే పహల్గావ్ దాడి తర్వాత ఒక్కసారిగా ఆదేశంలో వణుకు బయలుదేరిందనే చెప్పాలి. పీవోకేపై మెరుపు దాడులు జరుగుతాయనో లేక ఏ క్షణంలో అయినా యుద్ధం ప్రకటించవచ్చనే ఆందోళనతోనో కాని పాకిస్థాన్ పౌరుల్లోను, పాలకుల్లోను కూడా నరనరాల్లోను భయంపీడిస్తోంది. అందుకే రక్షణమంత్రి ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రసంస్థలకు నిధులు సమీకరించడం, ఉగ్రవాదులకు శిక్షణ, ఉగ్రవాదానికి మద్దతివ్వడం, ఉగ్రసంస్థల కార్యాలయాలకు స్థావరాల వసతి కల్పించిన పాక్ ఇప్పుడు పహల్గావ్ దాడి ఒక కుట్రగా అభివర్ణిస్తూ అంతర్జాతీయ విచారణకు ఆదేశించాలని అందుకు తాము పూర్తిగా సహకరిస్తామంటూ కొత్తరాగం అందుకుంది. ఇవన్నీ ఇలా ఉంటే దాయాది దేశ రక్షణమంత్రి మాత్రం ఉన్నదున్నట్లు చెప్పేసారనే మనం అనుకోవాలి. అమెరికా, బ్రిటన్‌తోసహా ఇతర పశ్చిమ దేశాలు, పాశ్చాత్య దేశాల ఒత్తిడితోను,వాటిప్రాపకం కోసమే ఇదంతా చేసామని అంగీకరించారు. దీనివల్ల మూడు దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు పడినట్లు కూడా

# ఔను..వాళ్లున్నారు!

**గన్ని మోహన్**

చెప్పిన రక్షణమంత్రి ఇది పొరపాటు కార్యాచరణేనని ఆ తర్వాత తెలుసుకున్నామన్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ చేరకపోయి ఉంటే ఇప్పుడు తిరుగులేని ట్రాక్ రికార్డు ఉండేదన్నారు. పాక్ రక్షణమంత్రి వైఖరి ఇలాఉంటే సాక్షాత్తూ ఆదేశ ఉపప్రధాని ఇషాక్‌ధర్ మాత్రం నరనరానా తన ఇస్లామిస్టు వాదాన్ని జీర్ణించుకున్నారు.



ఖవాజా ఆసిఫ్

పహల్గాంవ్‌లో దాడిచేసిన వారుబహుశా స్వాతంత్ర్య సమరయోధులై ఉంటారని చెప్పడం ఆ దేశ మత ఛాందసవాదానికి పరాకాష్ట. తాజాగా పాక్ రక్షణమంత్రి పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర సంస్థల వివరాలు వెల్లడి తోపాటు లష్కరే తోయిబాకు గతంలో పాకిస్థాన్‌తో కొన్ని సంబంధాలు కూడా ఉన్నాయని అంతర్జాతీయ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో అంగీకరించారు. అయితే ఈఉగ్రవాద సంస్థ ఇప్పుడు పాకిస్థాన్‌లో అంతమైందని, అలాంటప్పుడు అనుబంధ సంస్థ అంటూ చెపుతున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఎక్కడిదని ఆయన ఎదురు ప్రశ్నలు వేసారు. లష్కరేనే లేనప్పుడు ఇక ఆఫ్‌షూట్ సంస్థ ఎక్కడి నుంచి వస్తుందని కొంతమేర తప్పించుకునే వైఖరి ప్రదర్శించినా మొత్తంగా తమదేశం ఉగ్రవాద,సంస్థలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఒప్పుకున్నారు. కేవలం పశ్చిమదేశాల ప్రాపకం కోసమే ఇదంతా చేస్తున్నామని, అయితే ఇది తప్పుఅని తెలుసుకున్నామని, అందుకే పాకిస్థాన్ ఇప్పటికీ భారీ మూల్యం చెల్లించుకుంటున్నదని అన్నారు. సోవియట్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలోను, 9/11దాడుల్లో పాక్ చేరకపోయి ఉంటే తమ దేశానికి నిష్కళంకమైన ట్రాక్‌రికార్డు ఉండేదని చెప్పారు. సోవియట్‌కు వ్యతిరే కంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ అమెరికాకు మద్దతిచ్చింది. అలాగే అల్‌ఖైదా2001సంవత్సరం సెప్టెంబరు 11న న్యూయార్క్‌లో జరిపిన దాడి తర్వాత ఆఫ్ఘానిస్థాన్‌పై దాడికి కూడా అమెరికాకు మద్దతిచ్చింది. ఆఫ్ఘానిస్థాన్‌లో ఉన్న సోవియట్ సేనలతో పోరాడేందుకు అమెరికా ఉగ్రవాదులను ప్రాక్సీలుగా ఉపయోగించుకుందని ఖవాజాఆసిఫ్ వెల్లడించారు. ఇప్పుడు పాకిస్థాన్‌లో సంక్షోభం సృష్టించే ప్రయత్నంలో భాగంగా భారతదేశం పహల్గావ్ ఉగ్రదాడిని సావుగా ఉపయోగించుకుంటున్నదని ఆసిఫ్ ఆరోపించారు. పాకిస్థాన్ వీధుల్లో యధేచ్ఛగా ప్రభుత్వ బందోబస్తుమధ్య తిరుగుతున్న హఫీజ్‌సయీద్ ఫోటోలు ఇటీ వలి అంతర్జాతీయ మీడియాలోసైతం వచ్చాయి. వీటిని చూసి అయినా రక్షణమంత్రి తమ దేశం గడ్డ మీద ఉన్న ఆసంస్థ చీఫ్ హఫీజ్ సయీద్ కనుసన్నల్లోనే ఈ దాడి జరిగిందన్నది ఒప్పుకోవలిసిందే. ఇదంతా ట్రాష్ అంటున్న రక్షణమంత్రి లష్కరేకు తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాత్రమే చెప్పారు. తమ గడ్డపై లేదని మాత్రం స్పష్టత ఇవ్వలేకపోయారు. హఫీజ్ నేతృత్వంలో పహల్గావ్ దాడి జరిగిందన్నది మాత్రం నగ్నసత్యం. వీటన్నింటినుంచి బయటపడేందుకు ఇప్పుడు ఈదాడిపై అంతర్జాతీయ దర్యాప్తు అవ సరమని, అందుకు తమదేశం పూర్తిగా సహకరిస్తుందని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సింధుజలాల ఒప్పందం ఏకపక్షం అని భారత్‌లాగే తమకు సైతం చట్టాలున్నాయంటూ పాక్ మంత్రులు కొందరు అసందర్భపు ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. అలాగే లండన్‌లోని పాక్ హైకమిషన్ వద్ద ఉన్న పాక్ ఆర్మీ అధికారి పహల్గాంవ్ దాడికి నిరసన తెలుపుతున్న ప్రవాస భారతీయులను గొంతుకోస్తామని సంజ్ఞలుచేస్తూ హెచ్చరించడం కూడా ఆదేశం భారత్‌పట్ల అనుసరిస్తున్న వైఖరిని తేటతెల్లం చేస్తుంది. మొత్తంగా చూస్తే తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని పొరుగు దేశం బాహ్యప్రపంచాన్ని నమ్మించే విఫలయత్నం చేస్తుందని మాత్రం స్పష్టం అవుతోంది. ●

# ప్రతీకారేచ్ఛలో భారత్.. సంకటంలో పాక్



సుంకవల్లి సత్తిరాజు

పహల్గాం సంఘటన తర్వాత భారత్ పాక్‌పై తీసుకుంటున్న చర్యలకు ప్రతీకారంగా పాక్ కూడా భారత్‌పై ప్రతిచర్యలకు పూనుకుంది. పాకిస్థాన్ గగనతలంపై భారత విమానాలకు అనుమతి రద్దు చేసింది.భారత దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించింది. సైన్యానికి సెలవులు రద్దు చేసి భారత్‌తో యుద్ధానికి సై అంటూ సంకేతాలు పంపించింది. పహల్గాం సంఘటనపై భారత్‌కు సంఘీభావం తెలిపిన ప్రపంచదేశాలు భారత్,పాక్ మధ్య యుద్ధం సంభవిస్తే ఎవరి పక్షం వహిస్తాయో ఇప్పుడే చెప్పలేం. అమెరికా,రష్యాలు భారత్ వైపే నిలబడే అవకాశాలున్నాయి. పాక్‌తో అంటకాగుతున్న చైనా ఈ విషయంలో భారత్‌కు మద్దతిస్తుందని చెప్పలేం. ఇస్లామిక్ దేశాలు భారత్‌కు మద్దతిస్తాయా లేదా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఏదిఏమైనప్పటికీ పాక్ వైఖరి ప్రపంచాన్ని మరో మారు యుద్ధ వాతావరణంలోకి నెట్టింది. భారత్, పాక్‌ల మధ్యయుద్ధం గనుక సంభవిస్తే పాకిస్థాన్ మనుగడ ప్రమాదంలో పడుతుందని విస్పష్టంగా చెప్పగలం. ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అందుకు తగ్గట్టుగానే ఉగ్రవాదులను భారత్‌పై ఎగదోస్తున్న పాకిస్థాన్‌పై మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన చర్యలకు ఉపక్రమించింది. ఎప్పటి నుంచో అనేకమంది భారతీయ మేధావులు, రాజకీయ పండితులు ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. సింధునదీ జలాలను పాక్ వైపు పోకుండా నిరోధించాలని సూచించిన దేశభక్తుల ఆశలు నెరవేరబోతున్నాయి. భారత్ నిర్ణయంతో ట్రాన్స్ హిమాలయన్ రివర్ "ఇండస్' ప్రస్తుతం ఒక చర్చనీయాంశంగా మారింది. 'ఇండియా' అనే పేరుకు కారణమైన ఇండస్ నది దురదృష్టవశాత్తూ పాకిస్థాన్‌కు ఆయాచితవరంగా మారడం, ఇండస్ జలాలు అత్యధిక శాతం పాక్‌వైపు తరలిపోవడం బాధాకరమే అయినప్పటికీ, ఇప్పటివరకు "ఇండస్ వాటర్ ట్రీటీ'ని అమలు చేసినందుకు కనీస కృతజ్ఞత చూపని పాక్‌కు భారత్ ప్రస్తుత నిర్ణయంతో తగిన శాస్తి జరిగిందనే చెప్పాలి. సింధునది ఒప్పందం నుండి భారత్ వైదొలగడం సముచిత నిర్ణయమే. అయితే భారత్ నిర్ణయం ఆచరణ సాధ్యమా? కాదా? అనే అంశం అంతర్జాతీయ చట్టాలు తేల్చాలి. ఇటీవల ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ మైదానంలో కాల్పులు జరిపి 28మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పైశాచిక సంఘటనను భారతదేశం తీవ్రంగా పరిగణించింది. పర్యాటకులను చంపే ముందు కూడా వారిని మతం పేరుతో పరీక్షచేయడం అత్యంత దారుణం. ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని మోడీ తీవ్రంగా హెచ్చరించడమే కాకుండా, పాక్‌పై పలు ప్రతీకార చర్యలు తీసుకోవడం గమనార్హం. పాక్ పౌరులు భారత్‌లో ప్రవేశించడంపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడమే కాకుండా అనేక కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ పాక్‌ల మధ్య గతంలో కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందం నుండి వైదొలగడం వీటిలో అత్యంత ప్రధానమైనది.భారత్ పాక్‌ల మధ్య 1960లో సింధునది నీటి పంపిణీకి సంబంధించిన ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లు సంతకాలు చేయడం జరిగింది. ఈ ఒప్పందంపై ఇప్పటి ప్రపంచ బ్యాంకుగా పిలుస్తున్న అప్పటి "ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐ.ఆర్.బి.డి) మధ్యవర్తిగా వ్యవహరించింది. "ఇంటర్ వాటర్ ట్రీటీ' నిబంధనలకు అనుగుణంగా భారత్ నిరాటంకంగా పాకిస్థాన్‌కు గత 64 సంవత్సరాలకు పైబడి నీటిని సరఫరా చేస్తున్నది. సింధునది చైనా ఆధిపత్యం క్రింద నలిగిపోతున్న టిబెట్‌లోని మానస సరోవరం వద్ద పుట్టి, కేవలం 8 శాతం చైనాలో ప్రవహిస్తూ, పాక్ లోని 80 శాతం భూములను సస్యశ్యామలం చేస్తున్నది. పాక్ విద్యుత్ అవసరాలను,సాగు నీరు తదితర అవసరాలను తీరుస్తూ ఆ దేశ స్థూల జాతీయోత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నది. అత్యధిక శాతం నీరు పాక్‌కు తరలిపోతు



న్నది. దక్షిణ ఆసియాలోను, భారత ఉపఖండంలోను అత్యంత పొడవైన నది సింధు. సింధునది పాక్ ప్రజల జీవనాడిగా ప్రసిద్ధి గాంచింది. భారత్ లో అతి పొడవైన నదిగా "గంగానది" ప్రసిద్ధి చెందింది.'ఇండియా'కు ఆ పేరు రావడానికి సింధునది(ఇండస్) కారణం. నాగరికతకు సంకేతమై, 'ఇండియా'అనే పేరుకు మూలాధారమైన సింధు నది దేశ విభజన తర్వాత అత్యధికభాగం దాయాది దేశానికి ధారాదత్తం చేయబడింది.ప్రపంచంలోని అతి పెద్ద నదుల్లో ఒకటిగా గుర్తింపబడింది.సింధు నదికి సంబంధించిన అనేక ఉపనదులు భారత్ లోని జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌ల మీదుగా ప్రవహించి పాకిస్థాన్‌లో ప్రవేశిస్తాయి. పాకిస్థాన్ మాత్రం ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా భారత్ వలన మేలు పొంది, తిన్నింటి వాసాలు లెక్కబెడుతూ, భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైనది. పాక్ దుశ్చర్యలను అరికట్టడానికి, భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకోకతప్పదు. మారుతున్న పరిణామాల నేపథ్యంలో పాక్‌ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాల సహకారాన్ని తీసుకుంటూనే, మరోవైపు పాక్ తెంపరితనాన్ని ఆణచడానికి భారత్ తనకున్న మార్గాలను అన్వేషించాలి. సింధునదీ జలాల పంపిణీపై గతంలో జరిగిన ఒప్పందంనుండి ప్రస్తుతం వైదొలగడాన్ని అంతర్జాతీయ చట్టాలు అంగీకరించవని పాక్ పేర్కొంటున్నది. అయితే ఇప్పటి వరకు పాక్‌తో ఎన్ని యుద్ధాలు జరిగినా, ఉగ్రవాదుల ఊచకోతకు భారత పౌరులు,జవాన్లు తమ ప్రాణాలను కోల్పోయినా, భారత్ మాత్రం తన భూభాగం నుండి పాక్‌వైపు ప్రవహిస్తున్న సింధునదీ ప్రవాహాన్ని నిలువరించలేదు. ఇది భారత్‌దేశం ప్రదర్శిస్తున్న మానవత్వానికి, సహనానికి మచ్చుతునక. అయితే సహనం హద్దులు దాటినప్పుడు దండోపాయమే శరణ్యం.సింధు నదీ జలాల ఒప్పందానికి భారత రాష్ట్రపతి ఆమోదముద్ర లేదని కొంత మంది వాదన. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అంతర్జాతీయ న్యాయస్థానం అంగీకరిస్తుందా? అనే అనుమానం ఉంది. పాక్, చైనాలు భారత్‌తో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడంలో లేని అభ్యంతరం ఇండియా ఉల్లంఘిస్తే తప్పేమిటి? అగ్రదేశాలు అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడే ఉంటున్నాయా? అంతర్జాతీయ న్యాయస్థానం అగ్రరాజ్యాలను అదుపులో ఉంచగలుగుతుందా? భారత్ తన దేశ శ్రేయస్సును ఆశించి సింధు జలాల ఒప్పందం నుండి వైదొలగడంలో తప్పేముంది? పాక్‌కు సింధునదీ జలాల పంపిణీ నిలుపుదల చేసిన భారత ప్రభుత్వం దీనిపై వచ్చే అంతర్జాతీయ న్యాయపరమైన చిక్కుల గురించి కూలంకషంగా అధ్యయనం చేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలోను, భారత్ భూభాగాల విషయంలో చైనా ప్రదర్శిస్తున్న వైఖరి విషయంలోను భారత్ తన వ్యూహాన్ని మార్చుకోవాలి. 1965లో ఇరుదేశాల మధ్య యుద్ధం జరిగింది. 1971లో బంగ్లాదేశ్ విమోచన కోసం మరోసారి ఇరు దేశాలు యుద్ధానికి తలపడ్డాయి. ఈ రెండు యుద్ధాల్లో పాక్ భారత్ చేతిలో చిత్తుగా ఓడిపోయి,ప్రపంచ దేశాలను శరణుకోరడంతో భారత్ శాంతించింది. ఈ సందర్భంగా జరిగిన ఇరు దేశాల ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కి భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు అండగా నిలుస్తున్నది. 1999లో కార్గిల్‌లో చొరబాట్లకు పాల్పడి,చావు దెబ్బతిన్న పాక్ ఇంకా గుణపాఠం నేర్చుకోలేదు. 2016లో జరిగిన పఠాన్ కోట ఎయిర్ బేస్‌పై దాడి, యూరి పట్టణం పైదాడి, 2019లో పుల్వామా దాడివంటి పలు పాక్ ప్రేరిత ఉగ్రవాద విధ్వంస కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పదేపదే భారత్‌ను కవ్విస్తూ, కయ్యానికి కాలు దువ్వడం పాక్ తెంపరితనానికి నిదర్శనం. లాల్ బహదూర్ శాస్త్రి,ఇందిరాగాంధీ,వాజ్ పేయి, మోడీలు పాకిస్థాన్ చర్యలకు ధీటైన సమాధానం చెప్పారు. అయినప్పటికీ భారత్‌లో పాక్ ఆగడాలు ఆగడం లేదు. పాక్ వైఖరిలో మార్పు రావడం లేదు. ఉగ్రవాదం వలన భారత్ తన అపారమైన వనరులను అభివృద్ధికి వెచ్చించలేకపోతున్నది. రక్షణ రంగానికి అధిక నిధులను కేటాయించవలసి వస్తున్నది. ఉగ్రవాదులకు ఊతమిస్తున్న పాక్ ఆర్థికంగా పీకల్లోతు కష్టాల్లోకి నెట్టబడింది. పాక్ భవితవ్యమే అగమ్యగోచరంగా మారింది. పాక్ ప్రజలుకూడా పాక్ ప్రేరిత ఉగ్రవాదంపట్ల అసహనంగా ఉన్నమాట వాస్తవం. భారత్ పాక్‌ల మధ్య యుద్ధం సంభవిస్తే పాక్ ఉనికి ప్రమాదంలో పడుతుంది. రణమా? శరణమా?అనే విషయం మతోన్మాద పాక్ తేల్చుకోవాలి. ●

# గుంటూరు వార్త

## బస్సు బోల్తా పడి 42 మందికి గాయాలు

### - జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే పర్యవేక్షణలో సహాయక చర్యలు

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలోని శాంతినగర్ వద్ద శనివారం ఉద యం హైదరాబాద్ నుండి చీరాలకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా కొట్టింది. బురద నీటిలో అడ్డరోడ్డు దాటిన తర్వాత బస్సు రెండు సార్లు కుదుపుకు గురైందన్నారు. ఈ సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు రోడ్డు ప్రక్కన ఉన్న పొలంలోకి బోల్తా పడిందన్నారు. తమకు ఏం జరిగిందో తెలిసే లోపే బస్సు కింద ఉన్నామని,



పడిపోవడంతో బస్సు పూర్తిగా తిరగబడటంతో ప్రయాణికులు చిక్కుకుపోయారు. బస్సు కింద బురదలో చిక్కుకుపోవడంతో గంటకు పైగా ప్రయాణికులు హాహాకారాలు చేశారు. స్థానికులు సమాచారం అందించడంతో శాసనసభ్యులు ప్రాణాలపై ఆశలు వదులుకున్నామని నాగార్జున తెలిపారు.

**ప్రజలు, మీడియా సహకారంతో ప్రాణనష్టం లేకుండా కాపాడాం : ఎస్పీ, ఎమ్మెల్యే**

రోడ్డు ప్రమాదంలో బస్సు బోల్తాపడినా





డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ కె.నాగేశ్వరరావులు వేగంగా స్పందించారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టారు. జేసిబిలను తీసుకొని వచ్చి బస్సును బయటకు తీశారు. బస్సులో ఇరుక్కుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీశారు. పోలీస్ అధికారులు ఎస్పీ ఆదేశాల మేరకు సహాయక చర్యలలో పాల్గొన్నారు. క్షతగాత్రులైన వారిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందించారు. అదే విధంగా స్వల్ప గాయాలైన వారికి ప్రాథమిక చికిత్స చేసి ప్రైవేట్ వాహనాల ద్వారా వారి స్వగ్రామాలకు తరలించారు. కాగా నాగార్జున అనే ప్రయాణికుడు మాట్లాడుతూ బస్సు డ్రైవర్ పూర్తిగా మద్యం సేవించి ఉన్నట్లు తెలిపారు. బస్సు హైదరాబాద్ నుండి బయల్దేరి పిడుగురాళ్ళకు చేరే సమయానికి నాలుగు సార్లు ఏ కారణం లేకుండా డ్రైవర్ ఆపాడన్నారు. నకరికల్లు వద్ద బస్సును ఆపి వైన్ షాపు వైపు వెళ్లాడని, ఈ విషయమై బస్సులోని క్లీనర్‌ను ప్రశ్నిస్తే తనకు తెలియదని చెప్పాడన్నారు. ప్రజలు, మీడియా సహకారంతోనే ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రయాణికులను కాపాడుకోగలిగామని ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షించిన వారు మీడియాతో మాట్లాడారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందన్నారు. సురక్షితంగా బస్సు కింద ఉన్న బురదలో ఉన్నవారిని బయటకు తీసుకువచ్చామన్నారు. తక్షణమే స్పందించడం కారణంగానే ప్రయాణికులకు మంచి జరిగిందన్నారు. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం గంటలోపే వైద్యశాలకు తరలించామన్నారు. వేగంగా వైద్యులను సిద్ధం చేసి చికిత్సను ప్రారంభించి ప్రాణాలను కాపాడామని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు హోంమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సంఘటనా వివరాలను తీసుకున్నారని తెలిపారు. ప్రమాదంలో వేగంగా స్పందించిన స్థానికులకు, మీడియాకు అభినందనలను ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు తెలిపారు.

## సోమవారం డయల్ యువర్ కమిషనర్ రద్దు : నగర కమిషనర్



**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్26,ప్రభాతవార్త :** ఈనెల 28న (సోమవారం) గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికకు ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగనున్నాయని, ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్) కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు అంశాన్నిగమనించి సహకరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగర పాలక సంస్థ కాల్ సెంటర్ 08632345103 పిర్యాదు చేయవచ్చునన్నారు.

## కూటమితోనే మత్స్యకారుల అభ్యున్నతి

### -మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభించిన మంత్రి అనగాని -రూ.25.34కోట్ల చెక్కులు పంపిణీ

**నిజాంపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** తెదెపా, కూటమి ప్రభుత్వాల వల్లే రాష్ట్రంలో మత్స్యకారుల అభ్యున్నతి జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మం త్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా





మొట్టమొదటిసారిగా రిలీఫ కం సేవింగ్స్ స్కీంను మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన ఘనత సిఎంచంద్ర బాబుదేనని ఆయన తెలిపారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు బియ్యం ఉచితంగా అందించారని ఆయన గుర్తు చేశారు. సముద్రంలోని చేపల, రొయ్యలు, మత్స్యసంపద పునరుత్పత్తి సమయమైనందున ఆ సమయంలో సముద్రంలో చేపలవేట నిషేదం విధించారని ఆయన తెలియజేశారు. మత్స్యసంపద పెరిగితేనే మత్స్యకారుల జీవనం సాఫీగా సాగుతుందన్నారు. సముద్రంలో చేపలవేట ప్రమాదకరమైన జీవన విధానమని ఆయన చెప్పారు. మత్స ్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో ఇచ్చే భృతిని రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచి అందిస్తున్నా మన్నారు. పెద్ద బోట్లకు 3వేల లీటర్లు, చిన్న ఇంజన్, ఫైబర్ పడవలకు 300 లీటర్ల డీజిల్ ఆయిల్‌ను సబ్సిడిపై అందిస్తున్నా మన్నారు. రొయ్యల చెరువులకు తక్కువరేటు రూ.1.50లకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో పెన్షన్లు , అన్నక్యాంటిన్లు, ఉద్యోగాల కల్పన నెరవేర్చామని త్వరలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ హామీలు నెరవేర్చనున్నామన్నారు. భవిష్యత్ తరాల కోసం సిఎం చంద్రబాబు రోజుకు 20 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 9 హార్బర్లు నిర్మాణ దశలో ఉన్నాయంటే 2014-19లో చంద్రబాబు చేసిన కృషి కారణంగానేనని ఆయన తెలియజేశారు. నిజాంపట్నంలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తపాలెంలో మందబైల పోరంబోకులో ఇళ్ళు నిర్మించుకున్నవారికి నివేశనస్థలాల పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని, స్థలం చూపిస్తే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేయిస్తానన్నారు. ఆర్థికంగా స్థిరపడినవారు పేదలను ఆదుకోవాలని అందుకోసమే పి4 పథకం ఏర్పాటు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ ఒకే కుటుంబలో ఇరువురు సముద్రంపై ఆధారపడి వేట చేస్తుంటారని వేట చేసే ఇద్దరికి భృతి ఇచ్చేలా చూడాలన్నారు. గ్రామస్థులు కొందరు గ్రామసమ స్యలను మంత్రి అనగాని దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ జె వెంకటమురళి మాట్లాడుతూ వేట నిషేదం పాటించాలని అప్పుడే సముద్రంలో మత్స్యసంపద పెరుగుతుందన్నారు. వేట సమయంలో మత్స్యకారులు ఎలాంటి తగాదాలకు పాల్పడవద్దన్నారు. గతంలో తాను ప్రకాశం జిల్లాలో పనిచేసిన సమయంలో అక్కడ మత్స్యకారులు తరచూ తగాదాలు పడేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. అనంతరం 12671 మంది మత్స్యకారులకు రూ.25.34 కోట్ల భృతిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జెడి నాయక్, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, సర్పంచ్ రవి, దండుప్రోలు వెంకటేశ్వం రావు, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, భూశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఎక్కడా చేత్తకుప్పలు కనబడటానికి వీలు లేదు : నగర కమిషనర్

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్26, ప్రభాతవార్త :** సోమవారం నాటికి గుంటూరు నగరంలో గుర్తించిన గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్ లో ప్రజలు చెత్త వేయకుండా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, దానికి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగాల వారు కో ఆర్డినేషన్ తో పనిచేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రాంతాలలో వర్కర్ల చేత నిఘా ఏర్పాటు చేసి, చెత్త వేసే వారికి అపరాధ రుసుం విధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. సోమవారం నాటికి గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేసింది లేనిది ప్రత్యేకంగా బృందాల చేత తనిఖీ చేయించుటయే కాక తాము కూడా ప్రత్యక్షంగా తనిఖీ చేస్తామన్నారు. బుధవారం నుండి సదరు ప్రాంతాలలో



ఐ.ఎ.యస్ ఎ.ఈ, యస్.ఐ లను ఆదేశించారు. శుక్రవారం నగరంలో గార్బేజ్ పాయింట్స్ లేకుండా చేయుటకు కౌన్సిల్ సమావేశ మందిరం నందు పి.హెచ్ మరియు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం నందు తొలుత శానిటరీ డివిజన్ల వారీగా వారి ప్రాంతాలలో ఉన్న గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్ని డివిజన్లలో 338 గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్ ఉన్నాయని, ఇక నుండి సదరు గార్బేజ్ పాయింట్స్‌లో ప్రజలు చెత్త వేయుటానికి వీలు లేదన్నారు. గార్బేజ్ పాయింట్స్ లో చెత్త వేయకుండా ఉండుటకు సదరు ప్రాంతాలలో ఇంజనీరింగ్ అధికారుల సహకారంతో గ్రీన్ మ్యాట్ లను ఏర్పాటు చేయాలని ప్రజారోగ్యాదికారులను ఆదేశించారు. గ్రీన్ మ్యాట్ లను ఏర్పాటు చేసిన అనంతరం సదరు ప్రాంతంలో చెత్త వేయరాదని బోర్డులను ఏర్పాటు చేయించాలన్నారు. అయినప్పటికీ ఎవరైనా చెత్త వేస్తుంటే సదరు చెత్త పడి ఉంటె సంబధిత శానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకొనుట జరుగుతుందని హెచ్చరించారు. నగరంలోని అనధికార చికెన్, మటన్ మరియు ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారని, అనధికారికంగా ఏర్పాటు చేసున్న చికెన్, మటన్ మరియు ఫిష్ మార్కెట్ల పై చర్యలు తీసుకోవాలని, సదరు షాప్ లను సీజ్ చేయుటయే కాక అపరాధ రుసుం కూడా విధించాలని ఆదేశించారు. అలాగే నైట్ శానిటేషన్ పక్కాగా జరగాలని ఈ రోజు నుండి నైట్ శానిటేషన్ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేయుట జరుతుందన్నారు. డివైడర్లు మరియు ఫుట్ పాత్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ప్రతి రోజు మధ్యాన్నం హాజరు తీసుకున్న అనంతరం ఇంటర్నల్ రోడ్లలోని సైడు కాలువలను విధిగా శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. సదరు సమావేశంలో యస్.ఈ నాగమల్లేస్వర రావు, సి.యం.హెచ్.ఓ డాక్టర్ అమృతం, యమ.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, ఈ.ఈ సుందరరామి రెడ్డి, వేటర్నరి అసిస్టెంట్ సర్జన్ వెంకటేశ్వర రావు, యస్.యస్ లు, ఏ.ఈ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నాగులేరు అపరిశుభ్రం!

### - పట్టించుకునే వారే కరవు - నీరు అందక ప్రజల అవస్థలు

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పవిత్రమైన నాగులేరు అపరిశుభ్రంగా మారింది. దక్షిణకాశిగా పిలువబడే నాగులేరు చెత్తాచెదారంతో నిండిపోయింది. జీవనది నుంచి సుమారు 24 గ్రామాలకు నీరు అందుతోంది. నీటిపారుదల లేక పాడిపశువులకు నీరు అందక ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని వివిధ వీధుల నుంచి వస్తున్న మురుగునీరు, వర్షా కాలంలో కురుస్తున్న వర్షపునీరు నాగులేరులోకి రావాల్సిందే. దీనికితోడు బస్టాండ్ సెంటర్లోని వ్యర్థాలు నాగు లేరులో వేయడం వల్ల అపరిశుభ్రంగా మారింది. నాగులేరు పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు నీరు చేరకపోవడం ఆ ప్రాంత గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాగులేరు పక్కనే మలమూత్రాల వల్ల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరారాధన ఉత్సవాల సమయంలో మాత్రమే నాగులేరు గురించి గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకుంటారు తప్ప మిగిలిన సమయాల్లో అటువైపు కూడా చూసిన దాఖలాలు కనబడలేదు. నాగులేరు పక్కనే పార్కు ఉన్నా అక్కడే అసాంఘిక కార్యకలాపాలు, మల విసర్జనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. నాగులేరులో పూడిక తీయించి వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





**వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం: పంచాయతీ ఈఓ కసిన్యానాయక్**

నాగులేరులో వ్యర్థాలు వేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ ఈఓ కసిన్యానాయక్ అన్నారు. నాగులేరులో వ్యర్థాలు తొలగించి బోర్డును ఏర్పాటు చేస్తామని, వ్యర్థాలు వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నాగులేరు పక్కన ఉన్నా పార్కు ఆధునికీకరణ చేయడానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. మలమూత్రాలకు వచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పార్కులో మొక్కలు నాటించి, సిబ్బందిని ఒకరిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**వినుకొండ,ఏప్రిల్26,ప్రభాతవార్త:** పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి



మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మకె ౨న, కూటమి నాయకులు పాల్గొన్నారు. స్తూపం సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి, చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్‌పై పాక్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. చేసిన పాపానికి పాకిసా ్థన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బీజేపీ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్26, ప్రభాతవార్త :** భారతదేశంలో అమాయకపు ప్రజలపై పాకిస్తాన్ ముష్కరులు సాగించిన దమనకాండకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదులు దాడులకు వ్యతిరేకంగా, చనిపోయిన వారి శాంతి కలగాలని కోరుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ చైర్మన్లు దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, టిడిపి మున్సిపల్ ఫోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలసి పోరాడుదాం, దేశం నుంచి ఉగ్రవాద భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిస్తున్నాను.విద్వేషాలు రెచ్చకొట్టి ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిపై భారత దేశం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.ఉగ్రవాద దాడులలో మృతి చెందిన వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుంది. మత విద్వేషాలు రెచ్చకొట్టి లబ్దిపొందాలని చూసే ఉగ్రవాదసంస్థలకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్రలు హెచ్చరించారు.

## కాజ గ్రామంలో నారా లోకేష్ సహకారంతో వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ తన సొంత నిధులతో సంజీవని ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథం ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం మంగళగిరి మండలం కాజ గ్రామంలోని లైబ్రరీ సెంటర్ వద్ద ఆరోగ్య రథం ఉంచి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో పలు సమస్యలతో బాధపడుతున్న 90 మందికి పైగా రోగులకు వైద్య బృందంచే పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. పలువురికి ఆరోగ్యం పట్ల సరియైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చికిత్స పొందిన వారు మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేస్తు, తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతినెలా ఆరోగ్యరథం ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలు హాస్పిటల్లో ఫీజులు కట్టలేని వారికి మంత్రి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మంగళగిరిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు, ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ నారా లోకేష్ రాష్ట్రంలో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ





కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, ఆర్ల నాగేశ్వరరావు, దొడ్డక వాసు, బివిఎల్ నారాయణ, గోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో అభివృద్ధోదయం

### -ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్26,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ రూపంలో అభివృద్ధోదయం కలుగుతోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే నసీర్ ప్రతి రోజూ ఉదయాన్నే వార్డు పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం ఐపీడీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, సాయికృష్ణ నగర్, బావాజీనగర్ ప్రాంతాల్లో మోటారు బైక్ పై పర్యటించారు. ఇప్పటి వరకు ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం కాలిబాటన ప్రతి వీధిలోనూ పర్యటిస్తూ.. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలవల పరిస్థితి, పారిశుద్ధం, మంచినీటి సరఫరా వంటి లోపాలపై ప్రజల నుంచే వివరాలు సేకరించారు. ఏ చిన్న సమస్య వచ్చినా... తాను 24/7 అందుబాటులో ఉంటారని, నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. సత్వరమే పరిష్కరించే సమస్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల నిధుల సహకారంతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు.



వీటితోపాటు పార్కులు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సూర్య శీను, మాజీ కార్పొరేటర్ గురవయ్య, , మల్లంపూడి శ్రీనివాస్, రాథం శెట్టి జగన్, పుట్ట గండి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల శ్రీనివాసరావు,గోగినేని హరి, కోటేశ్వరరావు, మస్తాన్ వలి,చెన్నూపాటి రాజశేఖర్ మీరావలి, సూరం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యులో నాట్య సమారోహ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఎఏన్‌యు లోమాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కోర్సులో భాగంగా కమ్యూనిటీ థియేటర్ అండ్ చిల్డ్రన్ థియేటర్ నాట్య సమరోహ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.ఇందులో రెండవ సంవత్సరం విద్యార్థి భోగి భిక్షారావు చెడు అలవాట్ల ప్రభావం అనే కమ్యూనిటీ ప్లే ద్వారా పిల్లలు ఎలా తప్పుడు మార్గాల్లో ఫోన్లు వాడుతున్నారో వివరించారు.మరో విద్యార్థి అమృత వర్షిణి ఏకపాత్రాభినయం (అల్లూరి సీతారామరాజు,యముడు పాత్రలతో ప్రధర్శన చేశారు.గుడివాడ లహరి విద్యార్థి చీమ చెప్పిన కథ,మహ్మద్ ఇంతియాజ్ విద్యార్థి ఐకమత్యమే బలం,ఎస్‌కె హసన్ క్రమశిక్షణ, వి.దినేష్ నేటి బాలలే రేపటి పౌరులు,కృష్ణతేజ పిఆర్‌పి ప్లాస్టిక్ ని తరిమి కొడదాం అనే చిల్డ్రన్స్ థియేటర్‌ప్లేలు వేయడం జరిగిందని విభాగాధిపతి డాక్టర్ ఎల్.వి.నాగ భూషణరావు తెలిపారు.

**కొరియర్ కవర్ పోయినది**

L&T కంపెనీ చెన్నై నుండి L&T కంపెనీ, మందడంకు పంపిన బ్యాంక్ గ్యారెంటీ పత్రాలు ఉన్న ట్రాకింగ్ నంబర్లు90152234 కలిగిన DTDC కొరియర్ కవర్ మందడం గ్రామంలో పోయినది.సదరు పార్శిల్ కవర్ ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు పంపగలరు లేదా 8555943058 నంబర్‌కు ఫోన్ చేయండి.

Prathipati Narasimha RaoC/o Sri Enterprises, Authorised DTDC Branch, Incharge - Mandadam Branch .

# దేశం గర్వపడేలా చేయాలి : పెమ్మసాని

-చెన్నైలో జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆర్డర్ కాపీలు అందజేసిన కేంద్ర సహాయ మంత్రి -యువతను ఉద్దేశించి రోజ్‌గార్ మేళా లక్ష్యాలపై వివరణ

**గుంటూరుతూర్పు,ఏప్రిల్26,ప్రభాతవార్త:** దేశ యువత ఇన్నోవేటివ్ ఆలోచనలతో,నీతి నిజాయితీతో దేశం గర్వపడేలా పనిచేయాలి. భారతదేశాన్ని అభ్యున్నతి దిశగా నడిపించడంలో





భాగంగా తమిళనాడు,భారతదేశ యువతను దేశా సేవల్లో భాగస్వాములను చేయడవే రోజ్‌గార్ మేళా ప్రధాన ఉద్దేశం అని గ్రామీణాభివృద్ధి ,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో భాగంగా సుమారు 51వేల మంది ఉద్యోగార్థులకు 47 వేర్వేరు ప్రాంతాల్లో బాజ్ ఆర్డర్ కాపీలను దేశ వ్యాప్తంగా అందజేయడం జరిగింది.ఆ కార్యక్రమానికి తమిళనాడు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తరపున పాల్గొన్న పెమ్మసాని చంద్రశేఖర్ భారత ఆదాయపన్ను శాఖ ఆధ్వర్యంలో చెన్నైలో శనివారం ఉదయం జరిగిన రోజ్‌గార్ మేళాలో పాల్గొని యువకులకు ఆర్డర్ కాపీలను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమేళా కేవలం ఉద్యోగ అవకాశాల కోసం మాత్రమే కాదు యువత సాధికారత, అభివద్ధి, సమద్ధ భారతదేవ నిర్మాణానికి నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు. గౌరవనీయ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ దార్శనిక నేతృత్వంలో భారతదేశం చారిత్రక మార్గంలో ముందుకు సాగుతోందని సబ్ కా సాథ్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ అనే నినాదం సమగ్ర అభివద్ధికి శ్రీకారం చుడుతోంది.స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా,డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు నేటి యువతకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు.నేడు దేశవ్యాప్తంగా 51వేల ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ జరుగుతున్నాయని, ఇప్పటి వరకు రోజ్‌గార్ మేళాల ద్వారా 10లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు.పీఎం ముద్ర యోజన,ఈజ్ ఆప్ డూయింగ్ బిజినెస్, పిఎల్ఐ స్కీముల ద్వారా తయారీ రంగం,స్టార్టప్ రంగాల్లో విస్తృత వృద్ధి నమోదవుతుందని, ముఖ్యంగా టెలికాం మంత్రిత్వ శాఖ ద్వారా 25వేల ఉద్యోగాలు,రూ.13వేల కోట్ల ఎగుమతులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భారతదేశ యువత కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలన్న ప్రధాని మోదీ చెబుతుంటారని,ఈ మేళా యువతకు సరికొత్త లక్ష్యాలను చేరుకోవడానికి ప్రేరణ కలిగిస్తుందని ఆయన అన్నారు. నమ్మకంతో ముందుకు సాగుతూ,మీతో పాటు దేశం కూడా గర్వపడేలా ముందుకు సాగాలని యువతను ఉద్దేశించి పెమ్మసాని తెలియజేశారు.

# రాయితీలు,యంత్ర పరికరాలు,ఎరువులు,విత్తనాలు రైతులకు సకాలంలో అందించండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్26,ప్రభాతవార్త:** రైతులకు సకాలంలో రాయితీలు, యంత్ర పరికరాలు, ఎరువులు, విత్తనాలు అందించాలని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖాధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు పూర్తిచేసిసేంద్రియ వ్యవసాయానికి అనువైన నేలలలో జీరో ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందే యాంత్రీకరణ పరికరాలు, వివిధరకాల పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్ల కోసం రైతులు అందించిన ధరఖాస్తులన్నీ వెంటనే క్లియర్ చేయాలని, అర్హత ఉన్న ప్రతి రైతుకు తాను కోరినవి అందేలా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు యంత్రసామాగ్రి, ఇతర పరికరాలు అందించినట్లు వ్యవసాయ సిబ్బంది ప్రత్తిపాటికి తెలిపారు. సిపిఐ కేంద్రాల ద్వారా జరిగే పత్తి కొనుగోళ్లు పంటపూర్తయ్యేవరకు కొనసాగేలా చూడాలని, ఏ ఒక్క రైతువద్ద ప్రత్తి నిల్వలు లేకుండా గిట్టుబాటు ధరకు కొనాలని ప్రత్తిపాటి



చెప్పారు. వాణిజ్య పంటలు వేసే రైతులు ఎక్కువ పెట్టుబడులతో నష్టపోతున్నారని, ఖర్చు తగ్గించేలా వారిని చైతన్య పరచాలని అన్నారు. మిరప, పొగాకు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యవసాయశాఖ ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని, రైతులకు నష్టం లేకుండా అన్ని చర్యలు చేపట్టాల్సిన భాధ్యత వ్యవసాయ సిబ్బందిపై ఉందని అన్నారు. వాణిజ్య పంటల సాగు గురించి రైతులను తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి అందించే పంటలవైపు మళ్లించాలన్నారు. ఈ క్రాప్ నమోదు సకాలంలో పూర్తిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సిబ్బంది తమ అనుభవం, పనితీరుతో అధిగమించాలన్నారు. సబ్సిడి విత్తనాలు, ఎరువులు తక్షణమే సిద్ధం చేసుకోవాలని, వర్షాలు మొదలయ్యాక రైతాంగానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలు ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించాలని, నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో ఉన్న సారవంతమైన భూములను అందుకు వినియోగించాలని ప్రత్తిపాటి వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. సమావేశంలో ముందుగా కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి రైతులకు ప్రభుత్వపరంగా అందిన సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, యంత్రసామాగ్రి, ఇతరత్రా సాయానికి సంబందించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, బిజెపి నాయకులు టి జయరామిరెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బందారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, గట్టినేని రమేష్, తుపాకుల అప్పారావు, ఏఓలు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఉచిత మజ్జిగ పంపిణీ

**నరసరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పట్టణంలోని ట్రాఫిక్ పోలీసులకు శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా లు హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ దాతల సహకారంతో పోలీసులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రస్తుత ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు వడదెబ్బకు గురి కాకుండా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వపరంగానూ పోలీసులకు తగిన సహాయాన్ని చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ. లోకనాథం, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.



## అమర్తపూడి మల్లేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటు :మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకుని కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. పట్టణంలోని 5వ వార్డులో ఆయన పర్యటించారు. పార్టీకి చెందిన అమర్తపూడి మల్లేశ్వరరావు కన్ను మూయడంతో ఆయన భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వెంట నాయకులు పోలు, విజయ్‌కుమార్, నాగేశ్వరరావు, సురేష్, రెహమాన్, సుభాని తదితరులు ఉన్నారు.



## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎన్ఈసి విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం కళాశాలలో ఎంపికైన విద్యార్థులను కార్యదర్శి మిట్టపల్లి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ధరణి, పార్థు, ఏడుకొండలు, విష్ణు, సురేష్, ఉదయ్‌కిరణ్‌లు సాఫ్ట్‌బాల్‌లో విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 23న నిర్వహించిన సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొని మంచి ప్రతిభతో జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. మే నెలలో 4-8 తేదీలలో నెల్లూరులో జరిగే పోటీలలో యూనివర్శిటీ జట్టు తరపున తమ విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తారని మిట్టపల్లి రమేష్ తెలిపారు. విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, పి.డి.కృష్ణారెడ్డి, ఆంజనేయులు, విజయ్‌కుమార్, వెంకట్రావు, లక్ష్మి, వజ్రం తదితరులు అభినందించారు.



## ఒప్పిచర్ల విద్యార్థిని పావనిచంద్రికకు రూ.లక్ష బహుమతి

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు




చెందిన అంగడి పావనిచంద్రిక 600 మార్కులకుగాను 598 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి ర్యాంకు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని పావని చంద్రికకు హైదరాబాదుకు చెందిన ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు రూ.లక్ష బహుమతిని అందజేశారు. సుమన్ టీవీ ఆధ్వర్యంలో ఆడిటర్ అప్పికట్ల శ్రీనివాస్ సీతారాం చొరవతో విద్యార్థిని బహుమతి అందుకుంది. విద్యార్థులు రానున్న రోజుల్లో ఇలాంటి విజయాలు అనేకం సాధించాలనే ఉద్దేశంతో ప్రోత్సాహక బహుమతి అందజేసినట్లు దొరరాజు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచితవిద్య కోసం దరఖాస్తు చేసుకోండి : ఎంఈఓ

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టం 2009పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి టి.రవికుమార్ అన్నారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)సి పై అవగాహన కల్పించారు. కారంపూడి పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అయిదు సంవత్సరాల వయసు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 28 నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ లేదా మీసేవ కేంద్రాల్లో, విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



లాటరీ విధానంలో ఎంపిక జరుగుతుందన్నారు. మొదటి విడత ఫలితాలు మే 24న, రెండో విడత ఫలితాలు జూన్ 6వ తేదీన విడుదలవుతాయన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేదలకు ఉచిత విద్య అందించడం ఈ చట్టం ఉద్దేశం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్ష 20 వేలు, పట్టణ ప్రాంతంలో 1,44,000 ఆదాయం ఉన్నవారు అర్హులని తెలిపారు. చిరునామా ధ్రువీకరణకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు తదితర గుర్తింపు కార్డులు జత చేయాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## 28న శ్రీ విఘ్నేశ్వరస్వామి 26వ వార్షికోత్సవం

**పెదకూరపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరులో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి ఆలయ 26వ వార్షికోత్సవం ఏప్రిల్ 28న సోమవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ తెలియజేసింది. సోమవారం ఉదయం ప్రాత: కాలంలో తోరణపాకు మహోత్సవం, 8 గంటలకు పంచామృత అభిషేకం, విశేష అలంకరణ, విశేష పూజలు జరుగుతాయన్నారు. 9 గంటలకు లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి, మహానివేదన, మహాహారతి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. 11 గంటల నుండి అన్న ప్రసాద వియోగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మద్దిరాల

**పెదకూరపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమం - అభివృద్ధి సిఎం చంద్రన్నతోనే సాధ్యమన్నారు. ఇది మరొకసారి రుజువైందన్నారు. ఆలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు నెలవారీ భృతిని రూ.25 వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 44, 6-ఏ కేటగిరి కింద దేవాలయాలలోని కేశఖండనలో పని చేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీ చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సోదర, సోదరీమణుల తరపున మద్దిరాల గంగాధర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు.

## హోటల్స్,లాడ్జిలను తనిఖీ చేసిన సిఐ

**తాడేపల్లి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోటల్స్,లాడ్జిలను తాడేపల్లి సిఐ



కళ్యాణ్‌రాజు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిఐ కళ్యాణ్ రాజు తాడేపల్లి లోని పలు ప్రాంతాల్లో ఉన్న లాడ్జిలు,హోటల్స్ లను తనిఖీ చేశారు.లాడ్జిలు,హోటల్ సిబ్బందితో మాట్లాడి వచ్చేపోయే వారి వివరాలను,రిజిస్టర్లు చూసి తెలుసుకున్నారు.లాడ్జి రూమ్స్‌లో ఉన్న వ్యక్తులతో మాట్లాడి ఎక్కడినుంచి వచ్చారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.భద్రతా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహస్తున్నట్లు సిఐ కళ్యాణ్ రాజు తెలియజేశారు.

## మత్తు పదార్థాలు హానికరం

**పెదకూరపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు హానికరమని ఎక్సైజ్ సి.ఐ. శ్రీనివాసులు అన్నారు. శనివారం మద్యపానం వలన కలిగే నష్టాలపై చైతన్యం కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వాల్ పోస్టర్లను ప్రదర్శించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. డీఅడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు పదార్థాలకు బానిసలైనవారిని బాగు చేసుకోవచ్చన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల



మేరకు స్థానిక కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. పీర్‌హుస్సేన్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, శ్రీనివాసరావు, హనుమంతు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**పెదనందిపాడు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) :** వేసవి శిక్షణా శిబిరం ద్వారా విద్యార్థులు స్నేహ భావాన్ని పెంపొందించుకోవాలని పి.ఎ.ఎస్.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య కోరారు.శనివారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో పిల్లలకోసం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. వీర రాఘవయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వేసవి శిక్షణ లో విద్యార్థుల్లో క్రమశిక్షణ ,మంచి అలవాట్లు అలవడుతాయని అన్నారు.మానసిక ఉల్లాసం పొందడంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఎన్నో తెలియని విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు.ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసిన తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులను అభినందించారు. ఎస్.టి.యు.నాయకులు గేరా మోహనరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరం పిల్లలకు బహు విధాలుగా ఉపయోగపడుతుందని అన్నారు.పాటలు,పద్యాలు, ఆటలు, పెయింటింగ్, బొమ్మలు వేయడం లాంటివి చిన్నారులు నేర్చుకోవాలని అన్నారు.నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని,ఈ వేసవి శిక్షణా శిబిరం కులమతాలకు భిన్నంగా స్నేహభావాన్ని పిల్లల మధ్య పెంపొందించడానికి ఉపకరిస్తుందని అన్నారు.పెన్సనర్ సంఘం సీనియర్ నాయకులు గారపాటి రమేష్ మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరం ద్వారా పిల్లలు దురలవాట్లకు దూరమై తమ భవిష్యత్తు ని తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇలాంటి శిబిరాలకు పంపాలని అన్నారు.పిల్లలలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు వేసవి శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ గత ఏడాది ఈ వేసవి శిక్షణా శిబిరం లో 60 మంది పిల్లలు పాల్గొన్నారని తెలిపారు.ఈ శిక్షణ లో మ్యాజిక్, సైన్స్ ప్రయోగాలు, బొమ్మలు తయారు చేయడం, బొమ్మలు వేయడం, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీషు, లెక్కలలో మెలుకవలు, ఆటలు, పాటలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు జంపని రామారావు , షేక్ షమి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం ఉగ్రదాడి ముష్కరలను కఠినంగా శిక్షించాలి

**పెదనందిపాడు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** పహల్గాం లో ఉగ్రదాడికి పాల్పడి భారతీయులను బలిగొన్న తీవ్రవాదులను పట్టి కఠినంగా శిక్షించాలని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు.శనివారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో పెహల్గాం మృతులకు క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పహల్గాం లో భారత పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్పులకు తెగబడడం చాలా దుర్మార్గమని, వారికి కఠినంగా శిక్ష విధించాలని అన్నారు. స్థానిక పి.ఎ.ఎస్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.గుర్రం వీరరాఘవయ్య మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదుల కాల్పుల్లో 28 మంది భారతీయులను బలితీసుకోవడాన్ని ప్రతి భారతీయుడు ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.హిందువులు ముస్లింలు భారత దేశం లో అన్నదమ్ములులా కలసి మెలసి జీవిస్తున్నారని అన్నారు.అలాంటి పరిస్థితులు పాకిస్తాన్ లో లేవన్నారు. తీవ్రవాదాన్ని పెంచి పోసిస్తున్న పాకిస్తాన్ చర్యలను తీవ్రంగా ఖండించారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్.టి.యు.నాయకులు గేరా మోహనరావు, పెన్షనర్ సీనియర్ నాయకులు గారపాటి రమేష్ తదితరులుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్ షమి, మర్రి లక్ష్మి, జంపని రామారావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సోమేశ్వరాలయంలో మాస శివరాత్రి పూజలు

**పెదనందిపాడు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** పెదనందిపాడు లోని బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయములో శనివారం మాసశివరాత్రి సందర్భంగా. భక్త సమాజం సహకారంతో.ఆలయ ప్రధాన అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో రావిపూడి వెంకట కిషోర్ వెంకట నాగ శిరీష. చీమకుర్తి ప్రసాద్ బాబు వెంకటవాణి. గోప్ప ఆదినారాయణ శ్రీ లక్ష్మి దంపతులిచే శ్రీ సోమేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం .లలితా సహస్రనామ పారాయణం .కుంకుమ అర్చన .పరివార దేవతల అర్చనలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చీమకుర్తి నాగేశ్వరావు గుర్తింపుగా భార్య లక్ష్మి కళావతి కుమారులు వెంకట సురేష్ .ప్రసాద్ బాబుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలు నడిపేవారిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్26,ప్రభాతవార్త :** కార్పోరేట్, ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలు నడిపేవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ జుబేర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ ఏప్రిల్ 23న రాష్ట్ర ప్రభుత్వం కాలేజిలకు సెలవులు ప్రకటించింది. కాని కొన్ని ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను నడుపుతూ ఎంతో మంది విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పుడే సిలబస్ ప్రారంభిస్తామని, మీరు గాని రాకపోతే మళ్ళీ సిలబస్ భోధించమని కావున మార్కులు తగ్గుతాయని విద్యార్థులపై వత్తిడి చేస్తున్నారు. ఇలాంటి ప్రైవేటు, కార్పోరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, నగర కార్యదర్శి యశ్వంత్, నగర ఉపాధ్యక్షులు సౌమ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.




## సత్రశాలలో కృష్ణవేణి విగ్రహ ప్రతిష్టాపనకు సన్నాహాలు

**రెంటచింతల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పవిత్ర దర్శనానికి ఈ క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ప్రధాన కృష్ణానది సమీప చెంతనున్న ప్రముఖ శైవక్షేత్రం ఆకర్షణగా కృష్ణవేణి విగ్రహం ఏర్పాటు






సత్రశాలలో కృష్ణ వేణి విగ్రహం ప్రతిష్టాపనకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతిష్టాపనకు అనువైన స్థలం పరిశీలించేందుకు గుంటూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీనివాస్ శనివారం సత్రశాలకు వచ్చారు. మహాశివరాత్రి, పుష్కరాలకు విరివిగా మల్లికార్జున చేయనున్నారు. భక్తులను ఆకట్టుకునే సహజత్వంతో కృష్ణవేణి విగ్రహం ఉట్టిపడనుండటంతో సత్రశాల క్షేత్రం శోభాయమానంగా ప్రకాశించనుంది. క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు కృష్ణవేణి విగ్రహం తిలకించి ఆధ్యాత్మిక పరవశం చెందనున్నారు. విగ్రహం స్థల పరిశీలనలో ఆయన వెంట జిల్లా ఏఈ జయప్రకాష్, మణికంఠ, ఈఓ రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగల ఆర్థిక ఎదుగుదలకు స్వయం ఉపాధి పథకాలను అమలుచేయాలి

-మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీదేవికి వినతి పత్రంఅందజేత

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** మాదిగల ఆర్థిక సామాజిక,సాంఘీక ఎదుగుదలకు అవసరమైన స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలని కోరుతూ స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ఆధ్వర్యంలో గుంటూరుపల్నాడు ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మక్కెన ప్రభాకర్ మాదిగ ఏపి మాదిగ కార్పొరేషన్ చైర మ్మన్ ఉండవల్లి శ్రీదేవిని కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ కారొ ్పరేషన్ ఇటీవల విడుదల చేసిన స్వయం ఉపాధి పథాకల అంశాలను నాయకులు చైర్మన్ దృష్టికి తెచ్చారు.మాదిగలపై దయవుంచి ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథాకల్లో ఉన్న తప్పులను సరిచేసి మాదిగల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడే పథకాలను పొందుపరచాలని ఆమెను కోరారు.ఆన్‌లైన్ దరఖాస్తు గడువు మేనెల చివరి వరకు పొడిగించాలని కోరారు.స్వయం ఉపాధి పథకాలను మాదిగలు పొందడానికి ఇతర కార్పొరేషన్లు ఆయా అభ్యర్థుల వయస్సు 60ఏళ్ళు ఉంటే ఎస్సీ కార్పొరేషన్ 50సంవత్సరాలు పెట్టిందని,వయో పరిమితిని ఎస్సీలకు పెంచాలని చైర్మన్ దృష్టికి తెచ్చారు.లబ్ధిదారుల వాట ఐదు శాతం నిబంధన తొలగించాలని కోరారు.అర్హులైన వారికి ఆయా పథకాలు అందుబాటులోనికి రావాలంటే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి త్వరగా లబ్ధిదారునికి చేరాలన్నారు.కొన్ని పథకాలకు విద్యార్హతలు తొలగించాలని,ఎస్సీలకు తెలిసిన పనులు చేసుకుని జీవనం కొనసాగించే పథకాలను ప్రవేశపెట్టి నిరక్షరాస్యుల జీవనోపాధికి బాటలు వేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ నాయకులు ఆయా అంశాలను చైర్మన్ శ్రీదేవి దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకొచ్చారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి,భారత దేశాన్నే కాకుండా యావత్ ప్రపంచ దేశాల ప్రజలను సైతం కలచివేసిన తీవ్ర విషాధ ఘటన అని ఆర్‌విఆర్ జేసి



ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని,ప్రిన్సిపాల్ లు తమ విచారం వ్యక్తంచేశారు.పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ,స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో,కళాశాల సిబ్బంది,విద్యార్థులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ అర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంధ్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,కళాశాల వివిధ శాఖల విభాగాదిపతులు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల ఎన్‌సిసి బాలుర,బాలికల విభాగాల అధికారులు,క్యాడెట్స్,ఎన్ఎస్ఎస్ విభాగాల కో-ఆర్డినేటర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సయ్యద్ షబానాకు పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** బయో టెక్నాలజీ విభాగంలో సయ్యద్ షబానాకి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు.షబానా భారతదేశంలోని బంగాళాఖాతానికి చెందిన మంగినపూడి తీర ప్రాంతం నుంచి సేకరించిన కొన్ని సముద్ర శిలీంద్రాలు అనుస్థాయిలో లక్షణాలు విశ్లేషించడం అక్రిమోనియం పర్సిన్సం ఎస్ఎస్ 6 మరియు టెలరోమైసిస్ ట్రాటెన్సిస్ ఎస్ఎస్ 10 అనే శిలీంద్రాల నుండి ఉత్పత్తి కాబడే అంతర్గతంగా క్రియాశీల ద్వితీయ జీవక్రియ పదార్థాలను అధ్యాయనం అనే అంశంపై పరిశోధన చేశారు.

## మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్26,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ప్రారంభించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల తీవ్రత పెరిగిన దృష్ట్యా దాహార్తితో అల్లాడిపోతున్న బాటసారుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, బిజెపి నాయకులు టి జయరామిరెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు,కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ అర్వపల్లి సురేష్‌కుమార్ కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, కోశాధికారి రాజీవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు, కె సుబ్బారావు, మద్ది అప్పారావు, అమరా రమాదేవి, 21వ వార్డు కౌన్సిలర్ కనమర్లపూడి లక్ష్మీతిరుమల, అమరా మణికుమార్, కనమర్లపూడి రమేష్, నారాయణమూర్తి, పొట్టి శివానందం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఎం వర్శిటీ ప్రొవైస్ ఛాన్సలర్ గా డాక్టర్ సతీష్ కుమార్

**మంగళగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ;** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నూతన ప్రొవైస్ ఛాన్సలర్ గా ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సిక్కిం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ఉన్న సతీష్ కుమార్ కు యూనివర్సిటీ యాజమాన్యం ఇటీవలనే ఏపీ ఎస్ఆర్ఎం బాధ్యతలను అప్పగించింది. ఆంధ్రా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన డాక్టర్ సతీష్ కుమార్ పంజాబి యూనివర్సిటీలో పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ఆ తరువాత కెనడా మెక్ గిల్ యూనివర్సిటీలో మేనేజ్మెంట్ మాస్టర్స్ పూర్తి చేసి 2007లో ఎస్ఆర్ఎం గ్రూప్ లో ఉన్న స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బోధన, పరిశోధన, పరిపాలనా పరమైన అంశాలలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న ఆయన అంచలంచెలుగా ఉన్నత స్థానాలను చేరుకున్నారు. 2015లో సిక్కిం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్గా విధులను చేపట్టిన డాక్టర్ సతీష్ కుమార్ అనతికాలంలోనే వైస్ ఛాన్సలర్ గా పదోన్నతి పొందారు. విజయవంతమైన అడ్మినిస్ట్రేటర్గానూ, విద్యావేత్తగా గుర్తింపు కలిగిన డాక్టర్ సతీష్ కుమార్ ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాననీ, ఉద్యోగులు, ప్రొఫెసర్లు సమన్వయంతో సంపూర్ణ సహకారం అందించాలని కోరారు



## విఆర్ఏ పై దాడికి నిరసన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లాలో విఆర్ఏ పెంచలయ్య పై జరిగిన దాడిని పల్నాడు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం తీవ్రంగా ఖండించింది. స్థానిక కార్యాలయంలో



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జిల్లా నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ విధి నిర్వహణలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలన్నారు. రీ సర్వే పేరుతో దూర ప్రాంతాలకు డ్యూటీలు వేయడం సరికాదన్నారు. ఖాళీగా ఉన్న వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్.బందగిసాహెబ్, మల్లేశ్వరి, రవి, ముస్తఫా, సుందరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ఇద్దరికీ గిన్నిస్ బుక్ రికార్డ్

**బాపట్ల,ఏప్రిల్26,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా బాపట్ల లోని ప్యాడిసన్ పేటలోని ఒకే కుటుంబానికి చెందిన మాసిపోగు జోషి బాబు భార్య మాసిపోగు అర్చన,కుమారుడు మాసిపోగు చరణ్‌లు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం




సంపాదించారు. చరణ్‌కు సంగీతంపై ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు హలీల్ మ్యూజికల్ వారు నిర్వహించే ఉచిత సంగీత శిక్షణ కార్యక్రమంలో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ ద్వారా స్వరాలు మరియు కీబోర్డ్ వాయిద్యంపై నైపుణ్యం సంపాదించారు. డిసెంబర్ 1, 2024న నిర్వహించిన ప్రపంచ స్థాయి సంగీత కార్యక్రమంలో, 18 దేశాల నుండి మొత్తం 1090 మంది విద్యార్థులు ఆన్లైన్ ద్వారా కీబోర్డ్ పై సరళి స్వరాలు వాయించగా, 1046 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ప్రపంచ గిన్నిస్ బుక్ అధికారులు గిన్నిస్ ప్రపంచ రికార్డ్‌గా గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాసిపోగు చరణ్,అర్చన్‌లు కూడా పాల్గొని, స్వతంత్రంగా అద్భుత ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించారు. 25 ఏప్రిల్ , 2025 , విజయవాడ లోని మెట్రోపోలిటన్ మిషన్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఈ రికార్డ్ సర్టిఫికెట్‌ను గిన్నిస్ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. మాసిపోగు చరణ్ జోష్ హోలీ క్రాస్ స్కూల్ నందు 5 క్లాస్ చదువుతున్నాడు. ఈ సందర్భంగా మాసిపోగు చరణ్ జోష్ ని స్కూల్ యాజమాన్యం, సంగీత బోధకులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ గుర్తింపు స్థానిక ప్రాంతానికి కూడా ఎంతో ఘనతని, గౌరవాన్ని తీసుకువచ్చిందని వారు తెలిపారు.

## ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో అంతర్జాతీయ వాణిజ్యానికి ఊతం

### -ఏపి ఎంఎస్ఎంఈ డిసి ఛైర్మన్ తమ్మిరెడ్డి

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సూక్ష్మ చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు



అంతర్జాతీయ వాణిజ్యానికి ద్వారాలు తెరిచిందని ఏపి ఎంఎస్ఎంఈ డిసి ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. రివర్స్ బయ్యర్స్ , సెల్లర్స్ మీట్ ముగింపు సమావేశం జరిగింది. సమ్మిట్‌లో విదేశీ కొనుగోలు దార్లతో శివశంకర్ మమేకమైయ్యారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతీయ ఉత్పత్తులు ప్రపంచ దేశాల్లో నాణ్యతకు పేరుగాంచాయన్నారు. విదేశీ బయ్యర్లతో కొత్తగా 52ఎంఓయులు కుదరడం తార్కాణంగా నిలుస్తుందని స్పష్టంచేశారు. జరిగిన 52 ఒప్పందాల్లో 40శాతం మంది కొత్త ఇండ స్ట్రియలిస్టులుండడం శుభపరిణామ మన్నారు. దేశీయ అమ్మకందార్లు, విదేశీ కొనుగోలుదార్లకు ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి ఎంఎస్ఎంఈ ఒన్ పేరుతో వెబ్‌సైట్ త్వరలో అందుబాటులోనికి రానుందన్నారు. కార్యక్రమం లో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఈఓ) సదరన్ రీజియన్ డైరెక్టర్ జనరల్ డైరెక్టర్ ఉన్ని కృష్ణన్,ఏపి ఎంఎస్ఎంఈ డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుర్రాల సుదర్శన్‌బాబు,ఎఫ్ఐఈవో ఏడి రఘునాథ్ బాబు,దేశీయ అమ్మకం దార్లు,వివిధ దేశాలకు చెందిన కొనుగోలుదార్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు 30మంది ఎంపిక

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** వర్సిటీలోని వాణిజ్య విభాగంలో జరిగిన కాంపస్ ఇంటర్వ్యూల్లో 30మంది ఉద్యోగాలు పొంది నట్లు విభాగాధిపతి ఆచార్య ఆర్.శివరామ్ ప్రసాద్ తెలిపారు. హెచ్‌డిబి ఫైనాన్షియల్, కోకో కోలా కంపెనీలు ఈ ప్రాంగణ ఎంపికలను నిర్వహించాయి. ఈ ఇంటర్వ్యూల్లో ఎంబిఏ, ఎంకామ్, ఎంబిఏ ఇంటరే ్నషనల్ బిజినెస్ స్టడీస్ విద్యార్థులు 90మంది పాల్గొన్నారు. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సంస్థలు23మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. అలాగే కోకో కోలా కంపెనీలో 7గురు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను శివరామ్‌ప్రసాద్ అభినందించారు. మేనేజర్ చైతన్య మాట్లాడుతూ సేల్స్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# గుంటూరు జిల్లాలో పోలీసు భద్రతా బలగాల విస్తృత తనిఖీలు

**గుంటూరుతూర్పు,ఏప్రిల్26,ప్రభాతవార్త :** ఇటీవల జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో తీవ్రవాదులు అమాయకుల మీద జరిపిన కాల్పుల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతట భద్రతా బలగాలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టాలని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులకు పలు చోట్ల విస్తృత తనిఖీలు నిర్వహించాలని గుంటూరు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6గంటల వరకు బస్టాండ్లు, ఆటో స్టాండ్లు, మార్కెట్లు, జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలువురిని తనిఖీ చేసి సాంకేతిక పరికరాల ద్వారా అనుమానితుల వేలిముద్రలు పరిశీలించారు. ఎవరైనా అనుమానితులు,నిందితుల జాడ తెలుసుకోవడం కోసం బస్టాండ్లు రైల్వే స్టేషన్లు ఇతర జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానితులు/ పాత నేరస్తులు/ కొత్త వ్యక్తులు / ప్రదేశాలకు పరిస్థితులకు సంబంధం లేని వ్యక్తులు ఎవరైన ఉంటే వారు అక్కడ ఎందుకు ఉన్నారు...?, ఎక్కడ నుండి వచ్చారు...? ఎక్కడికి వెళ్తున్నారు..?, ఏ పని కోసం వెళ్తున్నారు...?, ఎవర్ని కలవడానికి వెళ్తున్నారు...?, ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు..? వంటి పలు కోణాల్లో విచారిస్తూ తనిఖీలు నిర్వహించినారు.



లాడ్జిలు,హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు... జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు హోటళ్లు, లాడ్జీలు, డార్మెట్రీలు వంటి అతిధ్య గృహాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమానితులు/ కొత్త వ్యక్తులు ఎవరైన ఉన్నారా...?, వారి వివరాలు ఏమిటి..?, వారు ఏ పని మీద వచ్చారు...?, సరైన వ్యక్తిగత ధ్రువపత్రాలను కలిగి ఉన్నారా...?, ఎన్ని రోజుల నుండి ఉంటున్నారు..?, వారి కదలికలు ఏ విధంగా ఉన్నాయి...?, ఎవరెవరిని కలుస్తున్నారు ...? వంటి పలు అంశాలను పరిశీలించి అనుమానితుల వేలిముద్రలు సాంకేతిక పరికరాల సహాయంతో ప్రశ్నిస్తున్నారు పరీక్షిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు... జిల్లా వ్యాప్తంగా పలు ప్రధాన కూడళ్లు, అంతర్ జిల్లా చెక్ పోస్టులు, ఇతర జిల్లాల నుండి జిల్లాలోకి వచ్చే వెళ్ళే మార్గాలలో విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అనుమానిత వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి వాహన రిజిస్ట్రేషన్ నంబర్, పేరు, చాసిస్ నంబర్ అన్ని సరిగా ఉన్నాయా...?, ఒక వాహనానికి వేరే వాహనం నెంబర్ తగిలించరా...?, ఎక్కడనుండి వస్తున్నారు...?, ఎక్కడికి వెళ్తున్నారు...?, ఎందుకు వెళ్తున్నారు...?, ఏం రవాణా చేస్తున్నారు...?, సరకు వివరాలు సరిగా ఉన్నాయా..?వంటి పలు అంశాలకు సంబంధించి ఆరా తీస్తున్నారు. అనుమానిత వాహనాలను పోలీస్ సాఫ్ట్వేర్ పరికరాల ద్వారా వాటి వివరాలు పరిశీలించి, పంపించడం జరిగింది. ఈ విధంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేస్తూ పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అనుమానితులను పరిశీలించడం జరిగింది. ప్రజలు కూడా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా/ కొత్తగా కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ, 112 నంబర్ ద్వారా పోలీస్ కంట్రోల్ వారికి గానీ సమాచారం అందించాలని సూచించారు.





## ఘనంగా ముగిసిన ఒంగోలు జాతి ఎడ్ల పందేలు

**వినుకొండ,ఏప్రిల్26,ప్రభాతవార్త:** మదమంచిపాడు వీరాంజనేయస్వామి తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పందేలు ఘనంగా ముగిశాయి. ఏడు రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు , ప్రజలకు ఎటువంటి



ఇబ్బందులు లేకుండా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు రాష్ట్ర మం త్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాకోవాల్సి బాధ్యత ప్రతి ఒక రైపై ఉందని పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ మకె ్కన వెంకటరావు, ప్రెసిడెంట్ అనుమల సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మాదాల చిరంజీవి, కు ంట కోటిరెడ్డి, రోద్దా నాగిరెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,ఏప్రిల్26,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష ్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను జీ.వీకి స్వీకరించారు. జీ.వీ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌కు వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని తెలిపారు. వైకాపా అరాచక పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా నాశమైందని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేయడం జరిగిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమం దిశగా పరిపాలన చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్ తదితరులు పాల్గొన్నారు.



## బర్లీపొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఏప్రిల్26,ప్రభాతవార్త: బర్లీ పొగాకు రైతుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని పొగాకు కొనుగోలుకు ఉన్న అడ్డంకులు, ఇతర అంశాలపై ప్రభుత్వం సంబందిత అధికారులు, విభాగాలతో సంప్రదింపులు జరుపుతుందని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ప్రత్తిపాటి నివాసంలో వ్యవసాయ రైతు సంఘాల నాయకులు బర్లీ పొగాకు రైతుల ఇబ్బందులను తెలియచేస్తూ వాటిని పరిష్కరించాలని కోరుతూ ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు కంపెనీలు రైతులను నమ్మించి మోసగించాయని, వాటి పనితీరుపై కూడా ప్రభుత్వానికి పిర్యాదు చేశానని అన్నారు. బర్లీ పొగాకు రైతుల సమస్యలపై వ్యవసాయశాఖమంత్రితో,ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి చెప్పారు. రైతులు, వ్యవసాయసంఘాల నేతలు, రాజకీయపార్టీలు ఒక కమిటీగా ఏర్పడి సమస్య తీవ్రతను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళదామని ప్రత్తిపాటి వారికి సూచించారు. వినతిపత్రం అందించినవారిలో నల్లమడ రైతు సంఘం నాయకుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, సిపిఐ, సిపియం, నాయకులు తాళ్లూరి బాబూరావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితర రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పోలీసులను ఆశ్రయించిన దివ్యాంగులు

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేట గ్రామీణ పోలీసులను దివ్యాంగురాలు ఫర్హానా శనివారం ఆశ్రయించారు. తన ఫిర్యాదులో తన తండ్రి వేధిస్తున్నారని తెలియజేశారు. చిన్నతనంలోనే ప్రమాదంలో కాలు కోల్పోయానని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ పోస్టల్‌శాఖలో ఉద్యోగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఆర్‌కెటి కాలనీకి చెందిన తమ కుటుంబం తనకు ఉద్యోగం రావడంతో పిడుగురాళ్లకు మారడం జరిగిందన్నారు. ఇటీవల జీవిత భీమా సంస్థ ప్రమాదానికి సంబంధించి నష్ట పరిహారాన్ని రూ.12 లక్షలను అకౌంట్‌కు జమ చేశారన్నారు. తండ్రి కరిముల్లా తన జీతంతో పాటు ఆ డబ్బులను కాజేసేందుకు ప్రతి రోజూ తనపై వేధింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. పెళ్లి చేస్తే జీతం పోతుందని తనను కొడుతున్నాడని తెలిపారు. నరసరావుపేట ఎస్.ఐ. చల్లా కిషోర్ తనకు రక్షణ కల్పించారని, కృత్రిమ కాళ్ళు, మూడు చక్రాల వాహనం ఇప్పించి ఆదుకున్నారని బాధితురాలు ఫర్హానా తెలిపారు.



## విద్యార్థిని సమీరాను అభినందించిన ఎమ్మార్వో

**మాచర్లటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 596 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకులో నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థిని సమీరా ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యలో కూడా రాణించి మంచి పేరు సాధించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థిని సమీరాను పుష్పగుచ్ఛంతో అభినందించారు.



మాచర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సమీరాను తహశీల్దారు బి.కిరణ్‌కుమార్ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా కార్యక్రమంలో ఎంఈఓ అల్లి సురేష్, ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్వో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆయేషా సుల్తానా, విద్యార్థిని తల్లిదండ్రుల షేక్ జాన్, ఆబిదా తదితరులు పాల్గొన్నారు.

# 5000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్

**బాపట్ల,ఏప్రిల్26,ప్రభాతవార్త:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తున్నా మని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వేకువ జాము నుండి ఉదయం 8 గంటల వరకు చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లలో కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించారు. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల 1 టౌన్, 2 టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదరమెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 33 అనుమానిత ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా తయారీకి భూమి లోపల గుంతలు తీసి డ్రమ్ములలో నిల్వ ఉంచిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో వేమూరు, చుండూరు, రేపల్లె టౌన్, రూరల్ సిఐలు, భట్టిప్రోలు, చుండూరు, నిజాంపట్నం, చోడాయపాలెం ఎస్ఐ లు సబ్ డివిజన్ పరిధిలోని 72 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత 32 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో, నేరస్తులు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, నేరాలలో ఉపయోగించిన వాహనాలను, దొంగిలించబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించడం జరిగిందన్నారు. చెడునడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, నాటు సారా తయారీ చేసినా, కలిగి ఉన్న గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారులు ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాన్ని అనుమానిత వాహనాలుగా పరిగణించి వాటిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా నాటు సారా తయారి విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ లేదా డయల్ 112,100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.



## విజయవంతంగా ముగిసిన డేటా సైన్స్ వర్క్‌షాప్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న సదస్సు తో శనివారం తో ముగిసింది. మొదటి సెషన్ లో ప్రధాన అతిధిగా పాల్గొన్న ఆచార్య ఆలి హుస్సేన్ డేటా సైన్స్ ప్రక్రియ మరియు డేటా కన్వర ్షన్ పై సవివరమైన ఉపన్యాసం అందించారు. డేటా సేకరణ నుంచి విశ్లేషణ వరకు జరిగే దశలను స్పష్టంగా వివరించడమే కాక, డేటా ప్రాసెసింగ్ లో కన్వర్షన్ యొక్క కీలకపాత్రను కూడా వివరించారు. రెండో సెషన్‌లో ప్రముఖ ట్రైనర్ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, జనరేటివ్ ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగంలో నూతనంగా అభివృద్ధి చెందిన సాంకేతికతలపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. డేటా సైన్స్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ రెండు సెషన్లు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించ డంలో కేరీర్ దిశగా మార్గదర్శనాన్ని అందించడంలో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ గోపికృష్ణ, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వి.బాలాజి, ట్రెజరర్ పి.యుగంధర్ రెడ్డి, సిఎస్ఈ అండ్ ఏఐఎంఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.సతీష్‌కుమార్, డిఎస్ అండ్ సివై కోఆర్డినేటర్ డాక్టర్ కె .చైతన్య, అధ్యాపకులు కె.పృధ్వీరాజ్, స్వప్న, ఇతర విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జల వనరుల కింద పంట కాల్వల పునరుద్ధరణ పనులు వేగవంతంగా చేపట్టాలి : బాపట్లజిల్లా కలెక్టరు

**బాపట్ల,ఏప్రిల్26,ప్రభాతవార్త:** జల వనరుల కింద పంట కాల్వల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టాలని సంబంధిత



అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. డి ఆర్ సి లో ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానల్, నల్లమడ కాల్వల అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని రైతుల శ్రేయస్సు కొరకు ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు నాలుగు ఎకరాల స్థలం భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే రూ.15 కోట్ల నిధులు మంజూరు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపిన విషయాలపై సమీక్షించారు. మైనర్ కాల్వలపై 119 మరమ్మతు పనులకు రూ.10.68 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం అవన్నీ టెండర్ దశలో ఉన్నాయన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు, పూడికతీత పనులు చేయడానికి ప్రభుత్వం 454 పనులు గుర్తించిందన్నారు. యుద్ధప్రాతిపదికన వాటిని చేపట్టేందుకు రూ.12.59 కోట్లు నిధులు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంట కాల్వలకు తాత్కాలిక మరమ్మతులు చేయడానికి 148 పనులు గుర్తించామన్నారు. రూ.7.75 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం వేసవి సేద్యంలో పంట కాల్వలు నీరు లేనందున మరమ్మతు పనులు వేగంగా ప్రారంభించాలన్నారు. వేసవి ముగిసేలోపు ఆ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ శాఖల్లో జరుగుతున్న పనులపై ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలు, అధికారులు తీసుకున్న చర్యల గురించి ఆయన ఆరా తీశారు.ఈ సమావేశంలో సిపిఓ కె శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడుజిల్లా కలెక్టర్, ఎస్పీలతో భేటీ అయిన గుంటూరు జిల్లా న్యాయాధికారి

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 26 ప్రభతవార్త :** నరసరావుపేటకు శనివారం గుంటూరు జిల్లా ప్రధాన న్యాయాధికారిణి సాయికళ్యాణ చక్రవర్తి వచ్చారు. ఆ సందర్భంగా వర్గంలోని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావులు కలిసి స్వాగతం పలికారు. అనంతరం న్యాయాధికారి సంఘ కార్యాలయాన్ని వారు సందర్శించారు. అదే విధంగా కోర్టు సముదాయంలో ఉన్న భవనాలను ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. అవసరమైన మరమ్మతులను తక్షణమే చేయాల్సిందిగా వారిని ఆదేశించారు. న్యాయవాదులు ఈ సందర్భంగా వారి సమస్యలను తెలియజేశారు. న్యాయాధికారి కళ్యాణ్ చక్రవర్తి వెంట న్యాయమూర్తులు నేతి సత్యశ్రీ, మధుస్వామి, గాయత్రి, న్యాయవాద సంఘం నాయకులు ఉన్నారు.



## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గత 15సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం కీళ్ళవాతం,కండరాల నొప్పులపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఏప్రిల్ 27వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ

## పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను పరిశీలించిన నగర కమిషనరు

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్26,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, డ్రైన్లపై వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ కి అడ్డంకిగా ఉండే వాటిని తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, సంజీవయ్య నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై



సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్ల పక్కన, డ్రైన్లను ఆక్రమించుకొని ట్రాఫిక్ కి అడ్డంకిగా వ్యాపారాలు చేసుకునే వాటిని తొలగించాలన్నారు. అలాగే వార్డ్ సచివాలయాల వారీగా ప్రతి కమర్షియల్ సంస్థ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండేలా శానిటేషన్ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలన్నారు. తమ రోజువారీ పర్యటనలలో ట్రేడ్ లేని కమర్షియల్ సంస్థలను గుర్తిస్తే శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్లే భాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. నెహ్రూ నగర్ లో నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్ ని పరిశీలించి, పనులు జరిగే సమయంలోనే కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక ప్రజలతో మాట్లాడి, ప్రతి రోజు చెత్త సేకరణ, డ్రైన్ల క్లీనింగ్ కి కార్మికులు వస్తున్నంది లేనిదీ అడిగి తెలుసుకొని, మెరుగైన పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు.పర్యటనలో ఎస్ఎస్ ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణపై అంగన్‌వాడీలు అవగాహన కలిగి ఉండాలి

### -జిల్లా ప్రాజెక్టు అధికారి రాధా మాధవి

**కొల్లూరు, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీ కేంద్రాల రికార్డుల నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాధా మాధవి అన్నారు. శనివారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం సిడిపిఓ గన్నవరపు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాధా మాధవి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రాల్లోనే పిల్లల ఎత్తులు బరువులు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. గృహ సందర్శన ద్వారా పిల్లల వివరాలను నమోదు చేసి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే ఈసిసిఇడి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను, తల్లులను ఆహ్వానించి ప్రీ స్కూల్ పుస్తకాలను పరిచయం చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోషణ వాటికలో భాగంగా మొక్కలను బాగా పెంచాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి తల్లులకు సమాచారం అందించి పౌష్టికాహారం ఎక్కువ మోతాదులో ఇచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతినెల సిబి ఈవెంట్స్ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులకు ముడనమ్మకాలను పోగొట్టాలన్నారు. కిషోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి, ఏసిడిపిఓ విజయరాణి, సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, ఫజరున్నీసా, అమృతవాణి, మాధవి, వెంకట రమణ, నగరాజకుమారి, శాంతిశ్రీ, శకుంతల, సునీత, సంపూర్ణ, మాణిక్యం, బిపిసి యోగా లక్ష్మి ఐదు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# చెత్త రహిత నగరమే లక్ష్యం

## -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్26,ప్రభాతవార్త :** గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన...గుంటూరు నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తూర్పు నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని పొన్నూరు రోడ్డులో డంపింగ్ యార్డ్ వద్ద రూ. 3.60 కోట్లతో గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే నసీర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గుంటూరు నగరంలో ప్రతి రోజూ 160 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు గార్బేజ్ స్టేషన్లు లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. గార్బేజ్ స్టేషన్లు లేకపోవ డంతో నగరంలోని ప్రధాన కూడళ్లలో చెత్త వేసేవారని చెప్పారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు తొలగించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి యంత్ర పరికరాలు వచ్చాయని, సివిల్ ఇంజనీరింగ్ వర్క్స్ పూర్తయ్యాయని వివరించారు. ప్రజలకు ఎలాంటి హాని లేకుండా, ఆరోగ్యశాఖ సమస్యలు రాకుండా ఈ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యంలో భాగంగా ముందడుగు వేశామని తెలిపారు. 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేయర్ సజీల, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధి పథకంతో నిరుపేదల ఆర్థిక పరిస్థితి మెరుగు : ఏపిఓ వెంకయ్య

**కొల్లిపర,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పదకం ద్వారా నిరుపేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని ఏపీఓ వెంకయ్య అన్నారు.శనివారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు,అత్తోట తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ పేద ప్రజలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినిమోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు వల్లభాపురం బుజ్జిబాబు,కనపర్తి సాగర్,వి.రాజేంద్ర,కోటేశ్వరరావు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కిషోరీ బాలికల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలి : ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక

**కొల్లిపర,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** కిషోరీ బాలిక్ల పట్ల తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు.శనివారం మండలంలోని శివలూరు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ అధికారులు కిషోరీ బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎస్‌కె క్రాంతి,ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు కార్పోరేట్ విద్యను అందించటానికే విద్యాహక్కు చట్టం : ఎంఈవో

**కొల్లిపర,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పేద విద్యార్ధులకు ఉచితంగా కార్పోరేట్ విద్యను అందించటానికి విద్యాహక్కు చట్టాన్ని తీసుకురావటం జరిగిందని ఎంఈవో సాల్మన్ రాజు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర విద్యాభవనంలో జరిగిన విద్యాహక్కు చట్టంపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో ఎంఈవో-2 ఝాన్సిలత,సీఆర్‌పీలు పిడపర్తి రమేష్‌బాబు,మురళి,స్వరూపరాణి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ పట్టా అందజేత

**పొన్నూరు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ బిభాగానికి చెందిన సూర్యచంద్రం జెట్టిబోయిన అనే విద్యార్థికి విజ్ఞాన్ యూనివర్సిటీ శనివారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ,కల్నల్ ప్రొపెసర్ పీ.నాగభూషణా ఒడ్డి తెలిపారు.పీహెచ్‌డీ పట్టా పొందిన సూర్యచంద్రం జెట్టిబోయినను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య,ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపతులు అభినందించారు.





## శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28వతేదీ నుండి జూన్ 6వతేదీ వరకు వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కె.వాణి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణా తరగతులలో విద్యార్థులకు కథలు చెప్పుట, చదివించడం, డ్రాయింగ్, జనరల్ నాలెడ్జ్, వివిధ అంశాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు కల్పించి శిక్షణా తరగతులకు పంపాలని కోరారు.

## మత్తు పదార్థాల నష్టాలపై అవగాహన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మత్తు పదార్ధాల నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సి.ఐ. విజయ్‌కుమార్ శనివారం స్థానిక నలంద కళాశాలలో నిర్వహించారు. ఎస్.ఐ. నాగలక్ష్మి అధ్యక్షత వహిం చారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిం చారు. విద్యార్థులు మద్యానికి, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తుతో అసహనం, ఏకాగ్రత లోపించడం, కోపం, మతిమరుపు వస్తాయన్నారు. అదే విధంగా శరీరంలో కాలేయం, మెదడు, గుండె దెబ్బతింటాయన్నారు. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది నరసింహారావు, దాసు, ఖాజా, హనుమా, ఆనంద్ పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంధాలయ సంస్థల ఉద్యోగుల మరియు పెన్షనర్ల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంధాలయ సంస్థల ఉద్యోగుల మరియు పెన్షనర్ల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం గుంటూరు జిల్లా కేంద్ర గ్రంధాలయం ఆడిటోరియంలో జరిగింది.ఈ సమావేశానికి ఏపి గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్యఅతిధిగా విచ్చేశారు.జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో యువ నాయకుడు నారా లోకేష్ సహకారంతో త్వరలో గ్రంధాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తానని గ్రంధాలయ ఉద్యోగులు అందరూ నా కుటుంబ సభ్యులు కుటుంబ పెద్దగా నేను చేయాల్సిన పనులు చేస్తానని గ్రంధాలయ ఉద్యోగులకు త్వరలో పూర్తిస్థాయి గ్రాంట్ సాధిస్తానని,గ్రంధాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రమోషను ,,ఉద్యోగాలు భర్తీ మొదలగు అనేక సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు.అలాగే గ్రంధాలయ ఉద్యోగులందరూ సక్రమంగా పనిచేస్తూ గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలన్నారు.అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన వివిధ జిల్లాల ఉద్యోగులు కోటేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సుబ్బరత్నమ్మ,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సుబ్బారెడ్డి మరియు నాగిరెడ్డి,గౌరవాధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు,పెన్షనర్ సంఘం అధ్యక్షులు మల్లేశ్వరరావు,త్రిమూర్తులు,జిల్లా గ్రంధాలయ సంస్థల ఉద్యోగులు మరియు పెన్షన్‌దారులు పాల్గొన్నారు.


## ఉచిత వేసవి శిక్షణా తరగతుల పోస్టరు విడుదల

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా తరగతుల పోస్టర్లను స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కళాశాల ఆఫ్ ఫార్మసీ లో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు హిందూ ఫార్మసీ కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూడి రంగరాజు విడుదల చేశారు.ఈ సందర్భంగా జూపూడి మాట్లాడుతూ వేసవి కాలం హిందూ బంధువులకు భగవద్గీత,మార్షల్‌ఆర్ట్స్,స్పీట్స్,ఫాస్ట్ ఫుడ్ ,కర్నాటక శాస్త్రీయ సంగీతం,మగ్గం వర్క్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నారని ఈ శిక్షణ మే 14నుంచి జూన్ 7వ తేది వరకు బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల్లో నిర్వహిస్తారని ఈ సదవకాశాన్ని గుంటూరు చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులందరూ సది ్వనియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అప్లికేషన్లు బ్రాడీపేట 3/10లోని ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో లభిస్తాయని,మరిన్ని వివరాలకు ఆర్గనైజర్ గాయత్రి బెహరా 9949148006లో సంప్రదించాలని పేర్కొన్నారు.కార్య క్రమంలో ఆర్గనైజర్ గాయత్రి బెహరా,భారతీ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తూరు సుబ్బారావు,వనమా నరేంద్ర కుమార్,డాక్టర్ నిరంజన్,తుపాటి చిన్నికృష్ణ,భారతీయ జనతా పార్టీ మూడో మండలం ప్రధాన కార్యదర్శి సాయి,ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ సొసైటి రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ బెహరా,హిందూ ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీతారామయ్య,మహాదేవ హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షులు కడియాల గోపి,ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్‌మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శంకర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్‌లో గరికపాటి జగదీష్ ప్రతిభ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** న్యాయవాదుల మధ్య జరుగుతున్న క్రికెట్ ఆటలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది గరికపాటి జగదీష్ మంచి ప్రతిభ చూపుతున్నారు. శనివారం పల్నాడు జిల్లా కేంద్రంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో నరసరావుపేట జట్టుపై సత్తెనపల్లి జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో జగదీష్ 63 బంతుల్లో 111 పరుగులు చేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్, పలువురు న్యాయవాదులు జగదీష్‌ను అభినందించారు.



## విద్యుత్ బిల్లుల చెల్లింపుకు ఆదివారం అవకాశం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** విద్యుత్ బిల్లుల చెల్లింపుకు శెలవు రోజైన ఆదివారం అవకాశం ఉందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శనివారం తెలిపారు. 27వతేదీ ఆదివారం కార్యాలయానికి సెలవు అని తెలిపారు. అయితే కార్యాలయ ఆవరణలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు బిల్లులు కట్టించుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు.

## ఎంహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో శనివారం ఎంహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్, సుభాని, రఫీ, ఖాశింపీరా, ఇమాంసా, ఖాజా, మస్తాన్, సయ్యద్ బాషా, షేక్.హర్షద్ పాల్గొని మాట్లాడారు. ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదానికి మతం లేదన్నారు. పాకిస్తాన్ వంటి దేశాలు ఉగ్రవాదులను తయారు చేసి దేశంలో అలజడి సృష్టిస్తున్నాయన్నారు. కాశ్మీర్‌లో జరుగుతున్న మారణకాండను అణచివేసేందుకు కేంద్రం తీసుకునే చర్యలను పూర్తిగా సమర్ధిస్తామని సంఘీభావాన్ని తెలియజేశారు.

# పట్టణంలో శాంతి ర్యాలీ

## - పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, అధికారులు

**నరసరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పట్టణంలో శాంతి ర్యాలీని శనివారం రాత్రి నిర్వహించారు. కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎంఏఎం కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, సింధూ స్కూల్ రామకృష్ణ, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడారు. మహాత్మాగాంధీ, అ ంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమాయకులపై తుపాకులతో దాడి చేసి ప్రాణాలను బలి తీసుకున్నారని విమర్శించారు. పాకిస్తాన్‌కు భారత్ సరైన గుణపాఠం చెప్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.

## న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** అమరావతి మండలం లింగాపురం గ్రామానికి కంభంపాటి విద్యాధర్ కుటుంబానికి న్యాయం చేయాలని ఎంఆర్‌పిఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య శనివారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మీరయ్య, ప్రసాద్‌లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనానికి సంబంధించి జరిగిన వివాదంలో అదే గ్రామానికి చెందిన గోపి, శ్రీనివాసరావు, హరి, పుల్లయ్య తదితరులు విద్యాధర్ కుటుంబంపై దాడి చేయడం జరిగిందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గురవయ్య, రమణయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రెటరీగా సాయి చంద్

**మంగళగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** జాతీయ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీగా చదలవాడ సాయిచంద్ నియమితులయ్యారు. సాయి చంద్ నియామకాన్ని ఖరారు చేస్తూ, సంస్థ వ్యవస్థాపకులు,చైర్మన్ డాక్టర్ కే ఎస్ జ్యోతీశ్వర్ రెడ్డి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. సాయి చంద్ న్యాయ విద్య (లా) పూర్తి చేశారు. అలాగే జర్నలిస్టుగా మంగళగిరి విశాలాంధ్ర దినపత్రికలో పనిచేస్తున్నారు.ప్రస్తుతం హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా మంగళగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులతో పాటు పలువురు సాయి చంద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కెఎల్‌యు ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు

**తాడేపల్లి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఔషధ ఆవిష్కరణ,డెలివరీ,ప్రస్తుత ట్రెండ్స్‌పై అనుసంధాన్ నేషనల్‌రీసెర్చ్ ఫౌండేషన్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సంయుక్తంగా అంతర్జాతీయసదస్సును ఘనంగా ప్రారంభించారు.ఈ సదస్సుకు వర్సిటీ ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగనా ్నథరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,లైఫ్‌సైన్స్,ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ ఎన్ బుచ్చినాయుడు లు ముఖ్యఅతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి సదస్సుకు అధ్యక్షత వహించి అధ్యక్షోపన్యాసం చేశారు.వివిధ రాష్ట్రాలనుండి సుమారు 300మంది విద్యార్థులు,పిహెచ్‌డి స్కాలర్‌లు, అధ్యాపకులు ఈ అంతర్జాతీయ సదస్సుకు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.లక్నో నుండి ప్రముఖ సిడిఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ నరేందర్,ఐఐటి ఇండోర్ నుండి డాక్టర్ హేమ్‌చంద్ర ఝా లు ఔషధ ఆవిష్కరణ,అభివృద్ధి మరియు డెలివరీ టెక్నాలజీల యొక్కప్రాదాన్యత,వివిధ వ్యూహాల గురించి విద్యార్థులకు వివరించారు.కెఎల్ ఫార్మసీ కళాశాల అచార్యులు డాక్టర్ మణికంఠ సదస్సుకు కన్వీనర్‌గా వ్యవహరించారు.కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాధరావు,ప్రొ విసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ రాజశేఖరరావు,డాక్టర్ ఎన్ వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,లైఫ్ సైన్స్,ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ ఎన్ బుచ్చినాయుడు,కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి,కన్వీనర్ డాక్టర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# సిక్కింలో విరిగిపడిన కొండచరియలు


## చిక్కుకుపోయిన 1000 మంది పర్యాటకులు

**గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 26:** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్‌చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు. కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



# బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు

**టెహ్రాన్, ఏప్రిల్ 26:** ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నగరంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. ఈ పేలుడులో ఇప్పటివరకు 406 మంది గాయపడినట్లు సమాచారం. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బందర్ అబ్బాస్ నగరంలోని రాజాయ్ ఓడరేవులో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పేలుడుతో పెద్ద ఎత్తున పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేసింది. రాజాయ్ ఓడరేవు ఇరాన్ ఓడరేవుల్లో ఒకటి. పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తో అనుబంధంగా ఉన్న సినా కంటైనర్ యార్డ్‌లో శనివారం పేలుడు జరిగిందని ఇరాన్‌కస్టమ్స్ అథారిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. పేలుడు కారణంగా ఓ భవనం కుప్పకూలిపోయింది. ఇరాన్ స్టేట్ టెలివిజన్ ప్రాథమిక నివేదిక ప్రకారం సంఘటనా స్థలంలో మండే గుణం ఉన్న పదార్థాలు ఉన్నాయని, నిల్వలో నిర్లక్ష్యం వహించడమే ఈ పేలుడుకు కారణమని పేర్కొంది. పోర్టులో జరిగిన ఈ భారీ పేలుడు కారణంగా ఓ భవనం కూలిపోయిందని తెలుస్తున్నది. కిలోమీటర్ల దూరం పాటు భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నట్లు సమాచారం.




# మానస్‌సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కైలాస మానససరోవర్ యాత్ర ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు కొనసాగుతుందని విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఏడాది 50 మంది యాత్రికుల ఐదు బ్యాచ్‌లు ఉత్తరాఖండ్ నుంచి లిపులేఖ్ పాస్ మీదుగా యాత్రకు వెళ్తాయని పేర్కొంది. మరో 50 మంది పర్యాటకుల పది బ్యాచులు సిక్కిం నుంచి నాథు లా పాస్ మీదుగా ప్రయాణిస్తాయని పేర్కొంది. ఆసక్తి ఉన్న వారు యాత్ర కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్, ర్యాండమైజ్, జండర్ బేస్డ్ విధానంలో ఎంపిక చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించనున్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి కైలాస మానస సరోవర యాత్ర నిర్వహించని విషయం తెలిసిందే. ఈ సారి నిర్వహించనున్న యాత్రపై ద్రవ్యోల్బణం ప్రభావం పడే అవకాశం ఉన్నది. కైలాస మానస సరోవర్ యాత్ర కోసం పర్యాటకులు కుమావున్ మండల్ వికాస్ నిగమ్ కి రూ.35 వేలకు బదులుగా రూ.56 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ప్రయాణం, వసతి, ఆహారం తదితరాల కోసం వికాస్ నిగమ్ వెచ్చిస్తుంది. దాంతో పాటు వైద్య పరీక్షలు, చైనా వీసా, పోర్టర్, టిబెట్ అటానమస్ రీజియన్, చైనా బోర్డర్ ఫీజులను ప్రత్యేకంగా చెల్లించాల్సి ఉంటుంది. కుమావున్ మండల్ వికాస్ నిగమ్ లిపులేఖ్ పాస్ ద్వారా కైలాస్ మానస సరోవర్ యాత్ర కోసంఏర్పాట్లు చేస్తుంది. ఈ సారి రిజిస్ట్రేషన్‌తోపాటు, యాత్రికులు ఆహారం, ప్రయాణం, వసతి కోసం కేఎంవీఎన్‌కు రూ. 56వేలు చెల్లించాలి. ఈ యాత్ర ఢిల్లీ నుంచి ప్రారంభమై ఫితోరగఢ్‌లోని లిపులేఖ్ పాస్ ద్వారా యాత్ర సాగుతుంది. యాత్ర తొలి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలోకి ప్రవేశిస్తుంది.

# ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే..

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పహల్గాం దాడి తరువాత భారతదేశానికి ప్రపంచ దేశాల మద్ధతు పెరుగుతోంది. దీనితో పాకిస్థాన్‌పై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనితో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ నోరు మెదిపారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్, భారత్‌పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ఓ విషాదకర ఘటన జరిగింది. దీంతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఉగ్రదాడిపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తునకు మేము సిద్ధంగా ఉన్నాం. శాంతికే మేము ప్రాధాన్యత ఇస్తాం అని షరీఫ్ అన్నారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్న విషయాన్ని దాచిపెట్టి, ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వం విషయంలో ఎన్నటికీ రాజీపడం. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇండియా ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఇలాంటి చర్యలతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మేము చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పటికే పలువురు పాక్ మంత్రులు భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలను బలితీసుకుని నరమేధం సృష్టించారు. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫోర్స్ ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించుకుంది. దీంతో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు ఆంక్షలు విధించింది. పాక్ పౌరులు తక్షణమే భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీనితో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# ఉగ్రమూకల రహస్య స్థావరం ధ్వంసం

## భారీగా మందు గుండు సామగ్రి స్వాధీనం



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాం ఘటనతర్వాత ఉగ్రమూకలను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు ముమ్మరంచేసాయి. ఇందులో కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతా దలాలు గుర్తించి ధ్వంసంచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆప్రాంతంనుంచి భారీగా ఆయుధాలు మందుగుండుసామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తర కశ్మీర్ జిల్లాలోనిసెడోరి నాలా అటవీప్రాంతంలో భద్రతా దళాలు సోదాలునిర్వహించాయి. దీనితో ఈప్రాంతంలో కుట్రలు చేస్తున్నట్లు అనుమానాలు రావడంతో సైన్యం వారి స్థావరాలను ధ్వంసంచేయడం ఉగ్రవేటలో మరో భాగమని చెపుతున్నారు. పహల్గాం దాడి తర్వాత రాష్ట్రం అంతటా మిలిటెంట్లకోసం జల్లెడ పడుతున్నారు. కుల్గాం ఇల్లాలో ఉగ్రవాదులతోకలిసి పనిచేస్తున్న ఇద్దరిని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేసాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలు మాత్రం వెల్లడించలేదు.

# నిరసనకారుల గొంతు కోస్తానని సంజ్ఞలు చేసిన పాక్ ఆఫీసర్




**లండన్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించడంపై భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను పాకిస్థాన్ అధికారి బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ప్రవాస భారతీయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 500 మంది బ్రిటీష్ హిందువులు ఇందులో పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిని వారు ఖండించారు. ఉగ్రవాదం, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందని విమర్శించారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగాలని డిమాండ్ చేశారు. అక్కడ దేశ భక్తి గీతాలు ప్లే చేశారు. కాగా, లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌లో ఉన్న ఆ దేశ ఆర్మీ, ఎయిర్ అడ్వైజర్ కల్నల్ తైమూర్ రహత్ ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను బహిరంగంగా బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి తీరుతోపాటు ఆ దేశంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# కారు చోరీచేసి మళ్లీ అదే యజమానికి అమ్మకం



**లండన్, ఏప్రిల్ 15:** బ్రిటన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈవాన్ వాలెంటైన్‌కు చెందిన నల్ల రంగు హోండా సివిక్ కారును ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటి ముందు పార్క్ చేసి ఉంచగా గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కారు తిరిగి దొరికే అవకాశాలు చాలా తక్కువ అని నిరాశ వ్యక్తం చేశారు. అయితే అదృష్టం కొద్దీ బీమా కంపెనీ నుండి పూర్తి పరిహారం అందింది. దీనితో తనకు ఎంతో ఇష్టమైన అదే మోడల్, అదే రంగు హోండా సివిక్ కారును మళ్లీ కొనాలని ఈవాన్ నిర్ణయించుకున్నారు. కొద్ది రోజుల తర్వాత ఆన్‌లైన్ కార్ సేల్స్ ప్లాట్‌ఫామ్‌లో బ్రౌజ్ చేస్తుండగా, అచ్చం తన పాత కారులాంటి ఒక వాహనం కనిపించింది. రూపం, రంగు, మోడల్ అన్నీ కూడా ఏ మాత్రం తేడా లేకుండా ఉండటంతో ఆ వాహనాన్ని సుమారు రూ. 22 లక్షల కు కొనుగోలు చేశారు. కారు ఇంటికి వచ్చాక మొదటిదైన ఆనందం కనిపించినా, క్రమంగా కొన్ని అనుమానాలు ఈవాన్ మదిలో మొదలయ్యాయి. కారులో ఉన్న పాత వస్తువులు టెంట్ మేకు, క్రిస్మస్ చెట్టు ఆకులు, చాక్లెట్ రేపర్లు అతడికి చాలా పరిచయంగా అనిపించాయి. ఇవన్నీ గతంలో తన కారులో వదిలిపెట్టినవే అని గుర్తుకు వచ్చాయి. ఈ అనుమానంతో కారులోని శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్ హిస్టరీని చెక్ చేసిన ఈవాన్, అక్కడ తన పాత చిరునామాలు, ప్రయాణ మార్గాలు కనిపించటంతో షాక్‌కు గురయ్యారు. తాను కొత్తగా కొనుక్కున్నది అసలు కొత్త కారు కాదని తాను పోగొట్టుకున్నకారునే మళ్లీ కొనుక్కున్నట్లు గ్రహించాడు. ఒకవైపు మళ్లీ తన కారును తిరిగి పొందిన ఆనందం, మరోవైపు దొంగల చేతిలో మోసపోయిన బాధ ఆతడిని గందరగోళంలోకి నెట్టేసాయి. దొంగలు కారు నంబర్ ప్లేట్‌ను మార్చి, మైలేజీని ఫేక్ చేసి, అసలు వివరాలు దాచిపెట్టి దానిని రీసెల్ చేయడంతో తన కారును ఈవాన్ గుర్తించలేకపోయాడు. కారు పోయి నదానికంటే చోరీకి గురయిన తన కారును తిరిగి తానే 22 లక్షలకు కొనుగోలు చేయడంతో సొమ్ముపోయిందని తల పట్టుకున్నాడు.

# సరిహద్దుల్లో కవ్విస్తున్న పాక్ జవాన్లు



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంట మరోసారి కాల్పుల కలకలం రేగింది. రెచ్చగొట్టే ధోరణితో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. వెంటనే భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు జరిపింది. సమర్థంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 2526 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24, 25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్‌ఓసీ వద్ద కాల్పులు జరిపింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. దీంతో ఆ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపుస పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం ప్రదర్శనలుచేపట్టారు. చేతికి నల్లరంగు బ్యాండ్లు ధరించి నిరసన తెలిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజా దాడి నేపథ్యంలో పాక్‌పై దౌత్యపరంగా, సైనిక పరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు పహల్గాంలో దాడికి పాల్పడిన వ్యక్తు లు తమను తాము ముస్లింలుగా చెప్పుకొం టున్నప్పటికీ వారి చర్య ఇస్లామ్ మతానికి పూర్తి విరుద్ధమైనదని ఢిల్లీలోని చారిత్రక జామా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు.



# పాక్‌పై సొంత పౌరులే జోకులు..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి మాట్లాడుతూ సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. భారత్ తమకు నీళ్లు ఆపేస్తే నదుల్లో మళ్లీ రక్తం పారుతుందని మరో నేత హెచ్చరించారు. కాగా వారి మాటలపై స్పందిస్తూ పాక్ నెటిజన్లు తమ ప్రభుత్వంపై అసంతృప్తిని తెలిపేలా జోకులు పేల్చుతున్నారు. భారత్ తీసుకున్న పలు చర్యలపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో నీళ్లు ఆగిపోయిన ఫొటోను షేర్ చేస్తూ 'సబ్బు కళ్లల్లోకి వెళ్లింది.. భారత్ నీళ్లువదులు' అని నెటిజన్ రాసుకొచ్చారు. పాకిస్థాన్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తూ ఓ నెటిజన్ పేపర్‌బోర్డుతో తయారుచేసిన ఫైటర్ జెట్ లాంటి నిర్మాణంతో తయారుచేసిన మోటార్‌సైకిల్‌ను నడుపుతున్న పాక్ వ్యక్తి ఫొటోను షేర్ చేశారు. అలాంటి మరికొన్ని కొన్ని సరదా మీమ్స్ ఇవి..

'మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం రోజూ చంపేస్తోంది. లాహోర్ తీసుకుంటారా? అరగంటలో అక్కడేమీ లేదని తిరిగి ఇచ్చేస్తారు'

'భారత్.. పాకిస్థాన్‌ను స్వాధీనం చేసుకోవాలని అనుకుంటోంది. అదే జరిగితే ప్రజలపై డబ్బు ఖర్చు చేయడానికి, ప్రపంచ దేశాలను రుణ మాఫీలు చేయమని అడిగే అవసరం ఇక్కడి ప్రభుత్వానికి ఉండదు'.

# వాటికన్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ.. సానుకూలంగా చర్చలు




**వాటికన్, ఏప్రిల్ 26:** వాటికన్‌సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమైనట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు, ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారి చర్చించినట్లు, ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి. అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటిసారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ స్పందిస్తూ.. కార్యక్ర మంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని అంతకుమించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతిఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతు న్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చు కోవాలని పుతిన్‌కు సూచించారు.

# గుజరాత్‌లో 450 మంది అక్రమ బంగ్లా శరణార్థులు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 26:** గుజరాత్‌లో అక్రమంగా ఉంటున్న సుమారు 450 మంది బంగ్లాదేశీ శరణార్థులను అరెస్టు చేశారు. అహ్మదాబాద్ సిటీలో నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ ద్వారా వీళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున పోలీసులు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్లు క్రైం బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియాన్ తెలిపారు. చాలా వరకు బంగ్లాదేశ్‌కు చెందిన శరణార్థుల్ని పట్టుకున్నామని, వాళ్లను దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ సరైన డాక్యుమెంట్లు లేకపోతే వాళ్లను డిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు, ఎకనామిక్ అఫెన్స్ వింగ్, ఆరో జోన్‌తో పాటు హెడ్‌క్వా ర్టర్స్‌కు చెందిన పోలీసులు ఈ కూంబింగ్ ఆపరే షన్‌లో పాల్గొన్నారు. కాంకరియా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆ అక్రమ వలసదారుల్ని బంధిం చినట్లు తెలిపారు. సూరత్‌లో కూడా గత రాత్రి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఎస్‌ఓజీ, డీసీబీ, ఏహెచ్‌టయూ, పీసీబీ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు వంద మందికిపైగా బంగ్లాదేశీలను అరెస్టు చేశారు. అక్ర మంగా ఇండియాలోకి ప్రవేశించిన బంగ్లాదేశీలు ఫేక్ డాక్యుమెంట్లతో సూరత్‌లో నివసిస్తున్నట్లు తెలిసింది. విచారణ తర్వాత అందర్నీ బం గ్లాదేశ్‌కు పంపనున్నట్లు స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు డీసీపీ రాజ్‌దీప్ సింగ్ నాకుం తెలిపారు.

# భారత్‌కు కోడలిని..ఇక్కడే ఉంటా..

## సీమా హైదర్



**లక్నో, ఏప్రిల్ 26:** భారత్‌లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సీమా హైదర్ విజ్ఞప్తి చేశారు. తాను ఖచ్చితంగా పాక్ కూతురినే అయినప్పటికీ ప్రస్తుతం భారత్‌కు కోడలినని ఈ క్రమంలో భారత్‌లో ఉండనివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంది. సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భారత్‌కు వచ్చిన వారంతా వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఆ తర్వాత సీమా హైదర్‌ను పాక్‌కు పంపాలనే డిమాండ్ మొదలైంది. వైరల్ అవుతున్న వీడియోలో సీమా హైదర్ మాట్లాడుతూ 'నేను పాక్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఇప్పుడు వారి ఆశ్రయంలో ఉన్నానని మోదీ జీ, యోగి జీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను పాకిస్తాన్ కూతురిని, కానీ ఇప్పుడు నేను భారత్ కోడలిని. నన్ను ఇక్కడే ఉండనివ్వండి' అని పేర్కొంది. సచిన్ మీనాను వివాహం చేసుకున్న తర్వాత తాను హిందూ మతాన్ని స్వీకరించానని హైదర్ తెలిపింది. గ్రేటర్ నొయిడా నివాస సచిన్ మీనాతో ఆన్‌లైన్ పబ్‌జీ గేమ్ ద్వారా కనెక్ట్ అయ్యింది.

# అయోధ్య భక్తులకోసం భారీ ఓపెన్ పార్కింగ్

**అయోధ్య, ఏప్రిల్ 25:** అయోధ్య రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు శుభవార్త. ఐదు అంతస్తుల భవన సముదాయంలో భక్తుల సౌలభ్యం కోసం ఆధునిక ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మించాలని ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంర్ఝూ జంతారా సమీపంలోని 35 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పార్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పార్కింగ్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ మోడ్ కింద నిర్మితమవ్వనుంది. ఈ ప్రాజెక్టును ప్రజా పనుల శాఖకు చెందిన సీడీ2 యూనిట్ నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్ ఖర్చు అంచనా రూ.16,557 కోట్లు. అయోధ్యలో ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల భక్తుల రద్దీని అరికట్టడం సులువు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నిర్వహణ కూడా ఈజీ అవుతుందని యోచిస్తున్నారు. శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం తర్వాత అయోధ్యకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతిరోజూ లక్షలాది మంది రామయ్య దర్శనం కోసం వస్తున్నారు. దీంతో అయోధ్యలో పార్కింగ్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవడం పెద్ద సవాలుగా మారింది. ఈ ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల అయోధ్యలో ట్రాఫిక్ తగ్గుతుంది. అలాగే భక్తులు తమ వాహనాలను సురక్షితంగా, క్రమపద్ధతిలో పార్క్ చేసుకోవచ్చు. ఈ పార్కింగ్ ప్రాజెక్ట్ స్థానిక వ్యాపారాన్ని కూడా పెంచుతుంది. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 475 వాహనాలను పార్క్ చేయవచ్చు. ఇందులో చిన్న, పెద్ద వాహనాలకు ప్రత్యేక ప్రాంతాలను కేటాయించనున్నారు. ఐదు అంతస్తుల భవనంలో పార్కింగ్ స్థలంతో పాటు రెండు వసతి గృహాలు, 13 దుకాణాలు ఉంటాయి. దుకాణాల్లో స్థానిక ఉత్పత్తులు, ప్రసాదం, ఇతర వస్తువులను విక్రయిస్తారు. ఈ ప్రాజెక్టును ఈపీసీ మోడ్ కింద పూర్తి చేస్తారు.

27-4Pg6exHMNWJQE.qxd:27-4Pg6exHMNWJQE.qxd 01/01/01 10:27 AM Page 1



# మాలకొండలో అమ్మవారి దర్శనానికి మెట్లదారిలో భక్తుల ఇక్కట్లు



**వలేటివారిపాలెం (నెల్లూరు)ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** శనివారం నానా ఇబ్బందులకు గురైనారు.క్యూలైన్‌లో ఒకరినొకరు రాసుకుంటూ,చెమటకి, ఉక్కపోతతో ఇబ్బందిపడ్డారు. నిర్వహకులును,పాలకులను నిందించారు.లక్ష్మీదేవీ అమ్మవారూ..కరుణించు తల్లీ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.అమ్మవారి ఆలయంకు రానూ,పోనూ వేరు వేరు దారి సౌకర్యం కలి ్పంచాలని అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు.ఆలయంకు వెళ్లే భక్తులకు,దర్శనానంతరం తిరిగి వచ్చే భక్తులుకు ఒకటే దారి కావడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అమ ్మవారు కొండశిఖరంపై కొలువై ఉన్నారు.ఈ ఆలయాన్ని లక్ష్మమ్మపేటగా పిలుస్తారు.ఇక్కడ కొలువై ఉండడానికి ఓ ప్రత్యేకత ఉంది.స్వామివారు వేటకై వెళ్లిన సందర్భంలో అడవిలో చెంచులక్ష్మిని పరిణయమాడడంతో లక్ష్మీదేవి కోపోద్రిక్తులైందట.ఆమె అలకపూని కొండశిఖరం మీదుకు వెళ్లి కొలువైనట్లు స్థలపురాణం చెప్తుంది.లక్ష్మక్కపేటకు వెళ్లు సందర ్భంగా పెద్దపెద్ద బండలుసైతం ఆమె కోపాగ్నికి బద్దలై రెండుగా చీలి దారి మార్గం ఏర్పాటుచేశాయి.ఈ చీలికదారికి ఓ ప్రత్యేకత ఉంది.ఈ దారిలో 340కి పైగా మెట్లు ఏర్పాటుచేశారు.ఎంతటి స్థూలకాయులైన అవలీలగా లక్ష్మక్కపేటకు చేరతారన్న నానుడి ఉంది. దీంతో మాలకొండవచ్చిన భక్తులు అమ్మవారి ఆలయంను సైతం సందర్శించిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ప్రస్తుతం దర్శనానికి వెళ్లే భక్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయంకు వెళ్లే మార్గమద్యంలోని మెట్లదారి ఇబ్బంది కలిగిస్తుంది.కొంతదూరం వరకు రానూ పోనూ ఒకటే మెట్లదారి.అక్కడ నుంచి కొండ పగుళ్లలో గల మెట్లదారిన అమ్మవారి ఆలయం చేరుకుంటారు.క్యూలో దర్శనానికి వెళ్లే భక్తులుకు,దర్శనం చేసుకొని తిరిగి వచ్చే భక్తులు ఎదురవుతున్నారు.దీంతో వందలాది మంది భక్తులు ప్రతిశనివారం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.పైగా కోతులు బెడద అధికంగా ఉంటుంది.చేతుల్లో ప్రసాదాలను లాక్కొని పోతుంటాయి.దీనితో భక్తులు అసహనానికి గురవుతున్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన నెల్లూరు పోలీసులు

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఇన్వెస్ట్మెంట్ పేరుతో అదనపు ఆదాయం ఆర్జించమంటూ ఆశ చూపి, ఆన్ లైన్ లో నగదు పెడితే 10 నుండి 15 ఆదాయం సంపాదించవచ్చని, ట్రేడింగ్ చేసే వారినే లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల ఆట కట్టించారు నెల్లూరు చిన్న బజార్ పోలీసులు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. నెల్లూరుకు చెందిన ఓ మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులకు తీగ లాగితే డొంకంతా కదిలినట్లు తరచూ ఎన్నో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా పోలీసుల వలలో చిక్కింది. నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠా ఇప్పటివరకు సుమారు రూ.2.46 కోట్లు బాధితుల నగదు కాజేసినట్లు పోలీసుల దర్యాప్తులో దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. - కేసు నమోదు: నెల్లూరు టౌన్ పరిధికి చెందిన మహిళకు, ఇన్వెస్ట్మెంట్ పేరుతో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని ఆశ చూపి, పలు దపాలుగా జమ చేసిన నగదుకు రెట్టింపు నగదు చూపిస్తూ 2.46 కోట్లు వేయించుకొని, బాధితురాలు నగదు బదిలీ చేసేందుకు ప్రయత్నించగా, వీలుకాకపోవడంతో మోసపోయానని గ్రహించి, ఈ నెల 9వ తేదీ చిన్నబజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసారు. - కేసు చేధన: జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య సూచనల మేరకు, టౌన్ డిఎస్పి సింధు ప్రియ పర్యవేక్షణలో, చిన్నబజార్ సిఐ చిట్టెం కోటేశ్వరరావు, సైబర్ క్రైమ్ సిఐవెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ముద్దాయిలను ఈనెల 25వ తేదీ సాయంత్రం సౌత్ నెల్లూరు రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చిన్న బజార్ పోలీసులు అరెస్టు చేశారు. - జరిగిన వృత్తాంతం:రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గోగారామ్, హేమంత్ కుమార్, కైలాష్, నగరమ్, రామారామ్ లతో పాటు చెన్నైకు చెందిన రామిశెట్టి వీరేశ్వర రావు, ఎం. రవి లు ముఠాగా



ఏర్పడి నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు వినియోగిస్తారు.

బయోమెట్రిక్ ధృవీకరణ అవసరం లేని రోడ్‌సైడ్ సేల్ పాయింట్ల నుండి డికేవైసీ ద్వారా సిమ్ కార్డులను పొందుతారు.

బ్యాంకు అధికారులను సంప్రదించి ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి కరెంట్ ఖాతాలను ఓపెన్ చేస్తారు.

## ఏనుగుల దాడిలో దుర్మరణం చెందిన సిద్ధయ్య కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం


**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో దుర్మరణం సిద్ధయ్య చెందడం పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించాలని అన్నారు.

# కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ : మాజీ మంత్రి పేర్ని నాని

**- జగన్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు**

**- రాష్ట్రం అంటే అమరావతి అన్నట్లుగా రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు**

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ...బిజినెస్ తక్కువ అని వైసిపి నేత,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు ప్రగల్బాలు పలికి అధికారం లోకి వచ్చారు. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రచారం చేశారు. కలెక్టర్ కార్యాలయాలు కూడ తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు. ఇప్పుడు చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు...ప్రపంచ ఆర్థికవేత్తలకు కూడ చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు. చంద్రబాబును సిఎం చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు...జగన్ చేసిన అప్పులు కూడ తీరుస్తారని డబ్బాలు కొట్టారు...ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు...ఇపుపడు తలకు మించిన అప్పులు చేస్తున్నారని పేర్ని నాని తెలిపారు. ఇక కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్దంగా అప్పులు చేస్తున్నారని వైసిపి నేత పేర్ని నాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్దతి ప్రకారం అప్పులు తీసుకుంటారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయడం లేదు. బిల్డపు బాబాయ్ చంద్రబాబు,చిన్న బిల్డపు బాబాయి పవన్‌కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్పారు. రాష్ట్రంఅంటే అమరావతి మాత్రమే అన్నట్లుగా లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు.తగుదునమ్మా అన ్నట్లుగా మరో 44వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారు. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు వేయించుకొని మీ సంపద పెంచుకుంటున్నారు. ఇవాళ చూస్తూ చంద్రబాబు ఆస్థులు పెరిగాయి....స్పెషల్ ఫ్లైట్‌లో తిరుగుతున్నారు.... డిప్యూటీ సిఎం విమానాలు,హెలికాప్టర్‌లలో తిరుగుతున్నారంటూ పేర్ని నాని మండిపడ్డారు.ఇక జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.



# పోలవరంపై రీ సర్వే చేయాలి : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు సర్వే సరిగా జరగలేదని, రీసర్వే నిర్వహించి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం నిర్వాసితులు శనివారం ఆమెను కలిశారు. తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ జగన్‌హయాంలో ప్రాజెక్టు సర్వే సరిగా జరగలేదు. రీసర్వే నిర్వహించాలి. గతంలో ఆమోదయోగ్యం కాని ముంపు భూములిచ్చారు. కొత్తగా తరలించిన ప్రాంతాల్లో సరైన వసతులు లేవు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇతరుల పేర్లు ఉన్నట్లు ప్రజలు వాపోతున్నారు అని అన్నారు.పోలవరం ముంపు ప్రాంతాల నిర్వాసితులతో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ముఖాముఖిగా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ కి గిరిజనులు భూములు ఇచ్చారు మొత్తం 1.06 లక్షల కుటుంబాల త్యాగ ఫలం పోలవర అటువంటి నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం చేయలేదు కింద ఇప్పటికీ న్యాయం చేయలేదు ప్రాజెక్ట్ ను ఫేజ్ 1 , ఫేజ్ 2 అంటూ ముక్కలు చేశారు 45.7 మీటర్ల ఎత్తు ప్రాజెక్ట్ ను 41.15 మీటర్ల కు కుదించారు దీనికి కారణం గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నే ఎత్తు తగ్గించి ప్యాకేజీలో చీలిక తెచ్చారు ఒక వీధికి అవతల 45 అంట... వీధికి ఇవతల 41 అంట అంటూ వ్యాఖ్యానించారు. ప్యాకేజీ ఇవ్వడంలో చేసిన సర్వే మొత్తం తప్పు ఈ సర్వే సాంకేతికంగా జరుగలేదు 2017 లో కటాఫ్ డేట్ పెట్టారు అప్పటికి 18 ఏళ్లు నిండని వాళ్లను పరిగణలోకి తీసుకోలేదు అప్పుడు 17 ఏళ్లు ఉన్న వాళ్ళు ఇప్పుడు 25 ఏళ్ళు ముంపు ప్రాంత బాధితుల సంఖ్య పై మళ్ళీ చేయాలిఇప్పటికీ వరకు ఇచ్చిన ళి ళి ప్యాకేజీలో ఇళ్లకు కనీస వసతులు లేవు మంచినీళ్ళు కూడా కిరోసిన్ వాసన వస్తుందట వసతులు కల్పించకుండా కొన్ని కుటుంబాలను తరలించారు భూమి కోల్పోయిన వాళ్లకు భూమి కింద పనికి రాని భూమి ఇచ్చారు ఇచ్చిన భూమి పై కూడా ఎటువంటి హక్కులు లేవు ఇచ్చిన భూమి ఎవరిదో కూడా తెలియదు అనే స్థాయిలో ఉంది ఇంకా 95 వేల కుటుంబాలకు ఇంకా న్యాయం చేయాల్సి ంది ఉంది కేవలం 11 వేల కుటుంబాలకు దక్కింది అరకొర పరిష్కారం మాత్రమే 95 వేల మంది బాధితుల భూములకు ఎటువంటి ప్రయోజనాలు లేవు ప్రభుత్వ ప్రయోజనాలు కూడా అందడం లేదు లోన్లు లేవు..క్రాప్ డ్యామేజి అమలు లేదు. కనీసం కరెంట్ స్తంభం పోతే వేసే దిక్కులేదు బాబు కి ,జగన్ కి పోలవరం నిర్వాసితులపై చిత్తశుద్ధి లేదు పోలవరం నిర్వాసితులను అశ్రద్ధ చేశారు.



# రీ సర్వే అధికారులకు బెదిరింపులు

## లంచాలు అడుగుతున్నారని ఫిర్యాదు చేస్తామన్న రైతులు

**తొట్టంబేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** పిజిఆర్ఎస్ పిర్యాదుపై రీసర్వే చేయడానికి విచ్చేసిన టాస్క్‌ఫోర్స్ సర్వేయర్ వి.రాంప్రసాద్, మండల సర్వేయర్ హరనాథ్‌లు శ్రీకృష్ణాపురంలో ఉన్న పొలంను సర్వేయాలని పిజిఆర్ఎస్‌లో టిపిటి 202503246368 దామోదర్‌రెడ్డి పిర్యాదు చేశారు దీంతో సమస్యను పరిష్కరించడానికి వచ్చిన అధికారులు ఇక్కడకు చేదు అనుభవం ఎదురైంది. అధికారులు లంచాలు తీసుకుంటున్నారని పేర్కొంటూ తాము మంత్రి నారాలోకేష్‌కు పిర్యాదు చేస్తామని తెలియజేయడంతో వారు వెనుదిరగాల్సి న పిరిస్థితి ఎదురైంది. వివరాల్లోకివెళితే కంచనపల్లి గ్రామంకుచెందిన దగ్గోలు దామోదర్‌రెడ్డి తన పొలాన్ని సర్వేచేయించి చూపించాలని కోరారు. ఇతనికి 4.20ఎకరాలు భూమి ఉండగా మాజీ ఎంపిపి కోవి చంద్రయ్యనాయుడు, కుటుంబసభ్యులపేరుపై బ్లాక్ నంబర్ 100లో 15.35ఎకరాలు ఉంది. అయితే దామోదర్‌రెడ్డి బోనుపల్లికి వెళ్ళేమార్గంలో ఉన్న భూములు తమవేనంటూ పిర్యాదు చేశారు. అయితే ఇక్కడ మట్టిని తొలగించడంతోపాటు తాము ఎలా సాగుచేసుకోవాలో తెలియడం లేదని పేర్కొన్నారు. వీరు సాగుచేసుకుంటున్న పొలంలో ఏఒక్కరికి పట్టాలు కానీ, ఎఫ్ఎంబి స్కెచ్‌లు లేవని తెలిపారు. ముందు ఒప్పుకున్నా తర్వాత తనకు సంబందం లేదని తన భూమి తనకు చూపీయాలంటూ పట్టుబట్టారు. అధికారులు ఎంతచెప్పినా వినకపోవడంతో ఉదయం 10గంటలకు అక్కడకు చేరిన వారు రాత్రి 8గంటల వరకు ఇక్కడే ఉన్నారు. రైతులే అధికారులను బెదిరిస్తుంటే తాము ఏం ఉద్యోగం చేయాలో తెలియడం లేదన్నారు. ఇరు వర్గాలు మధ్య దామోదర్‌రెడ్డి తొలుత ఒప్పుకున్నా తర్వాత అడ్డం తిరిగాడు. అయితే మాజీ ఎంపిపి కోవిచంద్రయ్యనాయుడు మాత్రం వారికి భూమి వారికి కేటాయించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నా దామోదర్‌రెడ్డి ఒప్పుకోకపోవడంతో వెనుదిరిగారు.

# అభివృద్ధి పథంలో శ్రీకాకుళం

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతోందనికేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారన్నారు. జిల్లా లోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్ల పాలెం లో శనివారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాను స్వర్ణాంధ్ర రూపంలో తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. . జిల్లాలో కోస్టల్ కారిడార్, టూరిజం కారిడార్, విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు సీఎం దృష్టిలో ఉన్నాయని చెప్పారు. జిల్లా ఇన్చార్జి, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే ముఖ్యమంత్రి తపనని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.10 వేలు మినహా ఏదీ అందలేదని ఆక్షేపించారు.



# డ్వాక్రా మహిళలు వ్యాపారస్తులుగా

## రాణించాలన్నదే సిఎం సంకల్పం

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌ను ప్రారంభించనున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగర పాలక సంస్థకార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డవలప్‌మెంట్ ఫ్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండార్స్‌కు మూడు రోజుల శిక్షనా కార్యక్రమం ముగింపు సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సాధారణంగా చేసే చిన్న చిన్న వృత్తులు కాకుడా పెద్దపెద్ద వ్యాపారాలు చేసే స్థాయికి ఎదగాలనేదే తన అభిమతమన్నారు. వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలంటే కంప్యూటర్‌పై కనీస అవగాహన ఉండాలన్నారు. అందుకు అవసరమైతే నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని ముఖ్యమంత్రి నమ్మకమన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ద్వాక్రా, మెప్మా మహిళలకు రూ.2500 కోట్ల విలువ చేసే ఇసుక వ్యాపారాన్ని అందించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నెల్లూరు నగరంలోని నిరుపేదలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతామని వెయ్యి మందితో దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 163 మంది వీధి వ్యాపారులను ఎంపిక చేసి వారితో దేశంలో ఎక్కడా లేని విధంగా స్మార్ట్ బజార్లను నిర్వహింపచేస్తున్నామన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడి హేయమైన చర్య

**-ఎపియూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు**



ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పాత్రికేయుల పాద యాత్ర

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:**కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్ర ాదుల దాడి పిరికిపందల చర్యగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అభివర్ణించారు. ఏపీయూడబ్ల్యూజె అధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నుండి ధర్నాచౌక్ వరకు శాంతి యాత్రను కొనసాగించారు. ర్యాలీని ఉద్దేశించి ఐ వి సుబ్బారావు ప్రసంగిస్తూ శాంతియుత పర్యాటక ప్రాంతమైన పెహల్గాం లో పాక్ ఉగ్రవాదులు బరితెగించి పర్యాటకులను కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రతి ఒక్కరూ ఖండించాల్సి న అవసరం ఉందని, అందులో భాగంగానే ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో శాంతి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో నియంత్రణ రేఖ(ఎల్ఓసి) వెంబడి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇది భారత్, పాక్ ల మధ్య యుద్ధానికి దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ దేశాలు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఏపీయూడబ్ల్యూజే సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జీ.రామారావు, శివరామ కృష్ణ, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో మెరిసిన గూడూరు వాసి డాక్టర్ పర్వత కీర్తి కుమార్



**గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** గూడూరు పట్టణం కర్ణాలవీధికి చెందిన డాక్టర్ పర్వత కీర్తి కుమార్ దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటాడు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఆయన 132వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం కీర్తి కుమార్ గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ ఈ ర్యాంక్ సాధించడంతో ఆయన తల్లిదండ్రులు,బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని (ప్రస్తుతం తిరుపతి జిల్లా) గూడూరులోని కర్ణాలవీధికి చెందిన పర్వత వెంకట రమణయ్య, కోటేశ్వరి దంపతుల కుమారుడు డాక్టర్ పర్వత కీర్తి కుమార్ వారి కుటుంబంలో చిన్నవాడుఆయన తండ్రి పర్వత వెంకట రమణయ్య వృత్తిరీత్యా నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ ప్రయివేట్ కంపినీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆమె వృత్తి రిత్యా ఏపీఎస్పీడీసీఎల్ గూడూరులో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అన్న(పెద్దవాడు) పర్వత క్రాంతి కుమార్, వృత్తిరిత్యా పంచాయతీ రాజ్ శాఖ డిపార్ట్మెంట్ లో వర్క్ చేస్తూ డిప్యూటేషన్ మీద ప్రస్తుతం ప్రభుత్వ పర్సనల్ అసిస్టెంట్(పి.ఏ)గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి వద్ద విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ విద్యాభ్యాసం టెన్త్ వరకు చిల్లకూరులోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్, ఇంటర్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎంబిబిఎస్ కడపలోని రిమ్స్, పి.జీ(ఎండీ) తెలంగాణలోని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్లో పూర్తి చేశారు. డాక్టర్ కీర్తి కుమార్ ప్రస్తుతం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తూ నీట్ సూపర్ స్పెషాలిటీ 2025 ప్రవేశాల పరీక్షలో జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించారు.

# రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిచేస్తాం మంత్రి నారాయణ

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ పరిధిలో రాయపాలెం అంబేద్కర్ పార్కును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్థానిక చిన్నారులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ డివిజన్ ఇన్‌ఛార్జీ కువారపు బాలాజీ స్థానిక ముఖ్య నాయకులు మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన ఆట వస్తువులను పరిశీలించి చిన్నారులతో కాసేపు ఆటలాడారు. వేసవి సెలవుల్లో పిల్లలందరూ పార్కులో చక్కగా ఆడుకోవాలని, మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 9వ డివిజన్లో పార్కు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్కులో చిన్నారుల కోసం అధునాతన ఆట వస్తువులను ఏర్పాటు చేశారన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్నప్పుడు 103 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధితో పాటు సెంట్రల్ డివైడర్లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పార్కులను సరిగ్గా మెయింటైన్ చేయక తుప్పు పట్టి మూలనపడ్డాయన్నారు.

# మాజీ మంత్రి విడదల రజనికి హైకోర్టులో ఊరట

**-ఎడ్లపాడు స్టోన్ క్రషర్ కేసులో పిటిషన్ డిస్పోజ్ చేస్తూ ఉత్తర్వులు**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి విడదల రజనికి ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. ఎడ్లపాడు స్టోన్ క్రషర్ యాజమాన్యం నుండి 2.20 కోట్లు బలవంతంగా వసూలు చేశారని విడదల రజని,ఆమె మరిది గోపి,పిఏ రామకృష్ణపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ముగ్గురు హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేయగా హైకోర్టు విచారించింది. ఇందులో భాగంగా విడదల రజనీతో పాటు పిఏ రామకృష్ణకు 41ఎ నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసిబీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా విచారణకు సహకరించాలని విడదల రజనీకి,పిఏ రామకృష్ణకి ఆదేశాలు జారీ చేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. విడదల రజని మరిది గోపిని ఇప్పటికే అరెస్ట్ చేసామని ఏసిబి కోర్టుకు తెలపడంతో గోపి పిటీషన్‌ను డిస్పోజ్ చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు.

# చెరువులో మునిగి నలుగురు మృతి

**మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త.** ములకలచెరువు మండలంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాత మొలకలచెరువులోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఒక యువకుడు, మరో బాలిక ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లావణ్య (12), నందకిషోర్ (10) అనే ఇద్దరు పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వచ్చారు. వారు చెరువులోకి దిగారు.

# దుర్గమ్మ ఆలయంలో భగవత్ గీతోపదేశం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** మహాభారతంలో కురుక్షేత్ర యుద్ద సమయంలో నరుడైన అర్జునునికి నారాయణుడైన శ్రీకృష్ణభగవానుడు చెప్పిన భగవత్‌గీతోపదేశాన్ని శనివారం దుర్గమ్మ వారి ఆలయంలో కళావేదికపై ఉపద్రష్ట గంగాధర్ అందించారు. విజయవాడకు చెందిన గంగాధర్ తన 3 సంవత్సరాల ప్రాయం లోనే దుర్గమ్మవారి ఆలయంలోనే గీతా ప్రవచనం ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజ రుగ్మతలు, పరిస్థితుల ప్రభావాలను ఎదుర్కొనే సామర్థ్యం ఒక భగవద్గీత పఠనంతోనే సాధ్యమని ఆయన ఉపదేశించారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి కంకిపాడుకు చెందిన పి శ్రీనివాసరావు, సత్యవతిల పేరిట రు.1లక్ష 1వేయి 116ల విరాళం శనివారం ఆలయాధికారులకు వారి కుటుంబసభ్యులు అందించారు. దాత కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య!

## ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న.. అంటూ లేఖ

**గంగవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన ఇంటర్ చదువుతున్న ఎస్ఎస్ యోగేష్(17) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది.ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న అంటూ ఓ లేఖ రాసి దయచేసి ఈ లెటర్‌ను మా నాన్నకు ఇవ్వండి అంటూ ఆపై విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పలువురిని కంటతడి పెట్టించిన సంఘటన ఇది.గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా..కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన సుబ్రమణ్యం మొదటి భార్య కుమారుడు యోగేష్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12న ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది.ఈ ఫలితాల్లో యోగేష్ మూడు సబ్జక్టులలో ఫెలవ్వడంతో ప్రైవేటు కళాశాల ప్రాంగణంలోని హాస్టల్‌లోనే ఉంటూ సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి చదువుకుంటున్నాడు.

27-4Pg7exHMNWJQE.qxd:27-4Pg7exHMNWJQE.qxd 01/01/01 10:12 AM Page 1





## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో జెఎన్‌టియు విసి కిషన్‌కుమార్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టీయూహెచ్) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిశారు. జెఎన్‌టియూ విసిగా నియమితులైన అనంతరం మొదటిసారి గవర్నర్‌ను కలిశారు. తాను గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు విసి తెలిపారు. గవర్నర్‌తో భేటి సందర్భంగా విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా పరమైన వినూత్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికల గురించి గవర్నర్‌కి వివరించారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధనలో నూతనత, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో సమన్వయాన్ని పెంపొందించడంలో యూనివర్సిటీ తీసుకుంటున్న చొరవను గవర్నర్ అభినందించారని విసి తెలిపారు.

## నాపై దాడి చేసిన వారిని న్యాయపరంగా ఎదుర్కొంటా

### చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కారణంగా తనపై దాడిచేసి కొట్టి, అవమా నించిన నిందితులను న్యాయపరంగా ఎదుర్కొంటానని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానార్చకులు రంగరాజన్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6న కుంభమేళాకు వెళ్లి తిరిగి వచ్చి అలసిపోయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నానన్నారు. మరుసటి రోజు అంటే 7న 20 మంది దుండగులు తన ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి రామరాజ్య స్థాపనకు తమకు సహకరించాలని కోరారన్నారు. అసలు వారి ఉద్దేశ్యమేమిటో అడిగానని, దీంతో కోపంతో తనపై దాడి చేసి కొట్టారన్నారు. భుజంపై నామాలున్న చోట తన్నారని, వీడియో రికార్డు చేసి తనను బెదిరించారన్నారు. తమ తర్వాతి టార్గెట్ చిన్నజీయర్ స్వామి అంటూ బెదిరిస్తూ వెళ్లిపోయారన్నారు. తమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డితో పాటు పలువురిని అరెస్టు చేశారని తెలిపారు. ప్రస్తుతం బెయిల్‌పై వచ్చిన వీరరాఘవ రెడ్డి పలు ప్రైవేట్ యూట్యూబ్ చానెళ్లలో తనపై ఆసత్యపు ఆరోణలు చేస్తున్నాడన్నారు. తనను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడంతో పాటు తన పరువుకు భంగం వాటిల్లేలా బహిరంగంగా మాట్లాడుతున్నాడన్నారు. అతని వ్యాఖ్యలపై న్యాయం పోరాటం చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని పేర్కొన్నారు. తనపై దాడి చేసిన రోజు ఒక్క ఫోన్ చేస్తే వారు చిలుకూరు దాటే వారు కాదని, కాని తాను అలా చేయలేదని, న్యాయపరంగానే వారిని ఎదుర్కొనేందుకు పోలీసులను ఆశ్రయించానన్నారు. వారికి శిక్షపడే వరకు వదిలిపెట్టేది లేదన్నారు.

## బంకర్లకు చేరుతున్న సరిహద్దు గ్రామాల ప్రజలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత భారత్...పాక్ సరిహద్దులో పరిస్థితులు క్రమేపి వేడెక్కుతున్నాయి. పహల్గాం దాడికి ముందు అంతా సవ్యంగా వున్న సరిహద్దు గ్రామాలలో ఇప్పుడు ఉద్రిక్తత పరిస్థితుల ఏర్పడ్డాయి. భారత్ తరపున ఇప్పటికే భారీగా భద్రతా బలగాలు సరిహద్దు వెంట మొహరించగా పాక్ కూడా అందుకు తగినట్లుగా బలగాలను దిం చింది. ఈ క్రమంలో సరిహద్దు గ్రామాలైన కర్మర్వా సహా మరికొన్ని చోట్ల బంకర్లను వాడడం గురించి ప్రజలకు పోలీసులు సూచనలు చేయసాగారు. అత్యవసర పరిస్థితుల్లో బంకర్లలో ఎలా జాగ్రత్తగా వుండాలి, నిత్యావసర వస్తువులను ఎలా జాగ్రత్త పరచుకోవాలి...? అనే విషయాలను పోలీసులు సరిహద్దు గ్రామాల ప్రజలకు చెబుతున్నారు. దీంతో కొందరు గ్రామస్తులు బంకర్లలో నిత్యావసర సరు కులతో వెళ్లడం ప్రారంభించారు.

సరిహద్దుల్లో ఇప్పటికే పాకిస్తాన్ కవ్వింపు చర్యల్లో భాగంగా కాల్పులకు దిగుతుండగా, దీనికి ధీటుగా భారత సైనికులు కూడా కాల్పులు జరుపుతుండడం విదితమే. ప హల్గాం దాడి తరువాత పాక్ నుంచి ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు కొనసాగుతుం డగా దీనిని భారత్ తిప్పికొడుతుందని రక్షణ రంగ అధికారులు చెబుతున్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా సరిహద్దు గ్రామాల ప్రజలను బంకర్లలో వుండేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. పోలీసులతో పాటు పౌర అధికారులు కూడా బంకర్ల వద్ద ఏర్పాట్లు చూడసాగారు. కార్గిల్ ఉదంతం తరువాత, పుల్వామలో సిఆర్‌పిఎఫ్ బలగాలపై జరిగిన ఆత్మాహుతి దాడి తరువాత బంకర్ల వాడకం పెరిగింది. వీటిని గతంలో కంటే మరింత ఆధునీకరించి, ఎక్కువ మంది వుండేలా తీర్చిదిద్దారు. పహ ల్గాం దాడి తరువాత తీర ప్రాంతాలలో భద్రతా బలగాలు భారీగా గాలింపు చర్యలు చేబడుతూ ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయసాగింది. ఉగ్రవాదుల ఇళ్లను కూడా పేల్చి వేసింది. దీనికి ప్రతీ కారంగా ఉగ్రవాదుల తరపున సరిహద్దుల్లోని గ్రామాలపై దాడులు జరిగే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో బంకర్లలో ప్రజల తరలింపు మొదలయ్యింది. గతంలో అనేకసార్లు ఇక్కడి ప్రజలు రోజుల తరబడి బంకర్లలో తలదాచుకున్న ఘటనలు వున్నాయి. అధికారికంగా పోలీసులు ప్రకటించే వరకు వీరంతా బంకర్లలోనే జీవనం సాగించారు. ఈసారి పరిస్థితులు ఎలా వుంటాయో? చూడాల్సి వుంది.

## ఓదెల-2 చిత్రానికి కులం చిచ్చు

### అభ్యంతరకర సన్నివేశాలు తొలగించాలని బిసి కమిషన్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఓదెల-2 చిత్రానికి భారీ షాక్ తగిలింది. ఈ చిత్రంలో కులం పేరుతో ఉన్న అభ్యంతరకరమైన దృశ్యాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ఆయా సన్నివేశాలను తొలగించాలని ప్రాంతీయ సెన్సార్ బోర్డు కమిషన్ సూచించింది. ఈ నెల విడుదృున ఓదెల2 సినిమాలో ఒక వివాహ సన్నివేశంలో సర్పంచ్ 116 రూపాయలు కానుక రాయించిన విషయమై జరిగిన వాద ప్రతివాదనలో పిచ్చగుంట్ల కులం పేరును అభ్యంతరకరంగా వాడినట్టు తమ దృష్టికి వచ్చిందని బీసీ కమిషన్ పేర్కొంది. ఈ విషయంపై పిచ్చగుంట్ల కులానికి చెందిన వారు బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో దీనిపై స్పందించింది. ఆ సన్నివేశంలోని అభ్యంతరకర పదాలను తొలగించాలని కోరినట్టు వెల్లడించింది. ఆ సినిమా ప్రొడ్యూసర్, డెరెక్టర్, రచయిత, అభ్యంతర పదాలను వాడిన నటులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ విజ్ఞప్తి చేసింది. అలాగే ఫిలిం సెన్సార్ బోర్డు ఈ అభ్యంతరకర పదాలు ఉన్నటువంటి చిత్రాన్ని, ఆ పదాలు తొలగించకుండా కూడా సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వడాన్ని కమిషన్ తప్పు పట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం సినిమా థియేటర్లో నడుస్తున్నందున ఇకపైన జరిగే చిత్ర ప్రదర్శనలో ఈ అభ్యంతర పదాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. దీనిపై స్పందించిన సెన్సార్ బోర్డు అధికారి రాహుల్ గౌలీకర్ ఆ సన్నివేశంలోని అభ్యంతరకర పదాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారికి స్కిల్ కోర్సుల్లో శిక్షణ!

### ఎన్ఎస్‌డిసితో ఎంఒయు చేసుకోనున్న ఉన్నత విద్యామండలి

### జిల్లాకొక సెంటర్ ఏర్పాటు.. పైలట్ ప్రాజెక్టుగా నాగర్‌కర్నూల్‌లో ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యువత ప్రపంచంతో పోటీ పడేలా చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ముందుకు తీసుకుపోతోంది. రాష్ట్రంలో టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారికి స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించేలా చర్యలు తీసుకుంటోంది. టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారితో పాటు డ్రాపౌట్ అయిన వారికి కూడా స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించడానికి ఉన్నత విద్యా మండలి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డిసి)తో అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకోవాలని భావిస్తోంది. ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకుని యువతకు వివిధ స్కిల్ కోరుసల్లో శిక్షణను ఇప్పించాలని భావిస్తోంది. ఇటువంటి శిక్షణా కేంద్రం ప్రతి జిల్లాలోనూ ఒకటి ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. సుమారు 39 స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. అయితే యువతకు స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం కోసం ఉన్నత విద్యా మండలి ఎదురు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ అక్కడ శిక్షణ ఇప్పించడం సాధ్యం కాదు కాబట్టి.. ప్రతి జిల్లాలోనూ ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి.. ఆ జిల్లాలో ఉన్న యువత దేని గురించి ఆలోచిస్తుందో సర్వే చేయించి తద్వారా అవే కోర్సుల్లో శిక్షణ ఇప్పించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. మే నెలలో ముఖ్యమంత్రి సమయం మేరకు ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకొన్న అనంతరం కేంద్రం నుంచి వచ్చే శిక్షకులతోపాటు రాష్ట్రం లోనూ శిక్షణ ఇచ్చిన వారితో యువతకు స్కిల్ కోర్సుల్లో ట్రెయినింగ్‌ను ఇవ్వాలని భావి స్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ట్రెయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నప్పటికీ.. పైలట్ ప్రాజెక్టుగా మొదటగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో వచ్చిన ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ స్కిల్ కోర్సు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తు న్నారు. రాష్ట్రంలోని యువతకు ఇంజనీరింగ్ కోర్సులు కాకుండా మిగిలిన సుమారు 39 కోర్సుల్లో ట్రెయినింగ్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారు. వాటిలో అగ్రికల్చర్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, డ్రోన్ టెక్నాలజీ తదితర 39 కోర్సుల్లో ట్రెయినింగ్ ఇవ్వాలని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో నలుగురు పాకిస్థానీయులకు నోటీసులు

### ఆదివారం రాత్రిలోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పహల్గాం దాడి తరువాత భారత్‌లో అక్ర మంగా లేదా వీసాలపై ఉంటున్న పాకిస్థానీయులను వెనక్కు పంపేందుకు చర్యలు తీసుకున్న కేంద్రం ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వ డం తెలిసిందే.

జంట నగరాలు, శివారు ప్రాంతాల్లో (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిష నరేట్ల పరిధులు) మొత్తం 213 మంది ఉన్నట్లుగా గుర్తించారు. వీరిలో తాత్కాలిక వీసాపై ఉన్న నలుగురిని వెనక్కు పంపేందుకు పోలీసు శాఖ చర్యలు చేబట్టి పాతబస్తీలో ఉంటున్న వారికి హైదరాబాద్ పోలీసులు శనివారం నోటీసులు ఇచ్చారు.

వీరిని ఆదివారం రాత్రిలోగా భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. వీరికి ఇచ్చిన తాత్కాలిక వీసాలు ఆదివారం తరువాత పని చేయవని పోలీసు శాఖ పేర్కొంది. హైదరాబాద్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్లే ఆ దేశ స్తులు విమానాల్లో లేదా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుగుండా వెళ్లేందుకు వీలు కల్పించారు. ఈ సరిహద్దు ఈ నెల 30వ తేదీవరకు తెరిచి ఉంటుంది. కాగా మిగతావారు దీర్ఘకాలిక వీసాపైవున్న వారు కావడంతో వారి విషయంలో ఏం చేయాలనే దానిపై రాష్ట్ర పోలీసు శాఖ కేంద్ర హోంశాఖతో సంప్రదింపులు జరు పుతోంది. ఇదే సమయంలో తెలంగాణలో మరో 13మంది పలు రకాల వీసాలపై ఉండగా వారిని కూడా వెనక్కు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉగ్రవాద దాడి బాధితులకు ఎల్ఐసీ సడలింపులు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు ఎల్ఐసీ సడలింపులు ప్రకటించింది. ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పౌరులు మరణించడం పట్ల ఎల్ఐసీ ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. బాధితులైన వారికి మద్దతు ఇవ్వడానికి, ఆర్థిక ఉపశమనం అందించడానికి క్లెయిమ్ పరిష్కారాలను వేగవంతం చేయనున్నట్లు ఆ సంస్థ సిఇఒ, ఎండి సిద్ధార్థ మొహంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలసీల హక్కుదారుల కష్టాలను తగ్గించడానికి అనేక రాయితీలను ప్రకటించారు. ఉగ్రవాద దాడిలో మృతి చెందినట్లు మరణ ధృవీకరణ పత్రాలకు బదులుగా, ప్రభుత్వ రికార్డులలోని ఏదైనా ఆధారాలు పాలసీదారు మరణించినట్లు లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన ఏదైనా పరిహారాన్ని మరణ రుజువుగా అంగీకరించబడుతుందన వెల్లడించారు. హక్కుదారులను చేరుకోవడానికి మరియు క్లెయిమ్‌లు బాధిత కుటుంబాలకు త్వరగా పరిష్కరించబడతాయని నిర్ధారించడానికి అన్ని ప్రయత్నాలు చేయబడతాయన్నారు. తదుపరి సహాయం కోసం హక్కుదారులు సమీపంలోని ఎల్ఐసీ బ్రాంచ్, డివిజన్, కస్టమర్ జోన్‌లను సంప్రదించవచ్చని, అలాగే హక్కుదారులు మా కాల్ సెంటర్ 022 68276827 కు కూడా కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.

## రవాణా రంగ రక్షణకు మోటార్ వాహన చట్టాన్ని సవరించాలి




రాష్ట్ర మోటార్ ట్రాన్స్ పోర్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సదస్సులో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

### కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** రవాణా రంగ రక్షణకై, మోటార్ వాహన చట్టం2019ని సవరించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికై, కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్రం లోని రవాణా రంగ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవాణారంగ కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019లో మోటారు వాహనాల చట్టానికి చేసిన సవరణలు ఉనికికే ప్రమాదాన్ని తెచ్చిపెట్టాయని, అప్పో సప్పో చేసి ఆటో, టాక్సీ, లారీ లాంటి వాహనాలు కొనుక్కొని బతుకుతున్న వారిని గెంటివేసి ఊబర్, ఓలా, రాపిడో, పోర్టర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహ నాల చట్టంలో అగ్రిగేటర్ అనే కొత్త సెక్షన్93ను చేర్చింది. మొత్తంగా రవాణారంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్ట బడింది. రవాణా రం గాన్ని కాపాడదానికి, కార్మికుల సంక్షేమం, భారీగా పెరిగిన పెనాల్టీల తగ్గింపు, ఆత్మగౌరవంతో విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసింది. అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించినా, ప్రభుత్వంలో మాత్రం చలనం రాలేదు. నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నది. ఈ దుస్థితి ఇంకా కొనసాగాలా? బ్రతికినంత కాలం వెట్టిచాకిరీ చేస్తూ బానిస బతుకులు బతకాలా? ఇక సహించేది లేదని ఎలుగెత్తాలి! ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పికొట్టాలి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. అందుకే మేం 20న దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత రవాణారంగ కార్మికుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుష్పాల శ్రీకాంత్, ఎస్. దయానంద్ (ఐఎన్టియుసి), సిహెచ్. జంగయ్య (ఏఐటియుసి), వి. ప్రవీణ్ (టియుసిఐ), పి. రాంరెడ్డి (ఐఎఫ్ టియు), సిహెచ్. బాల నర్సింహ (బిఆర్టియు), పి. యాదగిరి (టిఎన్ టియుసి), ఈ సదస్సుకు కె. అజయ్ బాబు (సిఐటియు), బి. రామకృష్ణారెడ్డి (ఐఎన్టియుసి), ఎస్. అశోక్ (ఏఐటియుసి), ఆర్. లింగం గౌడ్ (టియుసిఐ), ఎస్. రామకృష్ణ (బిఆర్టియు)లు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఎల్. కోటయ్య, సతీష్, రవి, ఉమరాఖాన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. రవాణారంగ కార్మికులందరూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## విద్యార్థిగా పాక్‌కు వెళ్లి ఉగ్రవాదిగా మారి..

### పహల్గాం ఉగ్రదాడి నిందితుడు ఆదిల్ హుస్సేన్ థోకర్ నేపథ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన పహల్గాం ఉగ్రదాడిలో నిందితుడుగా వున్న కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాకు చెందిన ఆదిల్ హుస్సేన్ థోకర్ వయస్సు కేవలం 20 ఏళ్లు మాత్రమే. ఇతను స్వగ్రామం బిజ్‌బెహరాకు సమీపంలోని గురీ. ఇది ఓ చిన్న గ్రామం. 2018లో 13 ఏళ్ల వయస్సులో ఓ ఉగ్రవాది అంతిమయాత్రలో ఇతను పాల్గొన్నాడు. ఆ తరువాత వున్నట్లుండి నిషిద్ధ ఛాందస సంస్థలు, ఉగ్రవాద సంస్థల సభ్యులతో సంబంధాలు పెంచుకున్నాడు. దీని తరువాత థోకర్ చదువుల కోసమని పాక్‌కు వీసా కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే లభించి ంది. 13 ఏళ్ల వయస్సులో టీనేజిలో పాకిస్తాన్‌కు చదువుకోసం వెళ్లిన థోకర్ అక్కడ ఏం చదువుకున్నాడో తెలియదు కానీ...ఉగ్రవాద సంస్థలు నిర్వహించే భారత వ్యతిరేక శిబిరాలలో చేరి భారత్‌కు బద్ధ వ్యతిరేకిగా మారాడు. 2018 నుంచి 2024 వరకు ఇతను ఎక్కడ వెళ్లిందనేది తెలియరాలేదు. భారత్ నుంచి పాకిస్తాన్‌కు వాఘా సరిహద్దు గుండా వెళ్లిన థోకర్ మళ్లీ రాకపోవడంతో ఇతని గు రించి నిఘా వర్గాలు ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కనిపించకుండా పోయిన బాలుడి కేసుగా పరిగణించారు. దీని తరువాత పాక్‌లోని పలు ఉగ్ర శిబిరాలలో శిక్షణ పొంది చివరగా లష్కర్ ఏ తోయిబాలో చేరాడు. అనంతరం ఆ సంస్థకు అనుబంధంగా వుండి కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న ఆర్‌టిఎఫ్‌లో చేరాడు. దీని తరువాత 2024 డిసెంబర్ నెలలో థోకర్ నలుగురు పాక్ ఉగ్రవాదులతో కలిసి పుంచ్ సెక్టార్ ద్వారా దొంగదారిన భారత్‌లోకి చొరబడ్డాడు. ఈ ప్రాంతం అంతా దట్టమైన అటవీ ప్రాంతం కావ డంతో గస్తీ పూర్తిస్థాయిలో వుండక పోవ డాన్ని థోకర్ తనకు అనుకూలంగా మలచుకుని భారత్‌లోకి వచ్చాడు. థోకర్‌తో పాటు భారత్‌లో అక్రమంగా వచ్చిన నలుగురు పాక్ ఉగ్రవాదుల్లో హాషీం మూసా అలియాస్ సులేమాన్ కూడా వున్నా డు. సులేమాన్ పహల్గాం దాడుల్లో కీలక సభ్యుడు కావడం గమనార్హం. కాగా గత ఏడాది డిసెంబర్ నెలలో భారత్‌కు వచ్చిన థోకర్ తన బృందంతో భద్రతా బలగాలకు చిక్కకుండా పలుమార్లు స్థావ రాలు మార్చినట్లు తేలింది. చివరగా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్‌లో పర్యటించిన సమయంలో థోకర్, సులేమాన్ సహా మరో ఇద్దరు పర్యాటకులపై దాడికి వ్యూహం రచించారని నిఘా వర్గాలు తేల్చాయి. ఇందుకోసం రెండు నెలలుగా రెక్కీ నిర్వహించాయి. పర్యాటకులు ఎక్కువగా వచ్చే వీలున్న బైసరీన్ లోయను ఎంచుకుని వారంతా ఒకేచోట గు మికూడే చోటును ఎంచుకుని ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నలుగురు ముష్కరులు ఆటోమేటిక్ తుపాకులతో కాల్పులకు దిగారని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ కాల్పుల్లో 28 మంది పర్యాటకులు మరణించగా ఇందులో ఇద్దరు విదేశీయులు వున్నారు. ఈ దాడికి కారణమైన నలుగురిలో ఒకడైన థోకర్ అనంతనాగ్ జిల్లాకు చెందినవాడు కావడం స్థానికులను షాక్‌కు గురిచేసింది. ఈ దారుణం తరువాత అనంతనాగ్‌తో పాటు పరిసర ప్రాంతా లలో భద్రతా బలగాలు గాలింపు ముమ్మరం చేశాయి. ఉగ్రవాదుల స్థావ రాలతో పాటు వారి ఇళ్లను ధ్వంసం చేశారు.

## కరెంట్ బిల్లుల చెల్లింపుపై సమాచారం నమ్మొద్దు

### సంస్థ ద్వారా ఎటువంటి సందేశాలు రావు

### ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** విద్యుత్ వాడకం బిల్లులు, బకాయిల పేరుతో కొంతమంది వ్యక్తులు వినియోగదారులను మోసాలకు గురి చేస్తు న్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని దక్షిణ తెలంగాణ విద్యు త్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) హెచ్చరించింది. ప్రధానంగా వినియోగదారుల సెల్ ఫోన్లకు మెసేజ్, ఫోన్ చేయడం వంటి వాటి ద్వారా సంప్రదించి విద్యుత్ బిల్లులు, వాటి బకాయిలు పెండింగ్ లో ఉన్నా యని అవి వెంటనే కట్టకుంటే రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెబుతున్నారని శనివారం ఒక ప్రకటనలో ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఈ కరెంటు బిల్లుల విషయమై వెంటనే సంప్రదించాలిసిందిగా ఒక మొబైల్ నెం బర్‌ను ఆగంతకులు పంపుతున్నారని చెప్పారు. ఆ మెసేజ్‌లను నమ్మి ఎవరైనా వారిని సంప్రదిస్తే అటువంటి వినియోగదారుని బ్యాంకు అకౌంట్ మరియు డెబిట్ కార్డు వివరాలు తీసుకుని వారి అకౌంట్ల నుండి నగదును విత్ డ్రా చేస్తూ మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కనుక విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఇలాంటి మోసపూరిత మెసేజ్‌లు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు.

ఇక ఎస్పీడీసీఎల్ పంపించే మెసేజ్‌ల్లో విభాగం పేరు, యుఎస్‌సి, సర్వీస్ నంబర్, వినియోగదారుని పేరు బిల్లు మొత్తం ఉంటాయన్నారు. తమ సంస్థ ఎప్పుడూ మొబైల్ నంబర్ నుండి సందేశాలు పంపదని తేల్చిచెప్పారు. అలాగే తమ సంస్థ ఉద్యోగులు చెల్లింపు రసీదు తప్ప, బ్యాంక్ ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డ్ వివరాలను ఎన్నడూ సేకరించరని వెల్లడించారు.

అంతేకాకుండా సంస్థ విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం ఎస్ఎంఎస్, సందేశం ద్వారా ఎటువంటి వెబ్‌సైట్ లింక్‌లను పంపదని తేల్చిచెప్పారు. విద్యుత్ వాడకం బిల్లులు, బకాయిల వివరాలను విద్యుత్ బిల్లు ద్వారా మాత్రమే వినియో గదారులకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. అలాగే వినియోగదారులు సంస్థ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ప్రస్తుత వినియోగ బిల్లులు మరియు బకాయిల సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. ఇక తమ సంస్థ రాత్రిపూట, అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను నిలిపివేయదని ఫరూఖీ స్పష్టం చేశారు.

# విద్య, పరిశోధనా రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలి

### ఘనంగా ఓయు 108వ వార్షికోత్సవాలు

### ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు ఆకాంక్ష




ఓయు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, నగర సిపి సివి ఆనంద్, వైస్‌ఛాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం 108 ఆవిర్భావ వేడుకలు ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరి గాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అశు వులు బాసిన వారికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రారం భమైన ఆవిర్భావ వేడుకల్లో కిక్కిరిసిన విద్యార్థులు, అధ్యా పకులు, పూర్వ విద్యార్థులు, ఉద్యోగుల మధ్య పునర్వైభవాన్ని సాధిద్దామని ఓయు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవ హారాల సలహాదారు, రాజ్యసభ మాజీ సభ్యుడు కె. కేశవ రావు మాట్లాడుతూ విద్య, పరిశోధనా రంగాల్లో ఓయు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఓయు పాత్ర కీలక మైనదన్నారు. సమకాలీన స్థితుగతులు, పరిస్థి తులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందిం చాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్, హైదరాబాద్ నగర పోలీ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ఓయూ విద్యార్థులు సమగ్ర ప్రతిభకు పర్యాయపదంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు కీలక భూమిక పోషించే అవకాశాన్ని వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. అతి చిన్న వయసులో ఐపీఎస్ అధికారిగా ఎంపిక య్యానని చెప్పుకొచ్చారు. ఓయూకు రుణపడి ఉన్నానన్న ఆనంద్ ఏదైనా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. తన తాత దూరదృష్టి పట్ల ఏడో నిజాం మీర్‌ఉస్మాన్ ఆలీఖాన్ మనవడు నవాబ్ మీర్ నజాఫ్‌అలీఖాన్ భావోద్వేగానికి లోనయ్యారు.

ఓయు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ విద్యా, పరిశోధనా రంగాల్లో ఓయూ ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రానున్న రోజుల్లో జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ 1966లో నియమించవడ్డ కొఠారి కమీషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరుకున్నప్పటికీ నేటికీ నాలుగు శాతానికి మించి కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఓ గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నానని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ గాలికి, నేలకు వైబ్రేషన్ ఉంటుందని అవకాశం దొరికిన ప్రతి సందర్భం ఓయూలో గడిపేందుకే ఇష్టపడుతానని అన్నారు. ఈ చెట్ల కిందే ఎన్నో పాటలు రాసిన సందర్భాన్ని గుర్తు చేశారు. జై భోలో తెలంగాణ... జనగర్జనలో జడివాన అంటూ తెలంగాణ ఉద్య మంలో ఉర్రూతలూగించిన తన పాటన మరో సారి పాడటంతో విద్యార్థులంగా గొంతు కలిపారు. తాను రాసిన జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం తెలంగాణ రాష్ట్ర గీతం కావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఐఎఎస్ అధికారి, కమిషనర్ కాలేజియేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఓయూకు అవసరమైన సహకారాన్ని అందిం చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్రనాయక్, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు సహా ఇతర సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

27-4pg10exR.qxd:27-4pg10exR.qxd 01/01/01 8:49 AM Page 1








# ప్లే ఆఫ్స్‌పై ఉత్కంఠ

## టీమ్‌ల మధ్య పోటా పోటీ పోరు.. వెనకబడిన జట్లు అదుకునేనా!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజను అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటి వరకూ 49 మ్యాచ్‌లు జరిగాయి. ఇక ఐపీఎల్‌లో సాధారణంగా ఏవైనా జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే కనీసం 8 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఇక దీని ప్రకారం చూసినట్టయితే శనివారం రాత్రి జరగాల్సిన మ్యాచ్‌ను మినహాయిస్తే ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లు గెలిచి 1.104 నెట్ రన్ రేటుతో పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో మాత్రం ఓడిపోయింది. రన్ రేట్ కాస్త తక్కువగా ఉండటంతో 0.657 తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 9 మ్యాచ్‌లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మూడింటిలో ఓటమి పాలైంది. ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయం సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు టాప్ 4లో కొనసాగుతున్నాయి. ఇక పంజాబ్ కింగ్స్ 8 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో విజయంతో ప్రస్తుతం 5వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 8 మ్యాచ్‌ల్లో 3 మాత్రమే విజయం సాధించి మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఫలితంగా 7వ స్థానంలో కొనసాగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ చివరి నుంచి మూడో స్థానానికి చేరింది. అంటే పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్‌రైజర్స్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, 3 మ్యాచ్‌లు గెలిసి 6 మ్యాచ్‌ల్లో ఓడి -1.103 నెట్ రన్ రేట్‌తో కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ 9 మ్యాచ్‌లకు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో 8 వ స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ 9 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 మ్యాచ్‌ల్లో ఆధిక్యం కపనరచి, -1.302 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో మాత్రం చిట్టచివరగా కొనసాగుతోంది. కాగా వాస్తవానికి చివరి నుంచి నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ అవకాశాలకు దాదాపు దారులు మూసుకుపోయనట్లే. కానీ గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి 7 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. ఆ తరవాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించింది. ఈ సీజన్ లో కూడా ఆర్సీబీ మాదిరిగానే ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తామని హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ ధీమా కనపరుస్తుండటం గమనార్హం. ఈ సీజన్‌లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ జట్లు ముందంజలో ఉన్నాయి. వీటిని దాటి పంజాబ్ మినహా ఏ జట్టు కూడా అర్హత సాధించే అవకాశాలు లేనట్లేనని లెక్కలు కడుతున్నారు. వీటిలో ఏయే జట్లు ఎన్ని మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ కి వెళ్తాయనేది ఆసక్తికరంగా తయారయింది.

## ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్ కోసం రంగం సిద్ధమైంది. తాయ్‌లాండ్ వేదికగా ఈనెల జరుగనున్న 27వ రేసింగ్ కోసం హోండా ప్రకటించిన జట్టులో భారత్ నుంచి జోహాన్ రీవ్స్, కెవిన్ కింటాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పోటీ ఉండే రేసింగ్ సర్క్యూట్లలో ఒకటైన ఛజాయ్‌లాండ్ రేసింగ్‌లో జోహాన్, కెవిన్..అంతర్జాతీయ రేసర్లతో పోటీపడనున్నారు. 2025 ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొత్తం ఆరు రౌండ్లు జరుగనున్నాయి. థాయ్‌లాండ్‌లోని చాంగ్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో తొలి రౌండ్ మొదలుకానుంది. కెవిన్ ఇప్పటికే ఏఆర్ఆర్‌సీ సీజన్లలో అనుభవం పొందిన రైడర్ కాగా, జోహాన్ మాత్రం తొలిసారి అంతర్జాతీయ టోర్నీలో పోటీపడుతున్నాడు. సీజన్ ఏడు రౌండ్లు కలిగి ఉంటుంది, ప్రతి రౌండ్‌కు రెండు రేసులు నిర్వహించబడతాయి. కాగా ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను మొదటిసారిగా 1996లో నిర్వహించారు, ఇది మోటార్ సైకిల్ రేసింగ్ క్రీడ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆసియావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ 1997లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మ్ (ఇంటర్నేషనల్ మోటార్ సైక్లింగ్ ఫెడరేషన్) ఆమోదం పొందింది. అప్పటి నుండి ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మ్ ఆసియా ఖండాంతర ఛాంపియన్‌షిప్‌గా గుర్తించబడింది.

## భారత యువ బాక్సర్ల జోరు.. 43 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు పంచ్‌లతో చెలరేగుతున్నారు. ప్రత్యర్థులను అలవోకగా చిత్తు చేస్తూ పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే 39 పతకాలు ఖరారు కాగా శనివారం మరో నలుగురు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. దాంతో, ఈసారి దాదాపు 43 పతకాలు భారత బాక్సర్ల ఖాతాలో చేరనున్నాయి. జోర్డాన్ వేదికగా ఆసియా బాక్సింగ్ సమాఖ్య నిర్వహిస్తున్న అండర్ 15, అండర్ 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత కుర్రాళ్లు, అమ్మాయిలు తమ పంచ్ పవర్ చూపిస్తున్నారు. అండర్ 17 పురుషుల విభాగంలో అమన్ సివచ్ (63 కిలోలు), దేవాన్ష్ (80 కిలోలు) తమ తడాఖా చూపించారు. ఐదో రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఫిలిప్పీన్స్, జోర్డాన్‌కు చెందిన ఆటగాళ్లను మట్టికరింపించారు. మహిళల 60 కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్ పంచ్‌కు జోర్డాన్ బాక్సర్ అయా అల్హసనత్ చేతులెత్తేసింది. కనీస పోరాటం చేయకుండానే 50తో చిత్తుగా ఓడిపోయింది. ఇక 70 కిలోల ఫైట్‌లో హిమాన్షు పాలస్తీనా బాక్సర్ చేతిలో పోరాడి ఓడిపోయింది.



## వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో..

# భారత్ క్రీడాకారిణుల ఓటమి

### ముగిసిన శ్రీజ, మనిక, యశస్వి పోరు

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నమెంట్‌లో భారత్ రెండో ర్యాంకర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన శ్రీజ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. ఇక సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ శ్రీజ 6-11, 9-11, 8-11తో ప్రపంచ 76వ ర్యాంకర్, స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కాల్‌బెర్గ్ చేతిలో పరాజయం చెందింది. 23 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ తన సర్వీస్‌లో 12 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 11 పాయింట్లు సాధించింది. భారత్ నంబర్ వన్, ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక బత్రా కూడా అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్‌కే చెందిన దియా చిటాలె 12-10, 5-11, 9-11, 11-4, 11-4తో మనికను బోల్తా కొట్టించి ప్రీక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన దియా 38 నిముషాల్లో మనికను ఓడించింది. తన సర్వీస్ 29 పాయింట్లను సాధించిన దియా ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సొంతం చేసుకుంది. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ యశస్విని ఘోర్పడే తొలి రౌండ్‌లో 7-11, 6-11, 9-11తో జపాన్‌కు చెందిన అనె యుసెవా చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సుతీర్థ ముఖర్జీ భారత్ ద్వయం 11-7, 8-11, 8-11, 10-12తో చైనా జంట జు కిహు-యంగ్ హుజి చేతిలో పరాజయం చెందింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సత్యన్ జ్ఞానశేఖరన్ ద్వయం 11-6, 11-9, 11-9తో సెర్బియి జోడీ దిమిత్రి లెవాజెక్-ఇజబెలాపై గెలిచింది. అయితే అనంతరం క్వార్టర్ ఫైనల్లో శ్రీజ-సత్యన్ 6-11, 11-2, 18-16, 2-11, 4-11తో భారత్‌కే చెందిన మనుష్ షా -దియా చిటాలె చేతిలో ఓడిపోయారు.

## అజ్లాన్ షా కప్‌లో పాక్‌కు నో

### కోలుకోలేని దెబ్బతీసిన మలేసియా హాకీ సమాఖ్య

**న్యూఢిల్లీ:** సుప్రసిద్ధ హాకీ టోర్నమెంట్ అజ్లాన్ షా కప్‌లో పాకిస్థాన్‌కు ఘోరమైన ఎదురు దెబ్బ తగలింది. ఈ టోర్నీలో పాకిస్థాన్ జట్టు ఈసారి పోటీ పడే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీ నిర్వహకులకు పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీహెచ్ఎఫ్) బకాయిలు పడటంతో మలేషియా హాకీ సమాఖ్య (ఎమ్‌హెచ్ఎఫ్) అహ్వానాన్ని నిలిపివేసింది. దీంతో పాకిస్థాన్ హాకీ జట్టుకు కోలుకోలేని పరాభవం చవిచూసినట్లయింది. రెండేళ్ల క్రితం 2023లో జరిగిన హాకీ టోర్నమెంట్‌కు సంబంధించిన 10,349 డాలర్లు (8,83,582 రూపాయలు) బకాయిలను జోహార్ హాకీ సంఘం (జేహెచ్ఏ)కు ఇంకా చెల్లించ లేదు. అందుకే ఈసారి పాకిస్థాన్‌కు అహ్వానాన్ని పంపడం లేదనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు నిర్వహకులు ప్రకటించారు. జోహార్ హాకీ సంఘం నిబంధనల ప్రకారం ఆ లోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల సభ్యులకు మాత్రం ఆతిథ్య ఏర్పాట్లు చేస్తారు. అంతేకాని వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు, హాకీ సమాఖ్య ఉన్నతాధికారులు వస్తే బస, స్థానిక రవాణా, ఇతరత్రా ఖర్చులన్నీ వారే భరించాల్సి ఉంటుంది. 2023 అక్టోబరులో జరిగిన టోర్నమెంట్లుఉ సంబంధించి ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, హాకీ అధికారులకు అయిన ఖర్చులను చెల్లించ లేదు. ఇందుకు సంబంధించి ఇది వరకే మలేషియా హాకీ, జేహెచ్ఏ వర్గాలు పాకిస్థాన్ సమాఖ్యకు లేఖ రాసినప్పటికీ చెల్లింపులు మాత్రం చేయలేదు. కుటుంబ సభ్యులు, సమాఖ్య అధికారులు ఆటగాళ్లకు బస కల్పించిన లగ్జరీ హోటల్స్‌లోనే గడిపారు. దీనిపై జోహార్ సంఘం మలేషియా సమాఖ్యకు తెలపడంతో బకాయిలు రాబట్టేందుకు పాకిస్థాన్ హాకీ సమాఖ్యకు అహ్వానం పంపకూడదని కీలక నిర్ణయం తీసుకుంది.

# వాణిజ్యం

## రూ.57.5 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షిత ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుఎస్ డాలర్‌లో హెచ్చుతగ్గులు, యుఎస్ ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించ డానికి కొన్ని కారణాలు ఉన్నాయి.



కొత్త డేటా ప్రకారం, మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6 టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదేకాలంలో ఇది 822.1 టన్నులు. ఇటి నివేదిక ప్రకారం, 2021-22లో ఆర్‌బిఐ 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత 2023, 2024లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది.

## డిసిబి లాభాలు అప్, ఆర్‌బిఎల్ లాభాలు డౌన్..



**ముంబై, ఫిబ్రవరి 26:** ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్చితో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన పనితీరు చూపించింది. లాభం క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే 14శాతం పెరిగి రూ.177 కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.156 కోట్లుగానే ఉండడం విశేషం. మొత్తం ఆదాయం రూ.1,581 కోట్ల నుంచి రూ.1,961కోట్లకు వృద్ధి చెందింది. బ్యాంకు స్థూల నిరర్థక రుణ ఆస్తులు (ఎన్‌పిఎలు) 2.99 శాతంగా నమోదయ్యాయి. క్రితం యేడాది ఇదే త్రైమాసికం చివరికి ఇవి 3.23 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు పెద్దగా మార్పు లేకుండా 1.12 శాతానికి పరిమితమయ్యాయి. క్రితం యేడాది ఇదే కాలంలో ఇవి 1.11 శాతంగా ఉన్నాయి. వాటాదారుల వద్దనున్న ప్రతి షేరుకు రూ.1.35 చొప్పున డివిడెంట్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఎజిఎం) వాటాదారులు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగ ఆర్‌బిఎల్ బ్యాంకు కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో గణనీయంగా అంటే 76శాతం తగ్గిపోయింది. రూ.89 కోట్ల లాభం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.364 కోట్లుగా ఉండగా, 2024 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.47 కోట్లుగా ఉండడం విశేషం. నికర వడ్డీ ఆదాయం 2 శాతం తగ్గి రూ.1,563 కోట్లుగా నమోదైంది. రుణాల్లో 7 శాతం వృద్ధి కనిపించింది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు కేటాయింపులు రూ.785 కోట్లకు పెరిగిపోవడం లాభాలకు కోత పెట్టింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఇవి రూ.414 కోట్లుగానే ఉన్నాయి. నికర వడ్డీ మార్జిన్ 5.54 శాతం నుంచి 4.89 శాతానికి తగ్గింది. బ్యాంకు రుణ ఆస్తుల నాణ్యతను గమనిస్తే, స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు)2.6 శాతంగా నమోదయ్యాయి. క్రితంయేడాది ఇదేకాలంలో ఇవి 2.65శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు కూడా 0.74 శాతం నుంచి 0.29 శాతానికి తగ్గాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.695 కోట్ల లాభం నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,168కోట్లుగా ఉంది. ప్రతీ షేరుకు రూ.1 చొప్పున డివిడెండ్ పంపిణీకి బోర్డు సిఫారసు చేసింది.

## పత్యక్ష పన్ను వసూళ్లు రూ.27.02 లక్షల కోట్లు


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ప్రత్యక్ష పన్ను వసూళ్లలో భారతదేశం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించింది. స్థూల వసూళ్లు 15.59శాతం పెరిగి రూ.27.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అధిక కార్పొరేట్, నాన్-కార్పొరేట్ పన్ను ఆదాయాలు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (ఎస్‌టిటి) రాబడుల్లో పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల దేశం బలమైన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను విధానాన్ని ప్రతిబింబిస్తుంది.



కార్పొరేట్ పన్ను వసూళ్లు 2024-25లో రూ.12.72 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు యేడాది ఇది రూ.11.31 లక్షల కోట్లుగా ఉంది. నాన్ కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.11.68 లక్షల కోట్ల నుంచి 2024-25లో రూ.13.73 లక్షల కోట్లకు పెరిగాయి. కేపిటల్ మార్కెట్లలో కార్యకలాపాలు పెరగడంతో ఎస్‌టిటి రాబడులు రూ.34,192 కోట్ల నుంచి రూ.53,296 కోట్లకు పెరిగాయి. రిఫండ్లను పరిగణనలోకి తీసుకుంటే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.26 లక్షల కోట్లతో 26.04 శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.60 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 13.57శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఇది ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ చట్టబద్ధమైన రీఫండ్ క్లెయిమ్‌లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తుంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరగడం భారత ఆర్థిక వృద్ధికి సానుకూల సంకేతం. ప్రభుత్వ ఆదాయాన్ని బలోపేతం చేయడం, రుణాలపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు ఇది తోడ్పడుతుంది. అధిక పన్ను ఆదాయాలు మౌలిక సదుపాయాలు, సాంఘిక సంక్షేమం, ఇతర కీలక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి వీలు కల్పిస్తాయి.

## విమాన సంస్థలకు డిజిసిఎ అడ్వైజరీ

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియే షన్ (డిజిసిఎ) విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది. పాక్ గగనతలం మూసి వేత కారణంగా ఎయిర్‌లైన్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయని డీజీసీఏ పేర్కొంది. అంతర్జాతీయ విమానాల రాకపోకల కు ప్రయాణ సమయం పెరగనున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే విమాన యాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. అంతేకాక విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతూ.. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కన బెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



## మారుతి రాబడులు రూ.40,920 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా గతేడాది చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్ప వెనకడుగుతో రూ.3,911 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు ప్రభావం చూపాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.3,952 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.38,471 కోట్ల నుంచి రూ.40,920 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు 8శాతానికిపైగా పెరిగి రూ.37,585 కోట్లకు చేరాయి. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ.135 డివిడెండ్ ప్రకటించింది. ఈ కాలంలో 3శాతం అధికంగా 6,04,635 యూనిట్ల అమ్మకాలు సాధించింది. ఒక త్రైమాసికంకు ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధికం. దేశీయ విక్రయాలు 3శాతం వృద్ధితో 5,19,546 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు 8శాతం పెరిగి 85,089గా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి మారుతీ కన్సాలిడేటెడ్ నికర లాభం 7.5శాతం పుంజుకుని రూ.14,500 కోట్లయింది. 2023-24లో రూ.13,488 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,41,858 కోట్ల నుంచి రూ.1,52,913 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో మొత్తం 22,34,266 వాహనాలను విక్రయించింది. వెరసి గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు, ఎగుమతులను నమోదు చేసింది. దేశీయంగా మందగమనం ఉన్నప్పటికీ పటిష్ట ఫలితాలు సాధించినట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌సి భార్గవ్ పేర్కొన్నారు.



## 'ఇవి' విడిభాగాల తయారీలోకి హిండాల్కో..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) విడిభాగాల తయారీ విభాగంలోకి ప్రవేశించినట్లు హిండాల్కో వెల్లడించింది. ఇందుకు సంబంధించి పుణెలోని చకాన్‌లో రూ.500 కోట్లతో తేలికపాటి బ్యాటరీ సొల్యూషన్స్ ఉత్పత్తి కోసం తయారీ ప్లాంటును ప్రారంభిం చింది. ఎంఅండ్‌ఎం సంస్థకు 10వేల అల్యూమి నియం బ్యాటరీ ఎన్క్లోజర్లను కూడా అందించినట్లు కంపెనీ సందర్భంగా తెలిపింది. మహీంద్రాతో కలిసి అభివృద్ధి చేసిన ఈ బ్యాటరీ ఎన్క్లోజర్, సాధారణ ఉక్కు డిజైన్లతో పోలిస్తే 40శాతం తక్కువ బరువు ఉంటుంది. వాహన రేంజి సుమారు 8-10 శాతం మెరుగుపడుతుంది. దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకుని దేశీయంగానే అత్యంత నాణ్యమైన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు చకాన్ ప్లాంటు తోడ్పడగలదని హిండాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్ తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14